


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

శనివారం, 03 జనవరి 2026

పేజీలు 17






బెలుగుప్ప మండలంలోని గుండ్లపల్లి గ్రామంలో ఉన్న మంజునాథ కల్యాణ మండపంలో శుక్రవారం నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆధ్వర్యంలో రీసర్వే పూర్తయిన గ్రామాలయందు పట్టాదారు పాసుబుక్కుల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్, అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ..

## గుండ్లపల్లిలో

# పట్టాదారు పాసుబుక్కుల పంపిణీ

**పాల్గొన్న రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్, అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ, జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్**

**రాజముద్రతో పట్టాదారు పాసుపుస్తకాలు అందించి రైతుల్లో భరోసా నింపిన ప్రభుత్వం : ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్**

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** రాజముద్రతో పట్టాదారు పాసుపుస్తకాలు అందించి రైతుల్లో కూటమి ప్రభుత్వం భరోసా నింపిందన్నారు. తాను ఈరోజు ఈ స్థాయిలో ఉన్నానంటే దానికి కారణం ప్రజల ఆశీస్సులేనని, దానిని ఎప్పటికీ మర్చిపోనని పేర్కొన్నారు. రాష్ట్రానికి మంత్రి అయినా, ఈ నియోజకవర్గానికి తాను బిడ్డనేనని, జిల్లాకు ఒక కూలీగా పనిచేస్తానని ఉదాటించారు. ఉరవకొండ, రాయదుర్గం, కళ్యాణదుర్గం వంటి ప్రాంతాలకు నీటి సమస్య లేకుండా చేశామని చెప్పారు. ?పెనుగొండ మండలంలో సగం తవ్వి వదిలేసిన కాలువలను ఈ రెండేళ్లలో పూర్తి చేస్తామన్నారు. కోనాపురం పైపులైన్ పనులకు సంబంధించి మనిషి నడిచేంత పరిమాణంలో ఉన్న (6 అడుగుల) పైపులను కిలోమీటరు మేర వేశామని, పంప్ హౌస్ మరియు ఎలక్ట్రికల్ లైన్ల పనులు కూడా వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. గత ప్రభుత్వం పట్టించుకోని బూదిగుమ్మ బ్రిడ్జి కోసం 100 కోట్ల రూపాయలు కేటాయించామని, నీటిలో పనులు చేయాల్సి ఉన్నందున ప్రత్యేక నిపుణులతో టెస్టింగ్ చేయిస్తున్నామని చెప్పారు.

02

## ఉమ్మడి జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం రేపు

### జెడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ అధ్యక్షతన సమావేశం




**అనంతపురం న్యూ టౌన్ మేజర్ న్యూస్:** ఉమ్మడి అనంతపురం జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం అనంతపురంలోని జిల్లా పరిషత్ కార్యాలయ సమావేశ భవన్‌లో శనివారం నిర్వహించనున్నారు జెడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ అధ్యక్షతన సమావేశం జరగనుంది అదే రోజు ఉదయం స్థాయి సంఘ సమావే శాలు కూడా జరగనున్నాయి మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, రెండు జిల్లాల కలెక్టర్లు, జెడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలు హాజరు కానున్నారు ఉమ్మడి జిల్లాలో ప్రధాన సమస్యలపై చర్చ జరగనుంది అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాలకు చెందిన అన్ని శాఖల అధికారులు సమగ్ర నివేదికలతో తప్పక హాజరు కావాలని చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ ఆదేశాలు జారీ చేశారు.



ఈ చిత్రంలో కనిపిస్తున్న వృద్ధుడు తీవ్రమైన అనారోగ్యం కారణంగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చేరుకున్నాడు. ఇతనిది రాప్తాడు నియోజకవర్గంలోని ఆత్మకూరు మండలం పాపంపల్లికి చెందిన వెంకటస్వామి రెడ్డి. వైద్యుల సూచన మేరకు అతనిని ఆసుపత్రిలోని ఎక్స్రే విభాగానికి తీసుకెళ్లేందుకు సిబ్బంది రాకపోవడంతో అతని కుమారుడు శంకర్ రెడ్డి తన తండ్రిని ఎక్స్రే విభాగానికి తీసుకువచ్చి తిరిగి అత్యవసర వైద్య విభాగానికి తీసుకువచ్చాడు. ఇక్కడ ఉన్న సిబ్బందికి చెబితే వారు పట్టించుకోవడం లేదంటూ తీపుర ఆవేదనను వ్యక్తం చేశాడు.

## రోగుల బాధలు

# వర్ణనాతీతం..

**పట్టించుకోని అధికార యంత్రాంగం**

**విధులలో కనిపించని సిబ్బంది**

**డబ్బులు ఇవ్వనిదే కదలని సిబ్బంది**

**అనంతపురం, మేజర్ న్యూస్ :** ఒకవేళ తరలించాలని అడుగుతే వందల రూపాయలను అడుగుతున్నారని తీవ్ర ఆవేదనను వ్యక్తం చేశారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని అధికార యంత్రాంగం నిర్లక్ష్యం ఇలాంటి ఎందరో వందల సంఖ్యలో వచ్చే రోగులకు లేని బాధలను తీసుకువస్తోంది. ఆసుపత్రి ప్రాంగణంలో సిబ్బంది కనీసం కనిపించడం లేదంటూ తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో పర్యవేక్షించే అధికారులే కరువయ్యారు.

04



## రాజముద్రతో రైతుల హక్కుల పరిరక్షణ

- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
- పాస్ బుక్ లపై రాజముద్ర తో రైతులకు ఎంతో మేలు
- నాగినాయన చెరువులో నూతన పాస్ బుక్ లు పంపిణీ చేసిన మంత్రి సవిత, జిల్లా కలెక్టర్ ఎ.శ్యాం ప్రసాద్

05

### రైతును రాజు చేయాలన్నదే

## ముఖ్యమంత్రి చంద్రబాబు ధ్యేయం

రేవులపల్లెలో రెవెన్యూ గ్రామ సదస్సులో

పుట్టపర్తి ఎమ్మెల్యే సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె





### ఎమ్మెల్యే రాకతో ప్రజా వేదికలో

# కిటకిటలాడిన ప్రజానీకం..

**ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలపడానికి భారీగా తరలివచ్చిన ప్రజలు.. అధికారులు.**

**పలు పత్రికా క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే..**

**నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే**

**కళ్యాణదుర్గం మేజర్ న్యూస్:** నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని, కళ్యాణదుర్గం ప్రజావేదికలో ఎమ్మెల్యే రాకతో ప్రజానికం,అధికారులు నాయకులు, కిటకిటలాడింది. ఎమ్మెల్యే సురేంద్రబాబుకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలపడానికి భారీగా ప్రజలు తరలివచ్చి, ఎమ్మెల్యేకు ఘన సన్మానం చేయడానికి పోటీపడి మరి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని ప్రజలందరకు కొత్త సంవత్సరంలో మంచి జరగాలని ఆశిస్తున్నానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి అన్ని శాఖల అధికారులు, ప్రజలు, పార్టీలకు అతీతంగా అభివ ృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే సురేంద్రబాబు, అధికారులకు, ప్రజానీకానికి విజ్ఞప్తి చేశారు. ఎలక్ట్రానిక్ మీడియా, పత్రిక వ్యవస్థలు అధికార పార్టీ చేస్తున్న అభివ ృద్ధి, నియోజకవర్గ సంక్షేమం , ప్రజల క్షేమాన్ని కోరి పనిచేస్తున్న నన్ను గమనిస్తూ ఉన్నారని, పాత్రికేయులు అభివృద్ధిని

మిగతా 4లో

# పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత

## మోపిడి గ్రామంలో పారిశుధ్యం పనులు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ఇంటి పరిసరాలతో పాటు గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి ప్రతి ఒక్కరు తమ వంతు తోడ్పాటు అందించాలని మోపిడి పంచాయితీ అభివృద్ధి అధికారి బోయ వెంకటేశులు గ్రామస్తులకు అవగాహన కల్పించారు. మండలంలోని మోపిడి గ్రామంలో శుక్రవారం పంచాయతీ అభివృద్ధి అధికారి పారిశుధ్య మెరుగుకు చర్యలు చేపట్టారు. ఈ సందరరేగా ఉరవకొండ నుంచి మోపిడి మీదుగా కళ్యాణదుర్గం వెళ్లే ప్రధాన రహదారి పొడువునా వేపుగా పెరిగిన కంప చెట్లను జెసిబితో తొలగించారు. గ్రామ శివారు నుంచి ఆంజనేయ స్వామి దేవాలయం వరకు రాకపోకులకు ఇబ్బందిగా ఉన్న కంప చెట్లు చెత్తాచెదారాన్ని శుభ్రం చేయించారు. పారిశుధ్య కార్మికుల చేత ప్లాస్టిక్ వ్యర్థాలతో పాటు వ్యర్థాలను శుభ్రం చేయించారు. గ్రామస్తులు ప్లాస్టిక్ తో పాటు ఇతరత్రా పనికి రాని వస్తువులను ఎక్కడపడితే అక్కడ పడేయకుండా పారిశుద్ధ కార్మికులకు అందించి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సంఘం క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ



**బొమ్మనహాల్, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రధానోపాధ్యాయుల సంఘం క్యాలెండర్, డైరీ శుక్రవారం ఎంఈఓ కార్యాలయంలో ఆవిష్కరించారు. మండల విద్యాధికారి మల్లికార్జున, వీరన్న ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఆదిశేషయ్య, రాజ సూర్యుడు, సుధాకర్, ప్రహల్లాద, కౌసల్య, సుబ్బరాయుడు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# శతకవుల ఆత్మీయ సత్కారానికి ఆహ్వానం

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** మూఢనమ్మకాలను ప్రశ్నిస్తూ నీతిని బోధించిన తెలుగు సాహిత్యంలో గొప్ప ప్రజా కవి ,సంఘసంస్కర్త, విశ్వకవి యోగివేమన జయంతిని పురస్కరించుకొని తెలుగు వెలుగు సాహిత్య సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 18న శ్రీ సత్య సాయి జిల్లా గోరంట్ల పట్టణంలోని ఎస్.ఎల్.ఎన్ ఫంక్షన్ హాలలో యువ కవుల ప్రోత్సాహం కోసం శతకవుల ఆత్మీయ సత్కారానికి ఆహ్వానిస్తున్నట్లు తెలుగు వెలుగు సేవా సంస్థ అధ్యక్షులు టివి రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా ముఖ్యంగా అనంతపురం ఉమ్మడి జిల్లా కవులందరూ పాల్గొనందుకు ఆసక్తి ఉన్నవారు ఈనెల 5వ తేదీ లోపల ప్రముఖ రచయిత నరెద్దుల రాజారెడ్డి గోరంట్ల సెల్ 96660 16636 వారికి వివరాలు తెలిపి పేరు నమోదు చేసుకోవాలని కొర్రలు. కవులకు సాహితీ ప్రముఖులు ,స్థానిక పుర ప్రముఖుల చేత కవులకు శాలువతో సత్కరించి చక్కటి జ్ఞాపకను, ప్రశంసా పత్రంను అండ చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి కార్యనిర్వాహకులుగా పుర ప్రముఖులు జీఎంఎస్ గ్యాలరీ అధినేత సురేష్, సుధాకర్ రెడ్డి ,మారెమ్మ దేవి ట్రస్ట్ చైర్మన్ దేవి స్వామి, ప్రముఖ రచయితలు షమీవుల్లా, నరెద్దుల రాజారెడ్డి పాల్గొంటారని టీవీ రెడ్డి తెలిపారు.

# ఆంధ్రప్రదేశ్ వైయస్ఆర్ టీచర్స్ ఫెడరేషన్ 2026 క్యాలెండర్ ఆవిష్కరణ




**కూడేరు మేజర్ న్యూస్:** కూడేరు యంఆర్ సి లో శుక్రవారం మండల విద్యాశాఖ అధికారులు మహ్మద్ గౌస్, సాయి క్రిష? లు,ఆంధ్రప్రదేశ్ వైయస్ఆర్ టీచర్స్ ఫెడరేషన్ 2026 సంవత్సరం నూతన కాలెండర్ ను ఆవిష్కరించారు . ఈ సందరరేగా.. వైయస్సార్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఓబుల్ పతి మాట్లాడుతూ.... పదవ తరగతి విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న 100 డేస్ ప్లాన్ , ఎఫ్ ఎల్ ఎన్ వంటి కార్యక్రమాలు విజయవంతముగా నిర్వహిస్తున్నామని, పదవ తరగతి పరీక్షల్లో ఉత్తీర?తా శాతం కూడేరు మండలం రాష్ట్రంలో మొదటి స్థానం వచ్చేందుకు కృషి చేస్తామని, వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వైయస్ఆర్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కె. ఓబుళపతి, రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.ఎ. రవీంద్రనాథ్, ఉపాధ్యాయులు రామ్ భూపాల్ రెడ్డి, లక్ష్మీ నారాయణ, వాసు, చంద్ర శేఖర్ పాల్గొని 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# రీ సర్వేతో భూ సమస్యలకు పరిష్కారం

**- తహశీల్దార్ మోహన్ కుమార్**

**- రాచానపల్లి గ్రామసభలో రైతులకు కొత్త పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ**

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** రైతుల భూములు హద్దులు, కొలతలు సమస్యలు తలెత్తకుండా.. పక్కాగా ఉండాలని, భూ సమస్యలకు తావు లేకుండా పరిష్కరించాలనే ఉద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం రీసర్వే చేపట్టిందని అనంతపురం రూరల్ తహసిల్దార్ మోహన్ కుమార్ పేర్కొన్నారు. రీసర్వే పూర్తయిన అనంతపురం రూరల్ మండలం రాచానుపల్లి గ్రామంలో సచివాలయంలో వీఆర్వో నరసయ్య అధ్యక్షతన శుక్రవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సభలో ముఖ్యఅతిథిగా తహసిల్దార్ మోహన్ కుమార్ హాజరై ప్రభుత్వ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అనంతపురం రూరల్ మండల వ్యాప్తంగా తొలివిడత భూముల రీ సర్వే పూర్తయిందని, రెవిన్యూ అధికారులు, సంబంధిత రైతులు సమక్షంలోనే రీ సర్వే చేశామని తెలిపారు. భూ వివాదాలకు చోటుకు లేకుండా.. రైతుల భూములకు భద్రంగా ఉండేలా .. ఖచ్చితమైన కొలతలతో.. వెబ్ ల్యాండ్లో పక్క ఆన్లైన్ నమోదు వివరాలతో..



రాజముద్ర , క్యూ ఆర్ స్కాన్లతో ముద్రించిన పట్టాదారు పాసు పుస్తకాలను ప్రభుత్వం పంపిణీ చేస్తుందని ఆయన తెలిపారు. రాచానుపల్లి గ్రామంలో మొత్తం 675 ఖాతాలకు పాసుపుస్తకాలు ఉండగా, ప్రస్తుతం 568 వాసు పుస్తకాలు వచ్చాయని, ఇందులో 23 మంది రైతుల పాసుపుస్తకాలలో అచ్చుతప్పులు ఉన్నాయని, త్వరలోనే సరిచేసి వారికి కూడా వాస్తు పుస్తకాలను పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ బండి రఘునాథ్, రీ సర్వే డిటి పునీత్, ఆర్ ఐ సందీప్, టిడిపి మండల కన్వీనర్ జింక సూర్యనారాయణ, సానిక టిడిపి నాయకులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.



# అయ్యో .. అధ్యక్షా ... ఏమిటీ అశుభం

## టీడీపీ జిల్లా అధ్యక్షుల కాన్వాయ్ లో కార్లు ఢీ

## మూడు కార్లు నుజ్జునుజ్జు... పలువురికి గాయాలు

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** ఇటీవల టీడీపీ జిల్లా అధ్యక్షులుగా నియమింపబడి, తొలిసారిగా రాయదుర్గం వస్తున్న పూల నాగరాజు కాన్వాయ్ లో శుక్రవారం అపశృతి చోటు చేసుకుంది. రాయదుర్గం పట్టణానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు, జిల్లా పరిషత్ చేర్మెన్, ప్రస్తుత కడప ఆర్టీసీ జోనల్ చేర్మెన్ పూల నాగరాజు టీడీపీ జిల్లా అధ్యక్షుడి హెూదాలో అనంతపురం నుండి తొలిసారిగా సొంత నియోజకవర్గానికి తన అనుచరులతో కలిసి కార్లలో ర్యాలీగా వస్తుండగా రాయదుర్గం మండలం



కదరంపల్లి టోల్ ప్లాజా వద్ద కాన్వాయ్ లోని ముందు వస్తున్న కారు సడెన్ బ్రేక్ వేయడంతో వెనుక నున్న కార్లు ఒకటికొకటి ఢీ కొన్నాయి. ఈ ఘటనలో మూడు కార్లు నుజ్జు, నుజ్జు కాగా, 5 కార్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి. కణేకల్లు మండలం కళేకుర్తి గ్రామానికి చెందిన కురుబ వన్నూరప్ప, బోయ లాలెప్ప లు తీవ్రంగా గాయపడగా, మరికొంతమంది స్వల్ప గాయాలతో బయటపడ్డారు. జిల్లా అధ్యక్షుడి హెూదాలో తొలిసారిగా రాయదుర్గం వస్తున్న సందరరేగా ఈ ఘటన చోటు చేసుకోవడంతో "అయ్యో అధ్యక్షా.. ఏమిటీ అశుభం" అంటూ ఆయన అభిమానులు తల్లఢిల్లి పోతుంటే, మరో వర్గం నాయకులు ఆనంద పరవశులయ్యారు. ఏది ఏమైనా ఘటన జరగడం మాత్రం బాధాకరమని మరికొంతమంది మేధావులు, ఆయన శ్రేయోభిలాషులు పేర్కొంటున్నారు. కాగా గాయపడిన వారిని రాయదుర్గం ప్రభుత్వాసుపత్రికి తరలించి వైద్యచికిత్సలు అందిస్తున్నారు. అయితే జిల్లా అధ్యక్షుడి హెూదాలో రాయదుర్గం వచ్చిన పూల నాగరాజుకు తన అనుచరులు టపాసులు పేల్చి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందరరేగా ఆయన తొలుత దశభుజ మహాగణపతి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదనంతరం తన నివాసంలో ఉన్న జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజును కలిసిన పార్టీ శ్రేణులు పూలమాలలు వేసి, బొకేలు ఇచ్చి, శాలువాలు కప్పి మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. అలాగే నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# గుండ్లపల్లిలో పట్టాదారు పాసుబుక్కుల పంపిణీ

▸▸ మొదటి పేజీ తరువాయి

అభివృద్ధి పనుల వల్ల భూముల ధరలు పెరిగాయని, తద్వారా ప్రజల ఆస్తుల విలువ పెరిగిందని పేర్కొన్నారు. కేవలం డబ్బులు పంచడం కంటే, ప్రజల ఆస్తులకు విలువ పెరిగేలా చేసి సంపద సృష్టించడమే నిజమైన అభివృద్ధి అని పేర్కొన్నారు. అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఈ రోజు రాష్ట్రవ్యాప్తంగా కూడా పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమం జరగబోతుందన్నారు. ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ నియోజకవర్గంలోని గుండ్లపల్లిలో ఈ కార్యక్రమాన్ని చేపట్టి, ఈ రోజు రైతులందరికీ కూడా దాదాపు 544 మంది రైతులకు వాళ్ళ పట్టాదారు పాసు పుస్తకాల్ని సగర్వంగా ఎవరి భూమి వారి పేరు మీద ఉందో, ఎవరైతే పట్టాదారులు ఉన్నారో వారికి రాజముద్రను వేయించి 'ఇది మీ హక్కు, ఈ భూమి మీదే' అని సర్వే చేసి మీకు ఇచ్చేటటువంటి కార్యక్రమాన్ని ఈరోజు ప్రారంభించడం జరుగుతోందన్నారు. అదేవిధంగా దేశంలో ఉన్న ప్రముఖ స్కీమ్స్ ఏవైతే ఉన్నాయో అవన్నీ కూడా మొట్టమొదటిసారిగా మన జిల్లా నుంచి ప్రారంభించే కార్యక్రమాన్ని కూడా మంత్రి పయ్యావుల కేశవ్ తీసుకురాబోతున్నారని తెలియజేసుకుంటున్నానన్నారు. ఎందుకంటే ఏ పథకం వచ్చినా అనంతపురం జిల్లా ఖచ్చితంగా అందులో పేరు ఉండేటట్టుగా వారు ప్రయత్నం చేస్తున్నారన్నారు.

జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ.. 42 గ్రామాల్లో ఇప్పుడు రీ-సర్వే వివిధ దశల్లో పురోగతిలో ఉన్నాయని, ఇప్పటికే పూర్తి అయిన గ్రామాల్లో 64 వేల పట్టాదారు పాసుపుస్తకాలు ప్రింట్ చేసుకొని, దానిలో కరెక్ట్ గా ఉంది అని తెలిసినవన్నీ కూడా రాబోయే ఎనిమిది రోజుల్లో అందరికీ పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. దయచేసి అన్నీ వాడిన తర్వాత ఖచ్చితంగా మీ దగ్గర ఉన్న ల్యాండ్స్ అన్నీ కూడా ఎటువంటి ఇబ్బందులు లేకుండా రీ-సర్వే పూర్తి చేయాలని కోరుతున్నామన్నారు. ?ఈరోజు ఈ ఒక్క గ్రామానికి సుమారుగా 550 పైన పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వడం జరిగిందని, ప్రతి ఒక్కరు కూడా ఆ బయోమెట్రిక్ ఆథెంటికేషన్ తో ఈ పట్టాదారు పాసుపుస్తకం తీసుకోవాలన్నారు. ఒకవేళ ఏదైనా అర్జీ వచ్చినట్లయితే పి.జి.ఆర్.ఎస్ పద్ధతిలో, అక్కడికక్కడే విషయం తెలుసుకొని ఆర్డర్ అక్కడికక్కడే పాస్ చేసినట్టు రెవెన్యూ క్లినిక్ కూడా రాబోయే కాలంలో జిల్లాలో నడుపుతామన్నారు. అనంతరం పలువురు రైతులకు మంత్రి, ఎంపీ, జిల్లా కలెక్టర్ పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వసంతబాబు, తహసీల్దార్ అనిల్ కుమార్, రీ సర్వే డిప్యూటీ తహసిల్దార్ గురుబ్రహ్మ పలువురు ప్రజాప్రతినిధులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# రీసర్వే ప్రాజెక్ట్ పట్టా దారు పుస్తక రాజు ముద్ర కార్యక్రమం లో పాల్గొన్న పార్టీ మండల అధ్యక్షులు కాదలూరు మోహనరెడ్డి



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రీ సర్వే ప్రాజెక్టులో భాగంగా రాజు ముద్ర పట్టాదారు పాసుపుస్తకాల గ్రామసభల పంపిణీ కార్యక్రమంలో డి.హీరేహాళ్ మండలంమలపనగుడి గ్రామపంచాయతీ సిద్దాపురం గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు నాయకత్వంలో సిద్దాపురం గ్రామం నందు 243 రాజముద్ర పట్టాదారు పాసు పుస్తకాలుపంపిణీ చేయడం జరిగింది కార్యక్రమంలో భాగంగా గతంలో జగన్మోహన్ రెడ్డి ఫోటోను తొలగిస్తూ రాజముద్రతో బుక్కులను తయారుచేసి ఈరోజు రైతులు సమక్షంలో పట్టాదారు పాసు పుస్తకాలను అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పాటిల్ మోహన్ రెడ్డి పాల్గొనడం జరిగింది.

# రిలయన్స్ ఫౌండేషన్ స్కాలర్షిప్‌కి ఆర్ట్స్ కళాశాల విద్యార్థి ఎంపిక



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** ప్రభుత్వ కళాశాల అనంతపురంలో ప్రథమ సంవత్సరం రాజనీతి శాస్త్రం చదువుతున్న మహమ్మద్ గౌస్ రిలయన్స్ ఫౌండేషన్ స్కాలర్షిప్ కి ఎంపికయ్యాడు. ఈ సందరరేగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మశ్రీ విద్యార్థిని ప్రత్యేకంగా అభినందించారు. ఆర్ కళాశాల విద్యార్థి రిలయన్స్ ఫౌండేషన్ స్కాలర్షిప్ కి ఏపీ కావడం గర్వకారణమని, దీనికి సహాయ సహకారాలు అందించి ప్రోత్సహించిన రాజనీతి శాస్త్ర విభాగ అధిపతి డాక్టర్ జయలక్ష్మి, అధ్యాపకులు సుగప్ప శేషారెడ్డి రామాంజనేయులు, అచ్చుతానంద ఈశ్వర్ రెడ్డి ని ప్రిన్సిపాల్ ప్రశంసించారు.

# ఒకటో తేదీ జీతాలు జమ చేస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

### రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ చేతుల మీదుగా ఏపీటీఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ఆర్థిక ఇబ్బందులు ఎన్ని ఉన్నా ప్రతినెల 1 తేదీన జీతాలు జమ చేస్తూ, ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. మండలంలోని కౌకుంట్లలో ఏపీటీఎఫ్ డైరీ, కాలమానిని మంత్రి పయ్యావుల కేశవ్ శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గౌనిపాతిరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు కోనంకి అశోక్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు గౌని మోహన్ రెడ్డి, ఉపాధ్యాయ పత్రిక సంపాదకులు కె. నరేష్ కుమార్ హాజరై మాట్లాడారు. పదో తరగతి వందరోజుల కార్యక్రమాన్ని సెలవు రోజులలో మినహాయించాలని మంత్రి పయ్యావుల దృష్టికి తీసుకెళ్లారు. 12వ పిఆర్సి తక్షణమే అమలు చేయాలని, ఉపాధ్యాయుల ఆర్థిక బిల్లులు, గత




రెండేళ్ల కాలంగా పెండింగ్ లో ఉన్న ఆర్జిత సెలవుల బిల్లును మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ ఉరవకొండ గౌరవాధ్యక్షులు ఆర్ లోకేష్, ఉరవకొండ మండల ప్రధాన కార్యదర్శి వై భువనేశ్వర్ చౌదరి, విడపనకల్లు మండల ప్రధాన కార్యదర్శి బి నజీర్ అహ్మద్, వజ్రకరూర్ మండల ప్రధాన కార్యదర్శి సొంటెల ధనుంజయ, జిల్లా ప్రత్యేక ఆహ్వానితులు బండారు నారాయణస్వామి, జిల్లా కౌన్సిలర్ బిసి ఓబన్న, చంద్ర, శ్రీనివాసులు, పంపాపతి, కృష?, సాకే మునిస్వామి, నాగిరెడ్డి, నగేష్, బి సురేష్, విడతల భాస్కర్, కిషోర్, సీనియర్ నాయకులు తలారి తిమ్మప్ప, మహేశ్వరప్ప, కళ్యాణ్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రహదారి భద్రత నియమాలు పాటించాలి..



**తాడిపత్రి, మేజర్ న్యూస్:** రహదారి భద్రతా నియమాలు తప్పనిసరిగా పాటించాలని ఎం.వి.ఐలు శ్రీనివాసులు, రాజ గోపాల్ పేర్కొన్నారు. జాతీయ రహదారి భద్రతా మహోత్స నూతన సంవత్సరం సందరరేగా సమైక్యంగా గో సేవ కార్యక్రమంల్లో భాగంగా తాడిపత్రి పట్టణం లోని ఆర్టీసీ డిపో ప్రాంగణంలో, ఆర్టీవో కార్యాలయంలో శుక్రవారం అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఆర్టీసీ డిపో ప్రాంగణంలో ఎం.వి.ఐ-1 శ్రీనివాసులు మాట్లాడుతూ.. ఆర్టీసీ ఉద్యోగులకు రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు.ప్రయాణీకుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అలాగే సెలోౌన్ డ్రైవింగ్, డ్రంకెన్ డ్రైవ్ చేయవద్దని, నిర్దేశించిన వేగాన్ని మించకుండా వాహనాలు నడపాలని తెలిపారు. ప్రమాదాల నివారణకు ప్రతి డ్రైవరు కృషి చేయాలని తెలిపారు. సరైనా జాగ్రత్తలు పాటిస్తూ ప్రయాణీకులను సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేర్చాలని పేర్కొన్నారు.ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కార్ల వాహనదారులు సీట్ బెల్ట్ తప్పనిసరిగా వాడాలని తెలిపారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ, అలాగే మద్యం సేవించి డ్రైవింగ్ చేయకూడదని సృష్టించేశారు. ఈ జాతీయ రహదారి భద్రత మహోత్సవాలు ఈ నెల 1 నుండి 31 వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్ మురళీధర్, ఆర్టీసీ ఉద్యోగులు,కళాశాల విద్యార్థులు, డ్రైవర్లు ఆర్టీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రైల్వే డీజిల్ షెడ్ కార్మికులకు పదోన్నతులు..

### ఫలించిన మజ్దూర్ యూనియన్ కృషి...

**గుంతకల్లు రైల్వే,మేజర్ న్యూస్:** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలోని గుంతకల్లు,గుత్తి డీజిల్ షెడ్ లలో పనిచేస్తున్న కార్మికులకు సీనియర్ టెక్నీషియన్స్ గా పదోన్నతులు కల్పించాలని కోరుతూ రైల్వే మజ్దూర్ యూనియన్ చేసి కృషి ఫలించింది. ఈమేరకు సంబంధిత అధికారులు అర్హులైన కార్మికులకు సీనియర్ టెక్నీషియన్స్ గా పదోన్నతులు కల్పిస్తూ ఉత్తర్వులు జారీచేశారు. గుంతకల్లు,గుత్తి డీజిల్ షెడ్ లలో ఎలక్ట్రికల్ వింగ్ లో టెక్నీషియన్ గ్రేడ్-1 కేటగిరీలో పనిచేస్తున్న అర్హులైన కార్మికులకు డిసెంబర్ ఆఖరులోగా సీనియర్ టెక్నీషియన్స్ పదోన్నతులు కల్పించాలని తద్వారా వారికి జనవరి 01 నుంచి కొత్త ఇంక్రిమెంట్ పొందడంతోపాటు, 8వ వేతన సవరణ సంఘం సిఫార్సుల ద్వారా వీరికి పదవీవిరమణ /పెన్షనరీ ప్రయోజనాలు చేకూర్చడం ద్వారా ఆర్థిక ప్మయోజనం కలుగుతుందని మజ్దూర్ యూనియన్ డివిజనల్ కార్యదర్శి విజయకుమార్ బృందం సంబంధిత అధికారులకు వివరించారు. ఇందుకు స్పందించిన రైల్వే యాజమాన్యం కార్మికుల అర్హతలను బట్టి గుత్తి డీజిల్ షెడ్ లో పనిచేస్తున్న జి.పర్మనాస్, లక్ష్మయ్య, నాయబ్ రసూల్, రమేష్ లతో పాటు, గుంతకల్లు డీజిల్ షెడ్ లో పనిచేస్తున్న భువనేశ్వర్, శివకేశవులులను కలిపి మొత్తం ఆరుగురికి సీనియర్ టెక్నీషియన్స్ గా పదోన్నతులు కల్పించారు. అలాగే వీరితోపాటు ఆపరేటింగ్ విభాగంలో అర్హులైన 94 మందికి టిఎంఆర్ లుగా పదోన్నతులు కల్పించారు.

## ఫ్లెక్సీ ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరి..!

### - టి. పి.ఓ సుజాత

**తాడిపత్రి, మేజర్ న్యూస్:** ఫ్లెక్సీ ఏర్పాటుకు మున్సిపల్ అనుమతులు తప్పని సరిగా ఉండాలని మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారి సుజాత పేర్కొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం టి.పి.ఓ మాట్లాడుతూ.. తాడిపత్రి పట్టణంలో ఎక్కడపడితే అక్కడ, ముఖ్య కూడళ్లలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం నిషేధం అన్నారు. అలాగే విగ్రహాలకు అడ్డంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంతో పట్టణ పరిశుభ్రత కు ఆటంకం కలుగుతుందన్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే అపరాధ రుసుము విధిస్తామని తెలిపారు. అలాగే విదేశాలకు వెళ్లే వారి ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం పూర్తి నిషేధమన్నారు. కావున పట్టణ ప్రజలు మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి పట్టణాభివృద్ధికి సహకరించాలని కోరారు.

## నేడు గూగూడు వేలం పాట నిలిపివేత

**నార్పల మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని శ్రీ గూగూడు కుల్లాయి స్వామి సన్నిధానం నందు శనివారం ఉదయం 10 గంటలకు జరుగు చక్కెర %డ% టెంకాయలు అమ్ముకొను హక్కు మరియు సప్లయర్స్ నిర్వహించుకునే హక్కు నకు బహిరంగ వేలం అనివార్య కారనాల వలన వాయిదా వెయ్యడమైనది తదుపరి తేది త్వరలో ప్రకటించడం జరుగుతుందని ఆలయ కార్య నిర్వహణ అధికారి సాకేతపురం శోభ తెలిపారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

### చిత్రచేడులో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం.



**పెద్దవడుగూరు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చిత్రచేడు గ్రామపంచాయతీ లో శుక్రవారం ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని ఎంపీడీవో బారెన్ సాహెబ్ పర్యవేక్షించారు. ఈ సందరరేగా గ్రామంలోని వీధులలో మరియు రోడ్డు పైన ఉన్న చెత్తను తొలగించి రహదారులకు ఇరువైపులా ఉన్న కాలువలను చెత్తను తొలగించి శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మరియు సిబ్బంది పార్యశుద్ధి కార్మికులు పాల్గొన్నారు.

## యువతి పెళ్లికి నిత్యవసర సరుకులు అందజేత..



**అనంతపురం సిటీ, మేజర్ న్యూస్ :** నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం చైర్ పర్సన్ డాక్టర్. ఎస్. నిర్మలమురళి ఆధ్వర్యం లో ముస్లిం యువతి పెళ్లికి నిత్యవసర సరుకులను అందించారు. నగర శివారులోని ఓ పేద కుటుంబానికి చెందిన ముస్లిం యువతీకి వివాహం నిశ్చయమైంది. వారి ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో నిర్మలమురళి పుట్టినిల్లు ఆశ్రమంలో వివాహానికి సరిపడా 25 రకాల నిత్యవసర సరుకులను అందించారు. ఈ సందరరేగా నిర్మలమురళి మాట్లాడుతూ.. పెళ్లి అనేది ఒక మంచి కార్యమని, మంచి కార్యాలకు సహాయం చేయడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు. ట్రస్ట్ సభ్యుల సహకారంతో ఇలాంటి మంచి కార్యక్రమాలకు తాము సహాయ సహకారాలు అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## జాయింట్ కలెక్టర్ శివ నారాయణశర్మను మర్యాదపూర్వకంగా కలిసిన నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం



**అనంతపురం సిటీ మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ ను శుక్రవారం నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోట చెన్నప్ప ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి పెద్ద రెడ్డప్ప, ఉపాధ్యక్షులు శ్రీహరి, జిల్లా సంయుక్త కార్యదర్శి వెంకటేశ్వర్లు, నగర శాఖ అధ్యక్షులు కృష్ణమూర్తి, వై. సాయి తదితరులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## ఇన్చార్జ్ ఎంపీపీని పరామర్శించిన మెట్టు



**బొమ్మనహల్, మేజర్ న్యూస్ :** బొమ్మనహల్ ఇన్చార్జ్ ఎంపీపీ నాగరత్నమును శుక్రవారం మాజీ ఎమ్మెల్యే, రాయదుర్గం సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి దర్గా హొన్నూరు ఎంపీపీ నివాసి గృహంలో కలిసి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు గోపాల్ రెడ్డి, ఎర్రగుంట కేశవరెడ్డి లోకేష్ సునీల్, యూత్ అధ్యక్షుడు బడిగే వన్నూరు స్వామి, జలంధర్, సర్పంచ్ ఈరన్న గౌడ్, బడికే శాంతమూర్తి వన్నూరు స్వామి, గోపాల్, పాల్గొన్నారు.

## ఈనెల 5 నుండి 9 వరకు ఎస్కేయూ అంతర్ కళాశాలల క్రికెట్ టోర్నమెంట్

### - యస్వీ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహణ



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** యస్వీ డిగ్రీ, పిజి కళాశాల ఆధ్వర్యంలో ఈ నెల 5 నుండి 09 వరకు శ్రీకృష?దేవరాయ విశ్వవిద్యాలయ అనుబంధ అంతర్ కళాశాల క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధర రెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 8.30 గంటలకు ఆర్డీటీ స్టేడియంలో ఈ పోటీలు నిర్వహించి ప్రతిభావంతులను ఎస్కేయూ సౌత్ జోన్ జట్టుకు ఎంపిక చేస్తామని తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనదలచిన ఎస్కెయూ అను బంధ కళాశాలల విద్యార్థులు తమ జట్టు యొక్క పూర్తి వివరాలను కళాశాల ప్రిన్సిపాల్ ఇమెయిల్ ఐడి (principalsvdcatp@gmail.com)లో నమోదు చేయించుకోవాల్సిందిగా తెలిపారు.మరిన్ని వివరాలకు కళాశాల ఫిజికల్ డైరెక్టర్ ను సంప్రదించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎన్.ఎ.వి. ప్రసాద్ .అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఎ.శ్రీనాథ్, వ్యాయమ అధ్యాపకులు యమ్.శ్రీనివాసులు నాయక్,యమ్. రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ప్రాణాలు పోవడం తప్ప రోడ్డు గుంతలు మారవు



**నార్పల మేజర్ న్యూస్ :** నార్పల మండలం నుంచి నాయనపల్లి క్రాసింగ్ కి పోవు రహదారిలో కొన్ని వందల ప్రజలు, వాహన దారులు ప్రయాణిస్తుంటారు. కొంత మంది ప్రజలు ఇటు పోతే మా గమ్యానికి చేరుకుంటామొలేదోఅని బయంద్రాంతులకి గురవుతున్నారు. సంబంధిత అధికారులు రహదారులని పరిశీలించి మరమ్మత్తులను చేపించాలని ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.

## తహశీల్దార్‌ను సన్మానించిన ఎస్సై



**బొమ్మనహళ్, మేజర్ న్యూస్ :** బొమ్మనహాళ్ మండల రెవెన్యూ తహాసిల్దార్ సి మునివేలును ఎస్సై నబి రసూల్ ఆంగ్ల దినోత్సవం సందరరేగా శుక్రవారం పూలమాలవేసి శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ ఎస్సై, సిబ్బంది పాల్గొన్నారు.

## రాజరాజేశ్వరి దేవికి ప్రత్యేక పూజలు



**రాయదుర్గం రూరల్ మేజర్ న్యూస్:** మండల పరిధిలో బొమ్మకపల్లి గ్రామ సమీపంలో వెలసిన రాజరాజేశ్వరి దేవికి శుక్రవారం సందరరేగా ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయ అర్చకులు ఆధ్వర్యంలో అమ్మవారికి ఉదయాన్నే గంగాభిషేకం తైలాభిషేకం క్షీరాభిషేకం పంచామృతాభిషేకం పుష్పాభిషేకం నిర్వహించారు అనంతరం అమ్మవారికి కుంకుమార్చన మహా మంగళారతులు నిర్వహించారు అనంతరం భక్తాతులకు తీర్థప్రసాదాలు వినియోగించారు ఈ సందరరేగా అమ్మవారిని దర్శించుకునేందుకు రాయదుర్గం పట్టణం నుండి మరియు చుట్టుపక్కల గ్రామాల నుండి పెద్ద ఎత్తున భక్తాదులో హాజరై దర్శించుకున్నారు.

## సఖి సురక్షను సద్వినియోగం చేసుకోండి

### మహిళలకు ఎమ్మెల్యే కాలవ విజ్ఞప్తి



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** మహిళల ఆరోగ్య సంరక్షణ, పరిరక్షణ కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సఖి సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని దుర్గం మహిళలకు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు. రాయదుర్గం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెప్మా ఆధ్వర్యంలో "సఖి సురక్ష" కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఉచిత ఆరోగ్య పరీక్షల కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ ప్రతి మహిళకు రూ.5 లక్షల వరకు విలువైన ఆరోగ్య సేవలను ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందన్నారు. కావున 35 ఏళ్లు పైబడిన మహిళలందరూ ఉచిత ఆరోగ్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు బండి క్రిష?మూర్తి, జిల్లా అధికార ప్రతినిధి పసుపులేటి రాజు, కార్పొరేషన్ డైరెక్టర్ పురుషోత్తం, వేంకటేశ్వర స్వామి ఆలయ చేర్మెన్ గాజుల వెంకటేశులు, హెచ్.డి.సి. సభ్యురాలు సంపత్ కుమారి, కౌన్సిలర్ ప్రశాంతి, మున్సిపల్ కమీషనర్ దివాకర్ రెడ్డి, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేటి దినపత్రిక సూర్య నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించిన మండల విద్యాశాఖ అధికారులు మహమ్మద్ గౌస్, సాయికృష్ణ

### ఏపీ వైయస్సార్ ఉపాధ్యాయ ఫెడరేషన్ నాయకులు.



**కూడేరు మేజర్ న్యూస్ :** కూడేరు మండలంలోని ఎం ఆర్ సి కార్యాలయంలో శుక్రవారం నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్ ను మండల విద్యాశాఖ అధికారులు, మహమ్మద్ గౌస్, సాయి క ృష్ణ మరియు ఏపీ వైయస్సార్ ఉపాధ్యాయ ఫెడరేషన్ సంఘం నాయకులు ఆవిష్కరించారు. ఈ సందరరేగా.. మండల విద్యాశాఖ అధికారులు మాట్లాడుతూ.. వాస్తవ కథనాలను నిరరేయంగా రాస్తూ ప్రజల పక్షాన నిలబడుతున్న సూర్య దినపత్రికకు అభినందనలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు మొహమ్మద్ గౌస్,సాయిక ృష? ఆంధ్రప్రదేశ్ వైయస్ఆర్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కె. ఓబుళపతి, రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.ఎ. రవీంద్రనాథ్, ఉపాధ్యాయులు రామ్ భూపాల్ రెడ్డి, లక్ష్మీ నారాయణ, వాసు, చంద్ర శేఖర్, ఎమ్మార్సీ సిబ్బంది రమణ, శివ, మేరీ, తదితరులు పాల్గొన్నారు.

## రోగుల బాధలు వర్ణనాతీతం..

*(మొదటి పేజీ తరువాయి)*

రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలోని ఇంతటి దౌరాగ్యమైన పరిస్థితికి అధికారుల నిర్లక్ష్యమే ప్రధాన కారణమని తీవ్ర విమర్శలు వెలువెత్తుతున్నాయి. వైద్యం నారాయణ అని భంగ పోయే పరిస్థితి కనిపిస్తోంది. అధికార యంత్రాంగం కనీసం చుట్టపు చూపుగా కూడా పర్యవేక్షణను పూర్తిగా గాలికి వదిలేశారు. నెలనెలా లక్షలకు లక్షలు జీతాలు తీసుకుంటున్న సదరు అధికారులు తమ విధులను మాత్రం ఏమాత్రం పట్టించుకోవడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. సంబంధిత అధికారులు తమ అత్యంత సుందరంగా తీర్చిదిద్దుకున్న క్యాబిన్లను వదలకుండా ఆసుపత్రిని పూర్తిగా గాలికి వదిలేసారు అనే విమర్శలు వినిపిస్తున్నాయి.

## ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కంబదూరు ఎంఆర్ఓ బాలకిషన్



**కంబదూరు, మేజర్ న్యూస్ :** 2026 నూతన సంవత్సర సందరరేగా కంబదూరు ఎమ్మార్వో బాలకిషన్, కంబదూరు మండల అధికారులు కళ్యాణదుర్గం శాసనసభ్యులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేర్ శ్రీనివాసులు, సీనియర్ అసిస్టెంట్ పెద్దన్న, ఆర్ ఐ నాగరాజు, విఆర్వో సూర్యనారాయణ, వీఆర్వో సంజీవ్ రెడ్డి తదితరులు ఎమ్మెల్యే సురేంద్రబాబు కు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

## బ్రిడ్జ్-25 కార్యక్రమంలో పీవీకేకే ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీకి ప్రతిష్టాత్మక అవార్డు..

**అనంతపురం విద్య, మేజర్ న్యూస్ :** డిసెంబర్ 30 వ తేదీన విజయవాడలో నిర్వహించిన బ్రిడ్జ్ 25 జాతీయ స్థాయి కార్యక్రమంలో ఐబీఎం స్కిల్స్ బిల్డ్ ప్రోగ్రామ్‌ను ఐసీటీ అకాడమీ సహకారంతో విజయవంతంగా నిర్వహించినందుకు గాను పీవీకేకే ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, అనంతపురం కు ప్రతిష్టాత్మక అవార్డు లభించింది. కార్యక్రమానికి పీవీకేకే ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, అనంతపురం తరపున కళాశాల ప్రతినిధిగా ఐసీటీ అకాడమీ స్టేట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ మిస్ వహీదా హాజరయ్యారు. ఈ సందరరేగా ఆమెకు కళాశాల తరపున ఈ అవార్డును ప్రదానం చేశారు. ఈ అవార్డును జేఎన్‌టీయూ కాకినాడ ఉపకులపతి, ఏపీ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్ డా. మధు మూర్తి, ఐసీటీ అకాడమీ సీఈఓ శ్రీ శ్రీకాంత్, ఐసీటీ అకాడమీ స్టేట్ హెడ్ డా. దినకర్ రెడ్డిల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందరరేగా పీవీకేకే ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ చైర్మన్ డాక్టర్ కిషోర్ పల్లె మాట్లాడుతూ.. విద్యార్థులను పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఐబీఎం స్కిల్స్ బిల్డ్ వంటి నాణ్యమైన నైపుణ్యాభివ ృద్ధి కార్యక్రమాలను కళాశాలలో అమలు చేస్తున్నామని తెలిపారు. ఇటువంటి అవార్డులు కళాశాల శిక్షణా ప్రమాణాలకు లభించిన గుర్తింపుగా పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బండి రమేష్ బాబు మాట్లాడుతూ, పీవీకేకే



ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ పరిశ్రమ-విద్యా రంగాల మధ్య వారధిగా నిలుస్తూ విద్యార్థులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడేలా పలు శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నదని తెలిపారు. ఈ అవార్డు కళాశాల సమిష్టి క ృషికి ఫలితమని అన్నారు. ఈ అవార్డు అందుకున్న సందరరేగా కళాశాల యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి, ప్రత్యేక అధికారి శ్రీనివాసులు రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ దీప్తి జోర్డానా, ఏవో డాక్టర్ మనోహర్ రెడ్డి, ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ భాను కిరణ్ తో పాటు కళాశాల అధ్యాపక బ ృందం మిస్ వహీదా ని ప్రత్యేకంగా అభినందిస్తూ.. ఈ గుర్తింపు పీవీకేకే ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రతిష్టను మరింత పెంచిందని ప్రశంసించారు. విద్యార్థులకు పరిశ్రమలతో అనుసంధానమైన నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో పీవీకేకే ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ భవిష్యత్తులో కూడా ఇలాంటి జాతీయ, అంతర్జాతీయ స్థాయి కార్యక్రమాలను మరింత విస్తృతంగా అమలు చేయనుందని కళాశాల యాజమాన్యం వెల్లడించింది.

## గుండ్లపల్లిలో మంత్రి పయ్యావుల కేశవ్ "ప్రజాదర్బార్"

### ప్రజల నుంచి అర్జీలను స్వీకరించిన మంత్రి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం - ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప మండలం గుండ్లపల్లి గ్రామంలోని మంజునాథ కల్యాణ మండపంలో రాష్ట్ర ఆర్థిక మంత్రి వర్యులు పయ్యావుల కేశవ్ "ప్రజాదర్బార్" కార్యక్రమాన్ని నిర్వహించారు. శుక్రవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించి నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి వివిధ రకాల సమస్యలపై అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణతో కలిసి మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ అర్జీలను స్వీకరించారు. ఈ సందరరేగా మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా తమకూటమి ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి పెద్దపీట వేసిందన్నారు. తమ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి "ప్రజాదర్బార్" కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు.



ప్రజాదర్బార్ లో వచ్చిన సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ద ృష్టి సారించడం జరిగిందని పేర్కొన్నారు. కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహకారంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో అనేక అభివ ృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడం జరుగుతోందన్నారు. ఈ సందరరేగా మంత్రి నలుమూలల నుంచి వచ్చిన బాధితులు, నాయకులు, ప్రజలు సమస్యలను అర్జీల రూపంలో స్వీకరించడం జరిగిందని, ఎలాంటి ఆలస్యం కాకుండా ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం ఆర్డీఓ వసంతబాబు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## ప్రపంచ తెలుగు మహాసభలకు మండలవాసి ఎంపిక

**చాలా కాలం నుండి పురాతన నాణేలు సేకరిస్తున్న విష్ణుభగవాన్**

**తెలుగు భాష ఔన్నత్యాన్ని చాటుతూ వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్న విషు?**

**యాడికి, మేజర్ న్యూస్ :** మండలంలో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న విషు? భగవాన్ ను మూడవ ప్రపంచ తెలుగు మహాసభలకు ఎంపికైనట్లు ఉన్నతాధికారులు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. తెలుగు భాష ఔన్నత్యాన్ని, వైభవాన్ని ఘనంగా చాటుతూ విద్యార్థులకు ప్రజలకు అందరికీ అవగాహన పరుస్తూ వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్న విషు? భగవాన్ సేవలను గుర్తించిన నిర్వాహకులు విషు?ను మీ సభలకు ఆహ్వానించారు.



ఆంధ్ర సారస్వత పరిషత్తు గుంటూరు నందు 3వ ప్రపంచ తెలుగు మహాసభలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. తొలి తెలుగు శాసనమును క్రీ.శ. 575లో రేనాటి చోళ రాజు ధనుంజయ ఎరికల్ ముత్తురాజు వేయించినాడని, ఈ శాసనం కడప జిల్లాలోని కలమళ్ల గ్రామంలో లభ్యమైనట్లు విషు? భగవాన్ తెలిపారు. జనవరి 3, 4, 5వ తేదీలు జనవరి 2026 గుంటూరు నందు నిర్వహిస్తున్న ప్రపంచ తెలుగు మహాసభల కార్యక్రమం నందు తెలుగు నేలను ఏలిన రాజులతో పాటు వివిధ రాజ్యాలకు చెందిన పురాతన నాణెములను ప్రదర్శన నిర్వహించనున్నట్లు విషు? భగవాన్ పేర్కొన్నారు. విషు? భగవాన్ తెలుగు మహాసభలకు ఎంపిక కావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేసి ఆయన అభినందించారు.



## ఎమ్మెల్యే రాకతో ప్రజా వేదికలో కిటకిటలాడిన ప్రజానీకం..



*(మొదటి పేజీ తరువాయి)*

నిజాలను నిరరేయంగా రాయాలని పాత్రికేయులకు ఎమ్మెల్యే సూచించారు. అనంతరం నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్ తో పాటు, 99 టీవీ, కళ్యాణదుర్గం సమాచార్, కళ్యాణ్ దుర్గం బుల్లెట్ న్యూస్ క్యాలెండర్లను ఎమ్మెల్యే సురేంద్రబాబు ప్రజావేదికలో పాత్రికేయుల సమక్షంలో ఆవిష్కరించారు.

## నరసాపురం పాఠశాలలో ఎస్టియు డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నరసాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్ టి యు డైరీ మరియు క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు టి బాలాజీ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు జిల్లా ఆర్థిక కార్యదర్శి గొరవ మల్లికార్జున పాల్గొని కార్యక్రమంలో నిర్వహించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల కోసం ఎస్టియు చేస్తున్న క ృషిని అభినందించారు. జిల్లా ఆర్థిక కార్యదర్శి మల్లికార్జున మాట్లాడుతూ ఉపాధ్యాయులను బోధ నేతల పనుల నుండి మినహాయించాలని, పెండింగ్ డిఎలు, పిఆర్సి ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం శక్తి వంచన లేకుండా మా వంతు క ృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అండర్- 12 హాకీ బాలికల విభాగంలో గొట్లూరు జట్టు ప్రతిభ



శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్: డిసెంబర్ 29న జరిగిన అండర్ 12 బాలికల ఆర్డిటి జిల్లా లీక్స్ ఆర్ట్స్ కాలేజీ క్రీడా మైదానము నందు జరిగాయి. ఈ పోటీలలో ధర్మవరం మండలంలోని జడ్పీహెచ్ఎస్ గొట్లూరు అండర్ 12 బాలికల విభాగంలో రోటరీ పురం (అనంతపురం) జట్టును 3- 0గోల్స్ తో ఓడించి జిల్లా విజేతగా నిలవడం జరిగిందని హెడ్మాస్టర్ జగన్నాథం, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ రమేష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... మా పాఠశాలలో చదువుతోపాటు క్రీడల పట్ల కూడా చక్కటి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అనంతరం విజేతగా నిలిచిన విద్యార్థులను హెడ్మాస్టరు, పిడి, ఉపాధ్యాయ బ ృందం, పాఠశాల కమిటీ, గ్రామస్తులు, విద్యార్థులు అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.

## అగ్ని ప్రమాద బాధితులకు సరుకులు పంపిణీ

### - తహశీల్దార్ దేవేందర్ నాయక్

**నంబులపూలకుంట, మేజర్ న్యూస్:** మండలంలోని గౌకనపల్లి మజరా దీన్నేమీదపల్లి గ్రామానికి చెందిన తిరుమలయ్య తండ్రి గంగన్న వారి ఇంట్లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వలన జరిగిన అగ్ని ప్రమాద ఘటనపై తహసీల్దార్ దేవేంద్ర నాయక్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా అగ్ని ప్రమాదం తో నివాసం దెబ్బతిన్న బాధిత కుటుంబాన్ని పరామర్శించి, జరిగిన నష్టంపై పూర్తి వివరాలు తెలుసుకున్నారు.అగ్ని ప్రమాదం కారణంగా బాధిత కుటుంబం నిత్యావసరాలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్న ద ృష్ట్యా, తక్షణ సాయంగా ప్రభుత్వ పరంగా అవసరమైన నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ సహాయ కార్యక్రమంలో సంబంధిత స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఎస్హెచ్ఓ కూడా పాల్గొని, బాధిత కుటుంబానికి భరోసా కల్పించారు.నష్టపరిహారం పై ఉన్నతఅధికారులకు నివేదిక పంపడం జరుగుతుందన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావ ృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, పోలీస్ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## సూర్య 2026 క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎంపీడీఓ భాస్కర్



శింగనమల,మేజర్ న్యూస్ : ప్రజల పక్షాన,రైతుల పక్షాన నిలబడుతూ సమస్యలపై నిత్యం పోరాడుతున్న మన అందరి పత్రిక నేటి దినపత్రిక సూర్య 2026 నూతన క్యాలెండర్ ని ఆవిష్కరించడం సంతోషంగా వుందని ఎంపీడీఓ భాస్కర్ తెలియజేశారు.ఏపీఓ భాగ్యలక్ష్మి వివిధ శాఖల అధికారులు సిబ్బంది మరియు సూర్య రిపోర్టర్ రాము యాదవ్ ఆధ్వర్యంలో సూర్య నూతన క్యాలండర్ ని ఆయన ఆవిష్కరించారు.

## రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తున్న జాయింట్ కలెక్టర్, ఎంపీపీ



ముదిగుబ్బ , మేజర్ న్యూస్: ముదిగుబ్బ మండలం లోని మర్తాడు గ్రామ పంచాయతీ లో ఆంధ్రప్రదేశ్ రీ సర్వే ప్రాజెక్టు భూ పట్టాదారు పాస్ పుస్తకాలు శుక్రవారం రైతులకు జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, ముదిగుబ్బ ఎంపీపీ ఆదినారాయణ యాదవ్ లు పంపిణీ చేశారు. ఎంపీపీ మాట్లాడుతూ రాష్ట్రంలోని భూముల సమస్యలను పరిష్కరించడానికి భూ రికార్డులను ఆధునికరించడానికి ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మక ప్రాజెక్టు అని తెలిపారు. గత వైసిపి ప్రభుత్వంలో అమలు చేసిన పథకం పేరు మార్చి ఏపీ సర్వే ప్రాజెక్టుగా మార్చి, గ్రామ సచివాలయ సిబ్బంది ద్వారా ఇంటింటికి వెళ్లి సర్వే నిర్వహిస్తున్నామన్నారు. దీని ద్వారా ప్రభుత్వ పథకాల అమలుకు అవసరమైన కుటుంబ వ్యక్తిగత వివరాలను సేకరించడం జరుగుతుందన్నారు. 100 సంవత్సరాల తర్వాత భూముల రిసర్వే చేసి రైతన్నలకు స్పష్టమైన హక్కుపత్రాలను అందిస్తున్నట్లు తెలిపారు. ఆధునిక సాంకేతికత డ్రోన్లు, ఉపగ్రహ చిత్రాల ఉపయోగించి భూ సరిహద్దులను కచ్చితంగా నమోదు చేసి సేకరించిన డేటాను ప్రభుత్వ పథకాల అమలులో ప్రామాణికంగా ఉపయోగించడం జరుగుతోందని పేర్కొన్నారు. రైతన్నలకు ఏమైనా సందేహాలు ఉంటే హెల్ప్ లైన్ నెంబర్ 8143679222 కు సంప్రదించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ నారాయణస్వామి, ఈ సర్వే డిప్యూటీ తహసీల్దార్ గంగన్న, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు సచివాలయ ఉద్యోగులు ప్రజలు పాల్గొన్న వారిలో ఉన్నారు.

# రాజముద్రతో రైతుల హక్కుల పరిరక్షణ

-రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
-అధికారంలోకి రాగానే చీకటి చట్టం ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు చేశాం
-పాస్ బుక్ లపై రాజముద్ర తో రైతులకు ఎంతో మేలు
-రెవెన్యూ సమస్యలకు తక్షణ పరిష్కారాలే లక్ష్యం
మంత్రి సవిత... జిల్లా కలెక్టర్ ఎ.శ్యాం ప్రసాద్
- నాగినాయన చెరువులో నూతన పాస్ బుక్ లు పంపిణీ చేసిన మంత్రి సవిత, జిల్లా కలెక్టర్ ఎ.శ్యాం ప్రసాద్



శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో,మేజర్ న్యూస్ : పట్టాదారు పాస్ బుక్ లపై రాజముద్ర వేసి రైతుల హక్కులు పరిరక్షించామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్.స విత స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి రాగానే జగన్ తీసుకొచ్చిన చీకటి చట్టం ల్యాండ్ టైటిల్ యాక్ట్ ను రద్దు చేశామన్నారు. ప్రచార యావతో పాస్ బుక్ లపైనా, సర్వేరాళ్లపైనా జగన్ రెడ్డి తన బొమ్మను వేసుకుని రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేశారన్నారు. కుంభ కోణాలంటేనే జగన్ అని తీవ్రంగా మండి పడ్డారు. సోమందేపల్లి మండలం నాగినాయన చెరువు గ్రామంలో శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రీ సర్వే ప్రాజెక్టు భూమి పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమంలో మంత్రి సవిత, శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ పాల్గొన్నారు. అనంతరం మంత్రి విలేకరులతో మాట్లాడారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు నేత ృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే జగన్ తీసుకొచ్చిన చీకటి చట్టం ల్యాండ్ టైటిల్ యాక్ట్ ను రద్దు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఎన్నికల్లో హామీల్లో భాగంగా పట్టాదారు పాస్ బుక్ లపై జగన్ ఫోటో తొలగించి, రైతుల హక్కుల పరిరక్షణలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రాజముద్రను ముద్రించి, నూతన పాస్ బుక్ లు అందజేస్తున్నామన్నారు. పాస్ బుక్ లపై జగన్ ఫోటో ఉండడంతో రైతులు, భూ యజమానులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. ఇపుడా ఇబ్బందులన్నీ తొలగిపోయాయన్నారు. జిల్లాలో 31,368 మంది రైతులకు నూతన పాస్ బుక్ లు అందజేస్తున్నామని మంత్రి సవిత తెలిపారు.

### జగన్ అంటేనే కుంభకోణాలు

జగన్ అయిదేళ్ల అసమర్థ, ప్రచార యావ పాలనలో ప్రజాధనం దుర్వినియోగమైందని మంత్రి సవిత మండిపడ్డారు. పట్టాదారు పాస్ బుక్ లపైనా, సర్వే రాళ్లపై నా తన బొమ్మలు, ప్రభుత్వ కార్యాలయా లపైనా వైసీపీ రంగులు వేసుకుని ప్రజల సొమ్మును ఇష్టారాజ్యంగా దుర్వినియోగం చేసిన ఘనుడు జగన్ అని అన్నారు. జగన్, ఆయన పార్టీ నాయకులు యథేఛగా భూ ఆక్రమణలకు పాల్పడ్డా రన్నారు. జగన్ అంటేనే కుంభకోణాల ని విమర్శించారు. ఇష్టారాజ్యంగా రీ సర్వేలు చేయడం వల్ల రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందుల పాలయ్యా రన్నారు. కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో రాష్ట్రంలో జరుగుతున్న అభివ ృద్ధిని చూసి జగన్ ఓర్వలేకపోతున్నాడన్నారు. రాష్ట్రాభివ ృద్ధిని అడ్డుకోవడానికి జగన్ శతవిధాలా ప్రయత్నిస్తున్నారని, ఆయన, వైసీపీ నాయకులు బెదిరింపులకు దిగుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అభివ ృద్ధే ధ్యేయంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని, జగన్ బెదిరింపుకు భయపడే ప్రసక్తే లేదని మంత్రి సవిత స్పష్టంచేశారు.

### రెవెన్యూ సమస్యలకు తక్షణ పరిష్కారాలు

అంతకుముందు నూతన పాస్ బుక్ ల పంపిణీ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ రెవెన్యూ సమస్యలకు తక్షణ పరిష్కారాలుచూపాలన్నదే తమ కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టంచేశారు. గత ప్రభుత్వ అసమర్థ పాలన, రీ సర్వే తప్పుల తడకగా సాగడం వల్ల భూ సమస్యలపై అర్జీలు ఎక్కువగా వస్తున్నాయన్నారు. దీన్ని ద ృష్టిలో పెట్టుకుని రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ క్లినిక్ ల పేరుతో భూ సమస్యలకు పరిష్కారాలు చూపుతున్నామన్నారు. రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి కావడం వల్ల జిల్లాకు ఎంతో మేలు కలుగుతోందన్నారు. జిల్లాలో భూ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక ద ృష్టి సారించామన్నారు. రెవెన్యూ సమస్యలు పరిష్కారం లో కలెక్టర్ శ్యాం ప్రసాద్, జేసీలు విశేష క ృషి చేస్తున్నారని కొనియాడుతూ, వారితో పాటు కింది స్థాయి సిబ్బంది కూడా చిత్తశుద్ధితో పనిచేయాలని మంత్రి సవిత తెలిపారు. ప్రజలకు మంచి చేయాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, ఇందుకు అధికారులు కూడా సహకరించాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, సగర కార్పొరేషన్ చైర్మన్ వెంకట రమణ, ఇతర ప్రజాప్రతినిధులు, వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు, భారీ సంఖ్యలో రైతులు, స్థానికులు పాల్గొన్నారు.

## ప్రతి వాహనదారుడు వారి కుటుంబాన్ని దృష్టిలో ఉంచుకొని ముందుకెళ్లాలి


### -డి.ఎస్.ఎం వరప్రసాద్



**కదిరి, మేజర్ న్యూస్:** ప్రతి డ్రైవర్ వాహనాన్ని నడిపే సమయంలో వారి కుటుంబసభ్యులను ద ృష్టిలో ఉంచుకొని.. వాహనాన్ని పరిమిత వేగంతో నడిపితే ఎలాంటి ప్రమాదము సంభవించదని.. వారి కుటుంబం కూడా హ్యాపీగా ఉంటుందని కదిరి డి ఎస్ ఎం వరప్రసాద్ అన్నారు. శుక్రవారం స్థానిక ఆర్టీవో కార్యాలయం వద్ద జాతీయ రహదారి భద్రతా మహోత్సవాల సందర్భంగా డ్రైవర్లు వాహన యజమానులు, స్వచ్ఛంద సంస్థల కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్టీవో శ్రీనివాస్ హాజరయ్యారు. డి ఎస్ ఎం వరప్రసాద్ మాట్లాడుతూ ప్రమాదాల నివారణలో భాగంగానే రహదారి భద్రత మహోత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. నాలుగు చక్రాల వాహనదారు సీటు బెల్టుతప్పక పెట్టుకోవాలని సూచించారు. అలాగే ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ వాడాలని పేర్కొ న్నారు. అలాగే వాహన రికార్డులు సైతం తప్పనిసరిగా వారి వద్ద ఉంచుకోవాలని పేర్కొన్నారు. రహదారి ప్రమాదల నివారణకు స్వచం దంగా సేవలు చేయా లనీ అలాగే ప్రతిపల్లె లో ఉన్న వాహన దారులు, పాదచారులు అందరికి రహదారి భద్రత, జాగ్రత్తల మీద అవగాహన కల్పించి చైతన్యం కల్పించాలని కదిరి ఆర్టీవో శ్రీనివాస్ తెలియజేశారు. అందరూ రహదారి సూచనలు పాటిస్తు ప్రమాదములు జరగ కుండా తమ వంతు కర్తవ్యం నిర్వహించి ప్రమాద రహితంగా చేయాలని కోరారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, డ్రైవర్లు పాల్గొన్నారు.

## రైతును రాజు చేయాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు ధ్యేయం

### రేవులపల్లెలో రెవెన్యూ గ్రామ సదస్సులో పుట్టపర్తి ఎమ్మెల్యే సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె



**అమడగూరు, మేజర్ న్యూస్:** ప్రతి రైతు మొహాల్లో ఆనందం కనిపించేలా ప్రభుత్వ అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేయాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి సూచించారు. మండలంలోని చీకరేవుల వాండ్లపల్లిలో రీ సర్వేలో భాగంగా రెవెన్యూశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన రైతులకు నూతన పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ కార్యక్రమానికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డితో కలిసి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడారు. ఆస్తి విషయాల్లో కొన్ని కుటుంబాల మధ్య బంధాలు తగ్గిపోయి కుటుంబానికి పూర్తిగా దూరమైపోతున్నాయని ఎమ్మెల్యే తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి వాటినీ పూర్తిగా అరికట్టే బాధ్యత రెవెన్యూ అధికారులకుమాత్రమే ఉందన్నారు.రాష్ట్రంలోని రెవెన్యూసమస్యలు ఎక్కువగా ఉన్నాయని గుర్తు చేశారు.ఇలాంటి తరుణంలో పుట్టపర్తి నియోజకవర్గంలో ఎక్కడా రెవెన్యూ సమస్యలు లేకుండా చేయాలని అందుకు రెవిన్యూ అధికారులు ఎంతో చిత్తశుద్ధితో పారదర్శకంగారైతులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. రైతును రాజు చేయాలనేసంకల్పంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలన సాగిస్తున్నారని పేర్కొన్నారు. 2026లో రెవెన్యూ సమస్యలకు శాశ్వత పరిష్కారం కావాలని నూతన సంవత్సరంలో అందరికీ మంచి జరగాలని ఆశిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.తేదేవిధంగా త్వరలోనే 22 ఎ లో ఉన్న భూములకు ప్రభుత్వం పరిష్కారం చూపు తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహకార సొసైటీ అధ్యక్షులు గోపాల్ రెడ్డి , టిడిపి మాజీ జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి డిప్యూటీ తాహసిల్దార్ మహేశ్వర్ రెడ్డి రాష్ట్ర అర్బన్ కార్పొరేషన్ ఫైనాన్స్ డైరెక్టర్ భూక్యా కాలే నాయక్ , కొత్తచెరువు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ నంజప్ప ,టిడిపి యువ నాయకులు శ్యాంబాబు టిడిపి నాయకులు వెంకట రెడ్డి, ఎల్ఐసి నర సింహులు ,రాజా రెడ్డి, వలిపి సోమశేఖర్ , కుమార్ రెడ్డి ,నాగేంద్ర రెడ్డి,కూటమి పార్టీల ప్రజాప్రతినిధులు నాయకులు, కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామస్థాయిలో ఆశా వర్కర్లు ఆరోగ్య సేవకులు

**- హరీష్ బాబు**



శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్: రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాలు, మార్గదర్శకత్వంతో ధర్మవరం నియోజకవర్గంలోని పలు గ్రామాలకు ప్రైమరీ హెల్త్ సెంటర్ల పరిధిలో పనిచేయుటకు నియమితులైన ఆశా వర్కర్లకు ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో శుక్రవారం నియామక ఉత్తర్వులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు, బత్తలపల్లి మండలం మాల్యవంతం, ఓబులాపురం, ధర్మవరం రూరల్ మలినేనిపల్లి, ధర్మవరం టౌన్ నేసే పేట లాంటి పలు ప్రైమరీ హెల్త్ సెంటర్లలో ఆశా వర్కర్లుగా ఎంపికైన మహిళలకు ఆయన చేతుల మీదుగా జాయినింగ్ ఆర్డర్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ..... రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రజారోగ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ గ్రామీణ స్థాయిలో ఆరోగ్య సేవలు పటిష్టంగా ఉండాలని కృషి చేస్తున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఆరోగ్య శాఖామంత్రి సత్య కుమార్ యాదవ్ నాయకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రైమరీ హెల్త్ సెంటర్లు, అర్బన్ హెల్త్ సెంటర్లు, విలేజ్ హెల్త్ క్లినిక్స్ బలోపేతం అవుతున్నాయి. గ్రామీణ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు మరింత చేరువ కావాలనే సంకల్పంతో ఆశా వర్కర్ల నియామక ప్రక్రియను వేగవంతం చేసి పూర్తి చేశారన్నారు. గర్భిణీ మహిళల సంరక్షణ, మాతృ శిశు ఆరోగ్యం, టీకాల కార్యక్రమాలు, పోషణ అవగాహన వంటి అంశాల్లో ఆశా వర్కర్ల సేవలు అమూల్యమైనవని అన్నారు.

# రీ సర్వే పూర్తి అయిన గ్రామాల్లో పాస్ పుస్తకాలు పంపిణీ



ధర్మవరంరూరల్, మేజర్ న్యూస్: రైతుసేవలో ప్రభుత్వం పనిచేస్తోందని, సీఎం చంద్రబాబు నాయ డు రైతులకు ఉచితంగా పాసుపుస్తకాలు పంపిణీ చేసి రైతుబాంధవుడిగా నిలిచారని గొట్లూరు సింగల్ విండో చైర్మన్ మేకలరామాంజినేయులు పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని తుమ్మల గ్రామంలో ప్రభుత్వం రీసర్వే ప్రాజెక్టు భూప ట్టాదారు పాసుపుస్తకముల పంపిణీ కార్యక్రమాన్ని రెవిన్యూ అధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తహసీల్దార్ సురేష్ బాబు, సింగల్ విండో చైర్మన్ మేకలరామాంజినేయ లు హాజరై రైతులకు పాసు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్బంగా తహసీల్దార్ మాట్లాడుతూ మండలంలో తుమ్మల, బుడ్డారెడ్డిపల్లి గ్రామా ల్లో 2022-23సంవత్సరంలో రీసర్వే ప్రాజెక్టు కింద పక్కారికార్డుల ప్రకారం భూములన్నీ సర్వే చేయడం జరిగిందని, ఈ రెండుగ్రామాలకు గాను తుమ్మల పంచాయితీకి 737, బుడ్డారెడ్డిపల్లిలో 21 పట్టాదారు పాసు పుస్తకాలు మంజూ రైయ్యాయని తెలిపారు. అనంతరం మేకల రామాం జినేయులు మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు ఇబ్బందులు లేకుం డా పాసు పుస్తకాలు పం పీణీ చేస్తోందన్నారు. సీఎం చం ద్రబాబు రైతులకు తమ అస్తిక సంబ ంధించిన పత్రాలు శాశ్వతంగా ఉండేలా రాజముద్రతో పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేయడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్ర మంలో గొట్లూరు శ్రీనివాసులు, రీసర్వే డీటీ రమణబాబు, మండ లసర్వేయర్ మంజుల, వీఆర్ ఓ ప్రసాద్, గ్రామసర్వేయర్ వాణీ, తుమ్మ ల టీడీపీ నాయకులు నరసిం హరెడ్డి, పోతుల నాగేపల్లి ఆదేప్ప పాల్గొన్నారు.

## ఏపీటీఎఫ్ నూతన
# క్యాలెండర్ ఆవిష్కరణ



తాడిమర్రి మేజర్ న్యూస్ :- మండల కేంద్రంలో మండల విద్య వనరుల కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారులు ఎంఈఓ కృష?మోహన్ , ఎంఈఓ వెంకటేష్ , కునుకుంట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మయ్య హాజరై, క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలోనూ, విద్యా వ్యవస్థ బలోపేతానికి ఏపీటీఎఫ్ చేస్తున్న కృషి అభినందనీయమని కొనియాడారు. ముఖ్య నేతల సమక్షంలో.. ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో ఏపీటీఎఫ్ మండల శాఖ కీలక పాత్ర పోషించింది. మండల అధ్యక్షుడు రామసుబ్బారెడ్డి, ప్రధాన కార్యదర్శి లింగమాచారి, గౌరవాధ్యక్షులు మునిరెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం క్రమశిక్షణతో నిర్వహించబడింది. పాల్గొన్న ఉపాధ్యాయ లోకం: ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో మండలంలోని వివిధ పాఠశాలల నుంచి ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సంఘీభావంగా అందరూ కలిసి క్యాలెండర్‌ను విడుదల చేసి, రాబోయే ఏడాదిలో ఉపాధ్యాయుల ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం చివరలో నాయకులు అందరికీ ధన్యవాదాలు తెలియజేయడంతో జయప్రదంగా ముగిసింది.

## ప్యాదిండిలో
# రైతు శిక్షణ కార్యక్రమం

**సేంద్రియ సాగుతోనే భూసార రక్షణ: ఏడిఏ**

చెన్నై కొత్తపల్లి ( మేజర్ న్యూస్):మండలంలోని ప్యాదిండి గ్రామంలో జిల్లా వనరుల కేంద్రం మరియు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం రైతు శిక్షణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వనరుల కేంద్రం ఏడీఏ శైల కుమారి, వ్యవసాయ శాస్త్రవేత్త రామసుబ్బయ్య, మండల వ్యవసాయ అధికారి మురళీకృష? ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఏడీఏ శైల కుమారి మాట్లాడుతూ.. రైతులు రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి, సేంద్రియ ఎరువుల వైపు మొగ్గు చూపాలని పిలుపునిచ్చారు. తద్వారా భూమి సారవంతం కావడమే కాకుండా నాణ్యమైన దిగుబడులు పొందవచ్చని తెలిపారు. వ్యవసాయ శాస్త్రవేత్త రామసుబ్బయ్య మాట్లాడుతూ.. ప్రతి ఏటా ఒకే రకమైన పంట వేయకుండా పంట మార్పిడి విధానాన్ని పాటించాలని సూచించారు. దీనివల్ల చీడపీడల ఉధృతిని తగ్గించవచ్చని పేర్కొన్నారు. ధర్మవరం ఏడీఏ లక్ష్మా నాయక్, ఏఓ మురళీకృష? మాట్లాడుతూ.. రబీ సీజన్‌లో బోరు బావుల కింద పంటలు సాగు చేసిన రైతులందరూ తప్పనిసరిగా 'ఇ-పంట' నమోదు చేయించుకోవాలని కోరారు. ప్రభుత్వం నుంచి అందే పథకాలకు ఇది ఎంతో కీలకమని వివరించారు.

ఉద్యానశాఖ అధికారి రాంప్రసాద్ మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం అందిస్తున్న వివిధ సబ్సిడీ పథకాలు, ఉద్యాన పంటల సాగులోని మెళకువలను వివరించారు. మండల కన్వీనర్ ముత్యాల రెడ్డి మాట్లాడుతూ.. రైతులు పండించిన ప్రతి పంటకు ప్రభుత్వం మద్దతు ధర కల్పించి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం ఎంపీఈఓ రామ్మోహన్ రెడ్డి, పశుసంవర్ధక సహాయకులు సౌజన్య, వీఏఏ చందన, గ్రామ ప్రజా ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.




## జాతీయ రహదారి నియమాలను పాటిస్తే ప్రమాదాలు ఉండవు..

**- జనవరి 1 నుండి 31వ తేదీ వరకు వారోత్సవాలు**
**- ఆర్టీసీ బస్సులలో ప్రయాణం సురక్షితం**
**- మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రాణి.**



శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్:జాతీయ రహదారి నియమాలను పాటిస్తే ఎటువంటి ప్రమాదాలు జరగబోని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రాణి తెలిపారు. ఈ సందర్భంగా వారు ధర్మవరం ఆర్టీసీ డిపో కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. అనంతరం ఆర్టిసి డ్రైవర్లకు గ్యారేజీ కార్మికులకు జాతీయ భద్రత వారోత్సవాల సందర్భంగా వారి భద్రత గూర్చి తగు సూచనలు ఇచ్చారు. అనంతరం డ్రైవర్ల అనుమానాలను వారు నిర్వృత్తి చేశారు. విధులు పట్ల బాధ్యత తో కూడిన పనులు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్ సత్యనారాయణ, ట్రాఫిక్ ఎస్టిఐ రమణమ్మ, గ్యారేజ్ అసిస్టెంట్ మెకానికల్ ఫోర్ మెన్ సికిందర్, ఆర్టీసీ డ్రైవర్లు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మరణించిన వ్యక్తికి సురక్ష బీమా పథకం వర్తింపు



రొద్దం, మేజర్ న్యూస్ : మండలంలోని రెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఆర్ తిమ్మారెడ్డి ఇటీవలే బెంగళూరులో రోడ్డు ప్రమాదంలో మరణించాడు. అతని భార్య వరలక్ష్మికి ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకం ద్వారా రూ.నాలుగు లక్షల రూపాయల చెక్కును కెనరా బ్యాంక్ మేనేజర్ గంగాధర్ ఆధ్వర్యంలో ఆమెకు అందజేశారు. సిఎఫ్ఎల్ కౌన్సిలర్ మోహన్ కుమార్ గతంలో నిర్వహించిన ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమంలో ఆర్ తిమ్మారెడ్డి పేరు నమోదు చేసుకున్నారు. ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకం వర్తించిందని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ బీమా పథకంలో పేరు నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెనరా బ్యాంక్ సిబ్బంది ఆదెప్ప, సురేష్, జనరల్ ఆఫీసర్ సన్నీ, వినయ్, ఇమ్రాన్, నాగవేణి, సి ఎఫ్ ఎల్ కౌన్సిలర్ మోహన్ కుమార్, రమేష్, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్లో మెనూని పరిశీలించిన ఎంపీడీవో ఎంఈఓ..



రామగిరి మేజర్ న్యూస్ మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో శుక్రవారం విద్యా ర్థులకు అందుతున్న మెనూని ఎంపీడీవో గంగావతి, ఎంఈఓ 2 శ్రీనివాసులు పరిశీలించారు. అలాగే పదో తరగతి 100 డేస్ యాక్షన్ ప్లాన్, ఫలితాలు పైన కూడా ఆరా తీశారు . విద్యార్థులకు మెనూతో కూడిన భోజనాన్ని అందించాలని మెనూను తప్పక పాటించాలని సూచించారు. ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ సర్వేశ్వరి పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని వృద్ధురాలు మృతి

**- వన్ టౌన్ సీఐ నాగేంద్రప్రసాద్**



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని ఎర్రగుంట వద్ద ఈ నెల రెండవ తేదీ అర్ధరాత్రి సమయంలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందర ఎన్ఎస్ గేట్ రోడ్డు వైపు వెళ్లి రహదారిపై 70 నుండి 75 సంవత్సరాలు వైశ్య గలిగిన వృద్ధురాలు గుర్తు తెలియని వాహనం ఢీకొని మృతి చెందింది. శరీరమంతా నుజ్జు నుజ్జు కావడంతో, వీఆర్వో ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ నాగేంద్రప్రసాద్ తెలిపారు. మృతిచెందిన వృద్ధురాలు వివరాలను ఎవరికైనా తెలిసే సెల్ నెంబర్ 9440 796831కు గాని 7981045464కు గాని సమాచారాన్ని అందించాలని వారు తెలిపారు.

## బ్రెయిన్ టీబీతో బాధపడుతున్న యువతికి ఆర్థిక సహాయం



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణములోని కేశవ నగర్ కు చెందిన టి జీవిత డిగ్రీ చదువుతూ, బ్రెయిన్ టీబీ రావడంతో ఆర్థిక సహాయం లేక ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటుంది. ఈ సమాచారాన్ని మదీనా మసీదు కమిటీ ముత్తు వల్లి నాగూర్ హుస్సేన్, కార్యదర్శి అల్తాఫ్ లు తెలుసుకొని తమ వంతుగా ఆ యువతీకి 12వేల రూపాయలను ఆర్థిక సహాయాన్ని అందించారు. తదుపరి కుటుంబ సభ్యులు దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మదీనా మసీదు కమిటీ సలీం భాష, ముస్కిన్, రెహమాన్, నూర్, మహమ్మద్ అనాస్ తదితరులు పాల్గొన్నారు.

# కదిరి పోలీసులు భళా..

గంజాయిని విక్రయిస్తున్న నలుగురు యువకులు అరెస్ట్

గంజాయి బ్యాచ్‌కు స్పెషల్ ట్రీట్‌మెంట్ ఇచ్చిన పోలీసులు

నిందితుల వద్ద నుంచి గంజాయిని స్వాధీనం చేసుకొన్న పోలీసులు

మరో 10 మందిపై కేసు నమోదు

విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించిన డీఎస్పీ శివనారాయణ స్వామి



**కదిరి, మేజర్‌న్యూస్ :** కదిరిడీఎస్పీ శివనారాయణస్వామి ఆధ్వర్యంలో కదిరి పోలీసులు ఇటీవల అసాంఘిక కార్యక్రమాలపై ఉక్కుపాదం మోపడం జరుగుతోంది.పట్టణ సిఐ డివి నారాయణరెడ్డి, పట్టణ పోలీసులు చర్యలతో పట్టణవాసుల్లో సైతం హర్షం వ్యక్తమువుతోంది. కదిరి పట్టణంలో గంజాయి అక్రమ రవాణా, విక్రయంపై ప్రత్యేక చర్యలు చేపట్టారు. శుక్రవారం ఉదయం పట్టణంలోని కోనేరు సమీపంలోని ఎటిగడ్డ వద్దనున్న సమాధుల వద్ద నలుగురు వ్యక్తులు పోలీసులు అదుపులోకి తీసుకోవడం జరిగింది. పోలీసులకు వచ్చిన కచ్చితమైన సమాచారంతో కదిరి పట్టణ సిఐ డివి నారాయణరెడ్డి,



కదిరి డీఎస్పీ శివనారాయణస్వామి ఆదేశాల మేరకు నిర్వహించిన తనిఖీల్లో నలుగురు గంజాయి విక్రేతలు పట్టుబడ్డారు. పట్టుబడిన నలుగురికి పోలీసులు స్పెషల్ ట్రీట్‌మెంట్ ఇవ్వడంతో పాటు పట్టణంలోని ప్రధాన కూడళ్లలో నడిపించుకొంటూ వెళ్లడం జరిగింది. అనంతరం డీఎస్పీ శివనారాయణస్వామి వివరాలు వెల్లడించారు. పట్టణంలోని నల్లగుట్ట వీధికి చెందిన భూక్యా ఆంజినేయులు నాయక్, జదలయ్య మఠంకు చెందిన దేవరకొండ పవన్‌కుమార్, సాకే సూరిలు వద్ద నుంచి 1.200కిలోల గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగిందనిడీఎస్పీ తెలిపారు. అలాగే మరో వ్యక్తిచాకలి ఆదినారాయణలు అక్కడే గంజాయిని సేవిస్తుండగా పట్టుబడడం జరిగిందని, ఇతడిపై సైతం చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. పట్టుబడిన నిందితులు గంజాయిని అక్రమంగా కొనుగులు, రవాణాచేయడం,అమ్మడం చేసినట్లు ఒప్పుకోవడం జరిగిందన్నారు. నిందితులు ముగ్గరు గంజాయిని అనంతపురం నుంచి తీసుకొచ్చి ఇక్కడ యువకులకు అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు తెలిపారు. పైముగ్గరు నిందితులు ఇచ్చిన వివరాల మేరకు మరో 10మందిపై కేసు నమోదు చేయడం జరిగిందని డీఎస్పీ వెల్లడించారు. ఈ సందర్భంగానే సిఐతో పాటు పట్టణ ఎస్ఐ, పోలీసులను డీఎస్పీ అభినందించారు. ఈ సమావేశంలో పట్టణ సిఐ డివి నారాయణరెడ్డి, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత మాతోత్సవాలను ప్రారంభించిన జిల్లా ప్రజారవాణా అధికారి

**కదిరి, మేజర్ న్యూస్ :** రోడ్డు నియమాలు పాటించాలని, బస్సును రోడ్డుకు ఎడమ వైపు నిలపాలని, ప్రయాణికులకు క్షేమకరమైన ప్రయాణం అందించాలని శ్రీ సత్యసాయి జిల్లా ప్రజారవాణా అధికారి మధుసూదన్ తెలిపారు. శు క్రవారం కదిరి డిపోకు విచ్చేసి, రోడ్డు భద్రతా మాసోత్సవములను ప్రారంభించి, ఉద్యోగులతో, డ్రైవర్లతో తలుపు సమావేశం ఏర్పాటు చేసి, ఉద్యోగులకు రోడ్డు భద్రతపైన అవగాహన కలిగిం చారు. ఈ కార్యక్రమం నకు ముఖ్య అతిథిగా కదిరి టౌన్ అర్బన్ ఇన్-స్పెక్టర్ నారాయణ రెడ్డి హాజరై కదిరి పట్టణంలో ఆర్టీసీ బస్సులు ఎక్కడ ఆపాలి, రోడ్డు భద్రత పై తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. రోడ్డు ప్రమాదముల వల్ల కుటుంబాలు చిద్రము అవుతాయని, కావున ప్రతి ఒక్కరూ రోడ్డు నియమాలు పాటించి, భవిష్యత్తు బంగారు మయంచేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజరు డి.రామ క ృష్ణ, ట్రాఫిక్ ఇన్-చార్జి పెద్దన్న, సూపర్వైజర్లు, అసోషియేషన్ నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఐచర్ బొలెరో వాహనాలు ఢీ..

# ఇద్దరు డ్రైవర్లు మృతి..

మడకశిర మండలంలో ఘోర రోడ్డు ప్రమాదం

రెండు వాహనాలా డ్రైవర్లు మృతి



**మడకశిర రూరల్ న్యూస్:** సత్యసాయి జిల్లా మడకశిర మండలం అగ్రంపల్లి వద్ద శుక్రవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది ఈ ప్రమాదంలో ఐచర్ వాహనం డ్రైవర్ బొలెరో వాహన డ్రైవర్ లు ఇరువురు ప్రాణాలను కోల్పోయారు.స్థానికుల వివరాల మేరకు శు క్రవారం తెల్లవారుజామున పూనే నుండి పెనుగొండ వైపు వెళ్తున్న ఐచర్ వాహనం ఎదురుగా వస్తున్న బొలెరో వాహనం లు రెండు ఢీకొనడంతో ఘోర ప్రమాదం చోటుచేసుకుందని తెలియజేశారు సమాచారం తెలుసుకున్న మడకశిర పట్టణ పోలీస్ లు వెంటనే ఘటన స్థలానికి చేరుకుని రాకపోకలకు ఎలాంటి అంతరాయం జరగకుండా చర్యలు చేపట్టి మ ృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం మడకశిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.





# ఎంపీ, ఎమ్మెల్యేలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన అధికారులు





**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురం ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ, అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకట ప్రసాద్ లను గురువారం వారి వారి నివాసాలలో అనంతపురం ఎంపీడీవో పి ,దివాకర్ ఆధ్వర్యంలో డిప్యూటీ ఎంపీడీవోలు, పంచాయతీ అభివ ృద్ధి అధికారులు కలిసి... వారికి జ్ఞాపికలు, పండ్లను అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన సంవత్సరంలో గ్రామపంచాయతీలను అభివ ృద్ధి పథంలో నడిపించి.. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఎంపీ, ఎమ్మెల్యేలు మండల అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో పి వెంకట నాయుడు, శ్రీధర్, పంచాయతీ అభివ ృద్ధి అధికారులు యూ. హిదయతుల్లా, సర్దార్ వలి, నరేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ



**కదిరి టౌన్, మేజర్ న్యూస్:** గత 25 సంవత్సరాల నుంచి ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న స్థానిక మదనపల్లి రోడ్డులో ఉన్న "అల్ ఖైర్ వెలేఫేర్ ట్రస్ట్ " ఆధ్వర్యాన శుక్రవారం అక్కామసీదు వద్ద 100 మంది పేదలకు నిత్యావసర వస్తు వులు (రేషన్ కిట్) ఇవ్వడం జరిగింది. ట్రస్టు అధ్యక్షులు హాజీ అన్సర్ బాషా అధ్యక్ష తన నిర్వహించిన ఈ కార్యక్రమానికి హాజీ అత్తార్ మహబూబ్ బాషా, మండీ నజీర్,అబ్దుల్ రబ్, మన్సూ ర్, షబ్బీర్, మస్తాన్, అయ్యూబ్ తదితరులు హాజరయ్యారు. హాజీ అత్తార్ మహబూబ్ బాషా మాట్లాడుతూ హాజీ అన్సర్ ఖాన్ మదన పల్లె రోడ్డున "అల్ ఖైర్ వెలేఫేర్ ట్రస్ట్" స్థాపించి కదిరి పేద ప్రజల కోసం ఉచిత సామూహిక వివాహాలు, ఉచిత వడుగుల కార్యక్రమాలు, రేషన్ కిట్లు పంపిణీ, విద్యార్థులకు బ్యాగులు పంపిణీ తదితర సేవా కార్యక్రమాలు చేస్తున్నారని,అందులో భాగంగానే వందమంది పేద కుటుంబాలకు నిత్యావసర వస్తువులు అనగా బియ్యం, ఆటా, చక్కెర, వంట నూనె, సేమియాలు, కంది బ్యాళ్లు, కొబ్బరి తదితర వస్తువులు అందజేయడం జరిగిందని తెలిపారు.

## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం

### కదిరి తాలూకా యూనిట్ అధ్యక్షులుగా రాయసం హరిప్రసాద్



**కదిరి, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో నిన్న జరిగిన ఎన్నికల్లో కదిరి తాలూకా యూనిట్ అధ్యక్షులుగా రాయసం హరిప్రసాద్, తాలూకా కార్యదర్శి గా డి. సుధాకర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అలాగే కదిరి తాలూకా యూనిట్ గౌరవాధ్యక్షులు జి.ఫక ృద్దీన్, ఖాళీ అయిన వైస్ ప్రెసిడెంట్ స్థానంలో డా.లక్షిరాం ను, జాయింట్ సెక్రటరీ స్థానంలో డి.మంజులని నియమించారు. ఈ సందర్భంగా కదిరి తాలూకా యూనిట్ అధ్యక్షుడు రాయసం హరిప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షుడు కె.ఆర్.సూర్య నారాయణ నాయకత్వంలో అలాగే సత్య సాయి జిల్లా అధ్యక్షులు భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో కదిరి తాలూకా యూనిట్ అధ్యక్షులుగా పనిచేయుటకు గర్వపడుతున్నానని తెలిపారు. ఉద్యోగులకు ఎల్లవే ళలా అందుబాటులో ఉండి, సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో క ృషి చేస్తానని తెలిపారు.

## పదో తరగతి విద్యార్థులు నూరు శాతం

# ఉత్తీర్ణత సాధించాలి

-స్వచ్ఛభారత్ కార్పొరేషన్ డైరెక్టర్ పర్వీన్‌బాను



**నంబులపూలకుంట, మేజర్ న్యూస్:** మండల మండల కేంద్రంలోని స్థానిక కస్తూర్బా గురుకుల పాఠశాలను శు క్రవారం స్వఛ్ఛ ఆంధ్ర డైరెక్టర్ పర్వీన్ భాను పాఠశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ పాఠశాలను విద్యను అభ్యసించే విద్యా ర్థినిలు చాలా నిరు పేదలని, దూర ప్రాంతాల నుండి వచ్చిన విద్యార్థులకు నాణ్యమైన విద్యను బోధించాలని తెలిపారు. 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి ప్రథమ స్థానంలో నిలుపుటకు ఉపాధ్యాయుల క ృషి చేయాలన్నారు. అనంతరం కస్తూర్బా విద్యార్థులను మెరుగైన సౌకర్యాలు గురించి ఆరాతీశారు. విద్యతోపాటు తో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పార్థసారథి, ప్రిన్సిపాల్ రిహానా, ఉపాధ్యాయురాలు తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు యూరియా పంపిణీ

**అమడగూరు, మేజర్ న్యూస్:** మండలంలోని గుండువారిపల్లి గ్రామ రైతులకు శుక్రవారం మండల వ్యవసాయ అధికారి వెంకటరమణాచారి యూరియా పంపిణీ చేశారు. ప్రతి రైతుకు 40 కేజీలు బ్యాగులు రెండు చొప్పున పంపిణీ చేయడం జరిగింది. ఒక యూరియా బ్యాగు ధర 267 రూపాయలు చొప్పున రెండు బ్యాగులకు 534 రూపాయలు రైతు దగ్గర కట్టిం చుకుని పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# సూర్య క్యాలెండర్లను ఆవిష్కరించిన ప్రజా ప్రతినిధులు, అధికారులు







**కళ్యాణదుర్గం మేజర్ న్యూస్** నేటి దినపత్రిక సూర్య నూతన సంవత్సరపు క్యాలెండర్లను శుక్రవారం కళ్యాణదుర్గం పట్టణంలోని పలువురు తాజా మాజీ ప్రజా ప్రతినిధులు డివిజనల్ స్థాయి అధికారులు ఆవిష్కరించారు. పట్టణంలోని ప్రజావేదికలో అలిమినేని సురేంద్రబాబు నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్ ఆవిష్కరించగా,మాజీ ఎంపీ వైఎస్ఆర్సిపి కళ్యాణదుర్గం నియోజకవర్గ సమన్వయకర్త తలారి రంగయ్య, కళ్యాణదుర్గం డిఎస్పి రవిబాబులు సూర్యదినపత్రిక క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అనేక ప్రజా సమస్యలను నిర్భయంగా రాస్తూ వాటిని అధికారులు ప్రజాప్రతినిదుల ద ృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి క ృషి చేస్తున్న నేటి దినపత్రిక సూర్యకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం సూర్య ఇంచార్జ్ సుధామోహన్ సూర్యదినపత్రిక విలేకరులు విలేకరులు టి.రాజు (కుందుర్పి) రంగస్వామి ( కళ్యాణదుర్గం టౌన్) జయరాములు (కళ్యాణదుర్గం రూరల్) నిరంజన్ (కంబదూరు) ప్రసాద్ (బ్రహ్మసముద్రం) మంజునాథ (శె ట్టి రు) తథితరులు పాల్గొన్నారు.

జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

## రోగుల బాధలు పట్టని
# ఆసుపత్రి యంత్రాంగం




**అత్యవసర వైద్య విభాగంలో రోగులకు అవస్థలు**
**రోగులకు అందించిన బెడ్లకు బదులు అనస్తీసియా విభాగం వారికి రూములు ఏర్పాటు చేసుకున్న వైనం**
**అత్యవసర వైద్య విభాగంలో అందుబాటులో లేని బెడ్లు**
**రోజుల వారీగా ఇబ్బందులు**

అనంతపురం, మేజర్ న్యూస్, ఉమ్మడి అనంతపురం జిల్లాకు ఏకైక ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి అందుబాటులో ఉంది. ఏకంగా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చెందిన ఇటీవల బాధ్యతలతో తొలగిపోయిన ఉన్నతాధికారి తీసుకున్న దౌరాగ్యమైన నిర?యంతో అత్యవసర వైద్య విభాగంలో బెడ్లు లేక రోగులు తీవ్ర అవస్థలు పడే పరిస్థితి నెలకొంది. రోగుల బాధలు ఏమాత్రం పట్టని సదరు ఉన్నతాధికారి తన స్వార్థంతో ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడిన వైనం సర్వత్ర విమర్శలకు తావిస్తోంది.

### 40 బెడ్ లను కాస్త ఎనిమిదికి మార్చారు

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఆసుపత్రి సూపరింటెండెంట్ గా డాక్టర్ ఆత్మారాం ఎంతో అత్యవసర వైద్య విభాగానికి పెద్ద ఎత్తున రోగులు వస్తుంటారని ఉద్దేశంతో ఆయన తన ప్రత్యేక చొరవతో 40 బెడ్లను ఏర్పాటు చేసేందుకు సంబంధిత ఇంజనీరింగ్ విభాగం వారితో మాట్లాడి 8 లక్షల వ్యయంతో నూతనంగా క్యాజువాలిటీని ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టారు. అనివార్య కారణాలవల్ల ఆయన పదవీ బాధ్యతలను తప్పుకున్న నేపథ్యంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సూపరింటెండెంట్ తన స్వార్థ ప్రయోజనాలతో ఎనిమిది బెడ్లకు వాటిని కుదించారు. దీంతో కనీసం బెడ్లు కూడా పట్టని పరిస్థితి నెలకొంది. దీనిపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్న ఏమాత్రం వారు పట్టించుకోకుండా తమ స్వార్థంతో మొత్తం వ్యవహారాన్ని అత్యంత దౌరాగ్యంగా చేశారు. దీనికి సంబంధించి ఎనిమిది లక్షల వ్యయంతో అనస్తీసి హక్కు సంబంధించిన వైద్య విద్యార్థులకు క్యాబిన్లను ఏర్పాటు చేసి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని తీవ్ర ఆరోపణలు వెలువెత్తుతున్నాయి.

### విమర్శలతో ప్రారంభానికి నోచుకోని వైనం

ప్రభుత్వ సర్వజన ఆసు పత్రి ప్రాంగణంలో ఇట ీవల ఏర్పాటు చేసిన కొత్త క్యాజువాలిటీలో ఎనిమిది లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన వైనంలో అనేక తప్పులు ఉన్నాయనే విమ ర్శలు వస్తున్న నేపథ్య ంలో ప్రారంభం కూడా చేయకుండా నిలిపివేశారు. దీంతో ప్రస్తుతం పాత క్యాజువాలిటీలో అనేక ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొంది. అత్యవసర వైద్య విభాగంలో కనీస



వసతులు లేకపోవడంతో అనేకమంది ఎంతో రకాలుగా ఇబ్బందులు పడుతున్న ఇక్కడి అధికారులకు మాత్రం ఏమాత్రం వారి బాధలు పట్టడం లేదని విమర్శిస్తున్నారు. వీరికి ప్రజా ప్రతినిధులు కూడా తోడవడంతో పరిస్థితి మరింతగా దిగజారిపోయిందంటూ విమర్శిస్తున్నారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాల్సిన తరుణంలో తమ స్వార్ధ ప్రయోజనాలతో బ్రష్టు పట్టించారని విమర్శిస్తున్నారు.

### బెడ్లు లేవని కొత్త నాటకం...

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ప్రాంగణంలో నిర్మించిన భవనానికి సంబంధించి రోగుల కోసం ఏర్పాటు చేయాల్సిన బెడ్లను కొనుగోలు చేసేందుకు కనీసం డబ్బు కూడా లేదని దాతలు కరుణిస్తారేమో అని అడుక్కునే పరిస్థితి నెలకొంది. ఇటీవల ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ప్రాంగణంలో అధికార యంత్రాంగానికి కూర్చునేందుకు ప్రత్యేకమైన చేర్లు లేకపోవడంతో నగరానికి చెందిన ఓ ప్రముఖ వ్యక్తితో చేర్లను అడుక్కున్నారని దాతల సహకారమే వీరికి శ్రీరామరక్షగా మారిందంటూ ఆసుపత్రికి వస్తున్న నిధులు ఏమయ్యాయో తెలియని పరిస్థితి నెలకొంది అనే విమర్శలు వినిపిస్తున్నాయి.

## ప్రజా సానుకూల అవగాహన
# పెరిగేందుకు కృషి చేయాలి

**జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్**



పుట్టపర్తి. మేజర్ న్యూస్:- ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను జిల్లాలో సంబంధిత భూ యజమానులకు అందజేసే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

సిఎస్ కానారేన్స్ హాల్ నుంచి శుక్రవారం సాయంత్రం పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ, ప్రజా సానుకూల అవగాహన, రైల్వే లెవెల్ క్రాసింగ్స్ లపై జిల్లా కలెక్టర్లతో వీడియో కానారేన్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 9 వరకు జిల్లాలోని డివిజన్, మండల స్థాయి రెవిన్యూ అధికారులు ప్రజా ప్రతినిధులను సమన్వయం చేసుకొని ప్రభుత్వం నుంచి క్యూఆర్ కోడ్ తో వచ్చిన రాజముద్ర తో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను అందించాలన్నారు. రెవిన్యూ శాఖ ద్వారా ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం క ృత నిశ్చయంతో ఉందని, ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ఈ కార్యక్రమం విజయవంతానికి ప్రతి ఒక్కరు క ృషి చేయాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న మంచి కార్యక్రమాలపై ప్రజా సానుకూల అవగాహనను పెంచాలన్నారు సంక్షేమ కార్యక్రమాల అమలు, వివిధ శాఖల ద్వారా అమలు చేస్తున్న సేవలపై ప్రజలలో అవగాహన కల్పించి సానుకూల ద ృక్పథం పెరిగేందుకు క ృషి చేయాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ ద్వారా అమలు చేస్తున్న కార్యక్రమాలు, వైద్య సేవలు పటిష్టంగా అమలు చేసి, ప్రజలలో సంత ృప్త స్థాయి పెరిగేలా బాధ్యతగా క ృషి చేయాలన్నారు. ఆసుపత్రులలో వైద్యుల హాజరు శాతం, ఆసుపత్రి లోపల వెలుపల మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణ ఉండేలా క ృషి చేయాలన్నారు. దేవాలయాలలో దర్శనాలు, క్యూలైన్లు, ప్రసాదాలు నాణ్యతలో ప్రజల సంత ృప్తి స్థాయి అందుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. వీసీ ద్వారా సమీక్షించిన అంశాలలో లక్ష్యాల మేరకు ఆయా శాఖల ద్వారా ప్రగతి సాధనకు క ృషి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.

# నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్ ఆవిష్కరణ



పరిగి మేజర్ న్యూస్:నేటి దినపత్రిక సూర్య 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను శుక్రవారం మండల కేంద్రంలో పోలీసు కార్యాలయంలో ఎస్ఐ రంగడు యాదవ్ ఆవిష్కరించారు. ఎస్ఐ రంగడు యాదవ్ మాట్లాడుతూ పత్రిక రంగంలో నేటి దినపత్రిక సూర్య.. తనదైన శైలిలో వార్తలను ప్రచురిస్తూ.. అటు ప్రభుత్వాలకు, అధికారులకు, ప్రజలకు వారిదిగా పనిచేస్తూ విశేష సేవలు అందిస్తోందని కొనియాడారు. భవిష్యత్తులో సూర్య దినపత్రిక.. మరింత దినదిన అభివ ృద్ధి చెందాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సూర్య దినపత్రిక రిపోర్టర్ నవీన్ సురేష్ నాగార్జున పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# టిడిపి నాయకులను పరామర్శించిన జేసి

తాడిపత్రి, మేజర్ న్యూస్:ఎల్లనూరు మండల కేంద్రంలో నూతన సంవత్సర వేడుకల్లో టిడిపి,వైఎస్ఆర్సిపి వర్గీయులు మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. అనంతపురం ప్రభుత్వాసుపత్రిలో గాయపడిన టిడిపి నాయకులు చికిత్స పొందుతున్నారు. ఈ మేరకు మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి శుక్రవారం గాయపడిన టిడిపి నాయకులను పరామర్శించారు.ధైర్యంగా ఉండాలని, అండగా ఉండాలని భరోసా కల్పించారు.అనంతరం మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రచారానికి చెక్.. ప్రభుత్వ ముద్రతోనే పాస్‌పుస్తకాలు



తాడిమర్రి మేజర్ న్యూస్ :- మండలంలో రైతులకు పట్టాదారు పాస్‌పుస్తకాలను ప్రభుత్వ ముద్రతో పంపిణీ చేయడానికి రెవెన్యూ శాఖ ఏర్పాట్లు పూర్తి చేసింది. గత ప్రభుత్వం ప్రచార యావతో పాస్‌పుస్తకాలపై రాజకీయ చిత్రపటాలు ముద్రించి రైతుల్లో భయాందోళనలు కలిగించిందని రైతులు ఆరోపిస్తున్న నేపథ్యంలో, కూటమి ప్రభుత్వం పూర్తిగా ప్రభుత్వ ముద్రతో పాస్‌పుస్తకాలను పంపిణీ చేయనుంది. ఐదు దశాబ్దాల క్రితమే రైతులకు పాస్‌పుస్తకాలు అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం చర్యలు చేపట్టింది. తాజాగా 'ఫ్రీ సర్వే' పేరుతో రైతుల భూములను సక్రమంగా సర్వే చేసి, ఖచ్చితమైన కొలతలతో పట్టాదారు పాస్‌పుస్తకాలు అందించేందుకు రెవెన్యూ శాఖ ముందడుగు వేసింది. మండలంలో రీ-సర్వే పరిస్థితి మండలంలో మొత్తం 11 గ్రామ పంచాయతీలు ఉండగా, ఇప్పటివరకు 7 పంచాయతీల్లో రీ-సర్వే పూర్తిగా పూర్తయ్యింది. ప్రస్తుతం పెద్దకోట్ల, ఎం. అగ్రహారం గ్రామాల్లో రీ-సర్వే కొనసాగుతోంది. అయితే దాడితోట, చిల్లవారిపల్లి గ్రామాల్లో రీ-సర్వే ఇంకా పెండింగ్‌లో ఉంది. ఈ గ్రామాల్లో కూడా త్వరితగతిన రీ-సర్వే పూర్తిచేసి పాస్‌పుస్తకాలు అందించాలని రైతులు కోరుతున్నారు. పాస్‌పుస్తకాలు పంపిణీకి సిద్ధం రీ-సర్వే పూర్తైన గ్రామాల్లో మోదుగులకుంట గ్రామానికి సంబంధించి 119 పాస్‌పుస్తకాలు, కొండమనాయణపాలెం గ్రామానికి చెందిన 146 పాస్‌పుస్తకాలు రెవెన్యూ రికార్డుల ప్రకారం సిద్ధంగా ఉన్నాయి. ప్రస్తుతం ఈ కోటాలో రెండు పంచాయతీలకు మాత్రమే పాస్‌పుస్తకాలు అందుబాటులోకి వచ్చాయని అధికారులు తెలిపారు. గ్రామసభల ద్వారా పంపిణీ నేటి నుంచి మోదుగులకుంట గ్రామంలో, అలాగే ఈ నెల 3వ మరియు 6వ తేదీల్లో కొండమ నాయన పాల్లెం గ్రామంలో గ్రామసభలు నిర్వహించి రైతులకు పట్టాదారు పాస్‌పుస్తకాలు అందజేయనున్నట్లు రెవెన్యూ అధికారులు వెల్లడించారు. ఎలాంటి తప్పిదాలు జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని తాడిమర్రి తహసీల్దార్ భాస్కర్ రెడ్డి తెలిపారు. ఈ గ్రామసభలకు రైతులు, రెవెన్యూ అధికారులు, ప్రజాప్రతినిధులు అందరూ తప్పనిసరిగా హాజరై సహకరించాలని ఆయన కోరారు.

## జామియా మసీదు నూతన కమిటీ ఏర్పాటు



తాడిమర్రి మేజర్ న్యూస్ :- జామియా మసీదు నూతన కమిటీని శుక్రవారం ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ కమిటీ ఎన్నికల ప్రక్రియ ఖాజీ అల్లబకష్, డాక్టర్ బుర్హానుద్దీన్ అధ్యక్షతన శాంతియుత వాతావరణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో జామియా మసీదు నూతన ముత్తవల్లిగా దిమ్మగుడి రఫిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే సెక్రెటరీగా నజురుల్లను నియమించారు. నాయి సెక్రటరీగా ముస్కిన్, ట్రెజరర్‌గా చందు ఎంపిక చేశారు. అదేవిధంగా పలువురు కమిటీ సభ్యులను కూడా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఖాజీ అల్లబకష్ మాట్లాడుతూ, జామియా మసీదు అభివ ృద్ధి, మతపరమైన కార్యక్రమాల నిర్వహణ, సామాజిక సేవా కార్యక్రమాలలో నూతన కమిటీ కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. డాక్టర్ బుర్హానుద్దీన్ మాట్లాడుతూ, మసీదు నిర్వహణలో పారదర్శకత, ఐక్యత, సేవాభావంతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మత పెద్దలు, ప్రముఖులు నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు. నూతన కమిటీ సభ్యులు మసీదు అభివ ృద్ధికి అంకితభావంతో పనిచేస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మత పెద్దలు, స్థానికులు, మసీదు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## అధికారులకు శుభాకాంక్షలు తెలిపిన ఎస్ జె ఆర్ కన్స్ట్రక్షన్ అధినేత



రాప్తాడు మేజర్ న్యూస్ :మండల కేంద్రానికి చెందిన ఎస్ జె ఆర్ కన్స్ట్రక్షన్ అధినేత టిడిపి నాయకులు సాకే జయరాముడు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని స్థానిక సీఐ శ్రీహర్షకు , కెనరా బ్యాంకు మేనేజర్ కు శుక్రవారం పుష్పగుచ్చాలు మిఠాయిలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని తెదేపా నాయకులకు , ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రజలందరూ ఆరోగ్యంగా, సుఖ సంతోషాలతో ఉండాలని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సాకే నారాయణస్వామి , శ్రీ వర్ధన్ , శేఖర్ తదితరులు పాల్గొన్నారు

## అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎంపీడీవో



రామగిరి మేజర్ న్యూస్ మండల కేంద్రంలో బిజిఎంఎల్ కాలనీ అంగ న్వాడి సెంటర్ ని శుక్రవారంఎంపీడీవో గంగావతి తనిఖీ నిర్వహించారు. పలు రికార్డులను, పౌష్టికాహారం, విద్యార్థుల హాజరు శాతం ,గర్భవతులకి సంబం ధించిన పలు వివరాలను అడిగి తెలుసు కున్నారు . గర్భవతులకు పౌష్టికమైన ఆహారాన్ని అందించాలని, పిల్లలకు మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలని ఎంపీడీవో గంగావతి అంగన్వాడి సిబ్బందికి సూచించారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



గోరంట్ల, మేజర్ న్యూస్ : రైతులను అన్ని విధలుగా ఆదుకోవడమే కూటమి ప్రభుత్వం ధ్యేయం అని కూటమి నాయకుడు తెలిపారు. మండల పరిధిలోని వానవోలులో మండల కన్వినర్ బాలక ృష? చౌదరి అధ్యక్షులుగా గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఇటీవల రీ సర్వే పూర్తి చేసుకొన్నా గ్రామాలలో రైతులకు నూతన పట్టా దారు పాస్ పుస్తకాలను రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు సంక్షేమం కొరకు కూటమి ప్రభుత్వం క ృషి చేస్తావుందని ఇటీవల ప్రభుత్వం వ్యవసాయం సాయం క్రింద రైతుల ఖాతలో నగదు జమ చేయడం జరిగిందనారు. ఈ కార్యక్రమంలో వి ఆర్ ఓ అశోక్, తెదేపా నాయకులు సుబ్బారెడ్డి, భాస్కర్ రెడ్డి, పాయల రమణ, రంగప్ప, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ మోడల్ స్కూల్‌లో అవగాహన సదస్సు



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : ధర్మవరం పట్టణంలోని ఏపీ మోడల్ స్కూల్ నందు పిల్లలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఏఎన్ టి ఎఫ్ఎస్ఐ ఆధ్వర్యంలో ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ చంద్రమణి మాట్లాడుతూ పిల్లలకు డ్రగ్స్ వంటి లేడీస్ విషయంలో ట్యాపింగ్ చేయడం వంటి అంశాలను, అమూల్యమైన సలహాలు సందేశాలు తెలిపి పిల్లలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏపీ మోడల్ స్కూల్ హెడ్మాస్టర్ పద్మశ్రీ, పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థినీలు పాల్గొన్నారు.

## శ్రీ వరసిద్ధి వినాయక సేవా సమితి రొద్దం వారిచే సన్మాన సభ



రొద్దం, మేజర్ న్యూస్ : స్టేట్ లెవెల్ స్కిల్ కాంపిటీషన్ లో అగ్రికల్చర్ విభాగంలో జెడ్పీ హెచ్ ఎస్ రొద్దం పాఠశాల 10వ తరగతి విద్యార్థులు హర్షిణి, అనుష్క, అజయ్ కుమార్, ఆదర్శ రాష్ట్రస్థాయిలో గెలుపొంది జాతీయస్థాయి పోటీకి ఎంపికయ్యారు. వారికి వరసిద్ధి వినాయక సేవాసమితి తరుపున బహుమతులు అందజేయడం జరిగింది. వారికి ప్రోత్సాహం ఇచ్చిన నీలిమ మేడమ్, రెడ్డెమ్మ మేడమ్, హెచ్ ఎం లక్ష్మినారాయణమ్మ మేడమ్, ఏంఈఓ 1 అరవింద్ సార్, ఏంఈఓ 2 జయభాస్కర్ ను సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వినాయక సేవాసమితి సభ్యులు లోక్ నాథ్ నాయుడు, రవిశంకర్, వేణుగోపాల్, కెఈ పవన్ కుమార్, సి రామాంజినేయులు, లింగమయ్య, ఎం తిప్పేస్వామి, జె రాజు, చిరంజీవి, రాజేష్, బి పవన్ పాల్గొన్నారు

## వందేమాతరం వారోత్సవాలు..



రామగిరి మేజర్ న్యూస్: రామగిరి మండలంలోని శ్రీ షిరిడి సాయి విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో వందేమాతరం వారోత్సవాలు ఈ శుక్రవారం కూడా ఘనంగా నిర్వహించడం జరిగింది. విద్యార్థిని విద్యార్థులను భారతదేశ పటము ఆకారంలో కూర్చోబెట్టి మధ్యలో 150 ఆకారంలో కూర్చోబెట్టి వందేమాతరం గీతం యొక్క ప్రాముఖ్యతను ఈ విధంగా పిల్లలకు అవగాహన కల్పించడం జరిగింది. వందే గీతం ద్వారా భారతదేశం ఐక్యంగా బ్రిటిష్ వాళ్లపై పోరాడి భారతదేశానికి స్వాతంత్రం తీసుకొచ్చిందని పిల్లలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముత్యాలప్ప ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుడు గుండెపోటుతో మృతి

**-నివాళులు అర్పించిన కూటమి నాయకులు, మున్సిపల్ సిబ్బంది**

**- సందా రాఘవ రూ.10000 ఆర్థిక సాయం**



శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్:పట్టణంలోని 37వ వార్డులో మారుతీ నగర్ కు చెందిన పారిశుద్ధ్య కార్మికుడు సాకే. లక్ష్మీనారాయణ (45) ఆర్టీసీ బస్టాండ్ వద్ద పనిచేస్తూ ఒక్కసారిగా కళ్ళు తిరిగి కుప్పకూలిపోయారు. గమనించిన స్థానికులు కార్మికులు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని వెళ్లారు. పరీక్షించిన వైద్యులు గుండెపోటు రావడంతో అప్పటికే మ ృతి చెందినట్లు ధ ృవీకరించారు. విషయం తెలుసుకున్న మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు పుల్లన్న, కూటమి నాయకులు తదితరులు మ ృతదేహానికి నివాళులర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ..... లక్ష్మీనారాయణ మ ృతి చెందడం తీరని లోటు అని, ఈ కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకొని తగిన ఆర్థిక సహాయాన్ని అందించాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగాన్ని కల్పించాలని వారు తెలిపారు. పారిశుద్ధ్య కార్మికుడు మ ృతి పట్ల శానిటరీ విభాగం అధికారులు, సిబ్బంది సంతాపం తెలిపారు.

**సందా రాఘవ ఆర్థిక సాయం..**

ప్రముఖ చేనేత టిడిపి నాయకులు సందా రాఘవ మ ృతి చెందిన లక్ష్మీనారాయణ కుటుంబ సభ్యులకు అంత్యక్రియల నిమిత్తం రూ. 10000 ఆర్థిక సహాయం అందజేశారు. సందా రాఘవ సకాలంలో లేకపోవడంతో ఆ మొత్తాన్ని ఆయన మిత్రులైన కొత్తపేట ఆది, జింకా పురుషోత్తం, రాయపాటి శివ ద్వారా అందజేశారు. సందర్భంగా మున్సిపల్ కార్మిక సిబ్బంది, ఆయనకు క ృతజ్ఞతలు తెలిపారు.

## నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ముత్యాలప్ప...



రామగిరి మేజర్ న్యూస్ : రామగిరి మండల కేంద్రంలోని శ్రీ శిరిడి సాయి విద్యానికేతన్ పాఠశాలలో నూతన సంవత్సరం సందర్భంగా పాఠశాల అధినేత ముత్యాలప్ప నూతన క్యాలెండర్ ను విద్యార్థులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాఠశాలలో నూతన సంవత్సర వేడుకలను నిర్వహించుకున్నారు. పాఠశాల అధినేత ముత్యాలప్ప మాట్లాడుతూ అందరికీ నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేసి, విద్యార్థులు మంచి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు..

## నసనకోటలో అయ్యప్పకు ప్రత్యేక పూజలు...



రామగిరి మేజర్ న్యూస్: రామగిరి మండలంలోని నసనకోట గ్రామంలో శుక్రవారం అయ్యప్ప స్వామి కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలను నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప మాలధార వేసుకున్న అయ్యప్ప స్వామి వారు ఇరుముడిని కట్టుకొని శబరిమలకు బయలుదేరారు.

## నూతన సంవత్సరం సందర్భంగా సమైక్యంగా గో సేవ కార్యక్రమం

**గుమ్మగట్ట,మేజర్ న్యూస్:** నూతన సంవత్సరం సందరరేగా గుమ్మగట్ట మండలం రంగసముద్రం గ్రామంలో ఉందు బొమ్మదేవరా గోవులకు చేంజ్ ఫర్ సొసైటీ టీం, ఆకలి బంధం స్వచ్ఛంద సేవా సంస్థ, సేవా భారత్ ట్రస్ట్, భారతి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో గో సేవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మహిళా పోలీస్ శిరీష , తండ్రి జ్ఞాపకార్థంగా, ప్రణవ్ తల్లి తరపున, అలాగే విలేకరి ఎం.కే. తిప్పేస్వామి కుమారుడి జన్మదినాన్ని పురస్కరించుకుని గోవులకు రూ.8,500 విలువైన గడ్డిని దానం చేశారు.
ఈ సందరరేగా దాతలు మాట్లాడుతూ, ఈ మండలంలో ఇన్ని గోవులు పెంచుతూ ఉన్నా యాజమాన్యాన్ని అభినందిస్తూ,గోసేవ ఎంతో పవిత్రమైన దని, గోమాతలకు సేవ చేసే అవకాశం కల్పించిన బొమ్మదేవర పశు యాజమాన్య సభ్యులకు ప్రత్యేక క ృతజ్ఞతలు తెలిపారు. సమాజంలోని మరింత మంది దాతలు ముందుకు వచ్చి గోశాలకు గ్రాస రూపంలో సహాయం అందించాలని వారు పిలుపునిచ్చారు. గోశాలకు గ్రాసం అందించిన



దాతలను ఫౌండేషన్ సభ్యులు శాలువాలతో సత్కరించి, గోమాత ప్రతిమను అందజేశారు. ఈ కార్యక్రమంలో సేవా భారత్ ట్రస్ట్ గంగారామ్, ఆకలి బంధం ట్రస్ట్ నాగయ్య, భారతి ఫౌండేషన్ ప్రణవ్, చేంజ్ ఫర్ సొసైటీ ఆర్గనైజేషన్ రోజా, భారతి, నాగేష్‌తో పాటు గో యాజమాన్య సభ్యులు పాల్గొన్నారు.

## ఆర్థిక మంత్రి చేత ఏపీటీఎఫ్ 1938 బెలుగుప్ప మండల డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ




**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గుండ్లపల్లి గ్రామంలోని పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమానికి ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ రావడంతో, బెలుగుప్ప మండల ఎంఈఓ మల్లారెడ్డి, టిడిపి నాయకులు మల్లికార్జున, ఎంపీపీ పెద్దన్న పాల్గొని మంత్రి చేతులమీదుగా ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (1938) బెలుగుప్ప మండల నూతన సంవత్సర క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి, జిల్లా ఫ్యాప్టో చైర్మన్ శ్రీనివాస్ నాయక్ ఉపాధ్యాయు లకు సంబంధించిన పెండింగ్ బకాయిలు త్వరగతిన చెల్లించేందుకు క ృషి చేయవలెనని, పిఆర్సి ఆలస్యం అవుతున్నందున మధ్యంతర భ ృతి ప్రకటించుటకు క ృషి చేయవలెనని ఆర్థిక శాఖ మంత్రి ని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు వజీర్ భాష, మండల నాయకులు వెంకట సురేష్, ఎర్రిస్వామి, ప్రేమ్ కుమార్, వేణుగోపాల్, రాజమోహన్, జనార్దన్, లక్ష్మన్న, ప్రభాకర్, కుల్లాయప్ప నాయక్, నాగార్జున రెడ్డి, మహేష్, సురేష్ కుమార్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# అన్నదాతకు తమ భూమిపై సంపూర్ణమైన హక్కు కల్పించిన నాయకుడు చంద్రబాబు నాయుడు..

### రైతన్నకు పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే కాలవ.

**రాయదుర్గం రూరల్ మేజర్ న్యూస్,:** చంద్రబాబు నాయకత్వంలోని కూటమి పాలనపై రైతుల్లో సంపూర? సంత ృప్తి కనిపిస్తోందని రైతన్న తమ భూమిపై సంపూర? హక్కులను కల్పిస్తూ రాజముద్ర తో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలు ఇచ్చి అన్నదాతను అన్ని విధాలుగా ఆదుకున్న నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉండడం మనం చేసుకున్న అద ృష్టమని ప్రభుత్వ విప్ స్థానిక ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. రాయదుర్గం రూరల్ పరిధిలోని 74 ఉడేగోళం గ్రామంలో శుక్రవారం చేపట్టిన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందరరేగా రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ... రైతుకు విత్తు నుండి పంట ఉత్పత్తుల అమ్మకం వరకు ప్రతి దశలోనూ అన్నదాతకు ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. దాంతో చంద్రబాబు సుపరిపాలన పట్ల రైతులు సంపూర? విశ్వాసం, భరోసాతో ఉన్నారన్నారు. తమ సొంత భూమిపై పరిపూర?మైన హక్కు కల్పిస్తూ రాజముద్రతో ముద్రింపబడ్డ పట్టాదారు పాసు పుస్తకాన్ని అందిస్తుండటం చాలా ఆనందంగా ఉందన్నారు. మీ భూమి మీ హక్కు పేరుతో జగన్ ప్రభుత్వం గ్రామాల్లో అల్లకల్లోలం స ృష్టించిందని ధ్వజమెత్తారు. రీ సర్వే పేరుతో ఒకరి సర్వే నెంబర్లను మరొకరి పేర్లపై ఎక్కించడం, సరిహద్దులు మార్చి వేయడం తో రైతాంగానికి నిద్రలేకుండా చేసిందన్నారు. మరోవైపు పట్టాదారు పాసు పుస్తకాల్లో రైతు ఫోటోలను కాకుండా ముఖ్యమంత్రి జగన్ ఫోటోలను ముద్రించి మరింత భయపెట్టిందన్నారు. తమ భూమిపై హక్కు కోల్పోవాలేమోనన్న భయాందోళన పరిస్థితిని స ృష్టించిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆ చీకటి జీవోను రద్దుచేసి రైతుల్లో భరోసా నింపిందన్నారు. రీ సర్వే పూర్తి చేసిన గ్రామాల్లో కొత్త పట్టాదారు పాసుపుస్తకాల మంజూరుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు. తాజాగా ఎటువంటి రాజకీయ వాసన లేనటువంటి రాజముద్రతో కూడిన పాస్ పుస్తకాలను ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇందులో ఎవరి ఫోటోలు ఉండవని, కేవలం భూమి హక్కుదారుడి పేరు,



అతనికి సంబంధించిన వివరాలు మాత్రమే ఉంటాయన్నారు. రీ సర్వే జరుగుతున్న గ్రామాల్లో త్వరగా పూర్తిచేసి సంబంధిత రైతులకు పాస్ పుస్తకాలు అందే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటూ ఉందన్నారు. తొలి విడతగా రాయదుర్గం నియోజకవర్గ వ్యాప్తంగా 19 వేల పాస్ పుస్తకాలు పంపిణీ చేయనునట్లు చెప్పారు. గ్రామాల్లో భూ సమస్యలు అధికంగా ఉన్నాయన్నారు. అన్నదమ్ములు, రక్తసంబంధీకుల మధ్య సఖ్యత లేకపోవడమే ఇందుకు ప్రధాన కారణమన్నారు. విభేదాలు తలెత్తడంతో భూమి హక్కు నిర్ధారణ విషయంలో చాలా సమయం పడుతుందన్నారు. ఆస్తుల పంపకాల్లో ఎవరికి వారు గొడవలు పడుతూ కోర్టుకు వెళుతున్న సంఘటనలు అనేకం ఉన్నాయన్నారు. కేసులు పెండింగ్లో ఉన్నాయన్న ఉద్దేశంతో సొంత భూములు సహితం సాగు చేసుకోలేకపోతున్నారన్నారు. కుటుంబ, గ్రామపెద్ద మనుషుల సమక్షంలో కూర్చొని భూ వివాదాలను మీకు మీరే వీలైనంత వరకు ప్రశాంతంగా పరిష్కరించుకోవాలన్నారు. కోర్టుకు వెళ్లడం వల్ల ఇరువురికి ప్రయోజనం ఉండదన్న విషయాన్ని గుర్తించాలని రైతులకు కాలవ విజ్ఞప్తి చేశారు. రైతు సంక్షేమం కోసం పరితపిస్తున్న కూటమి ప్రభుత్వానికి రైతులు అన్నదండగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కురుబ హనుమంతు, మాజీ జెడ్పిటిసి విజయ్ కుమార్, మాజీ ఎంపీటీసీ పురుషోత్తం,గురు సిద్ధప్ప తదితరులు పాల్గొన్నారు.

## సొంత ఖర్చుతో 200 మంది మహిళలను సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని దర్శనం చేయించిన రామచంద్రప్ప





**బ్రహ్మసముద్రం, మేజర్ న్యూస్ :** సొంత ఖర్చుతో గుండిగానిపల్లి గ్రామపం చాయతీ గ్రామ ఆడపడుచులను పంపనూరు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయాలను దర్శనం చేపించిన గుండిగానిపల్లి గిడ్డ నీలప్ప రామచ ంద్రప్ప. దాదాపుగా ఇప్పటివరకు 200 కుటుంబాల మహిళలను సొంత ఖర్చుతో తీసుకొని వెళ్లి దర్శనం చేపించినటువంటి రామచంద్రప్ప పైన గుండిగానిపల్లి మహిళలు సంతోషం వ్యక్తం చేశారు.



## ఓబులాపురం మైనింగ్ కంపెనీ ప్రాంత రైల్వే యార్డ్ లోని సిబిఐ సీజ్ చేసిన ముడి ఇనుప ఖనిజాన్ని అక్రమంగా తరలించి సొమ్ము చేసుకున్న భాజపా నాయకుడు మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి పై ఆరోపించిన ఓబులాపురం మాజీ సర్పంచ్ సత్తెప్ప గారి వెంకటేష్

**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్:** అనంతపురం జిల్లా రాయదుర్గం నియోజకవర్గం డి. హీరేహాళ్ మండలం ఓబులాపురం గ్రామం పరిధిలోని ఓబులాపురం మైనింగ్ కంపెనీ ప్రాంతంలోని రైల్వే యార్డులో సిబిఐ సీజ్ చేసిన ముడి ఇనుప ఖనిజాన్ని గత మూడు నాలుగు రోజుల కిందట అక్రమంగా తరలించి సొమ్ము చేసుకుంటున్న ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ శాసనసభ్యులు కాపు రామచంద్రారెడ్డి.. ఓబులాపురం గ్రామంలోని



ఓబులాపురం మైనింగ్ కంపెనీ వారి రైల్వే యార్డు యందు సిబిఐ సీజ్ చేసిన ముడి ఇనుప ఖనిజాన్ని, గత రెండు రోజులుగా అర్ధరాత్రి సమయంలో వైకాపాకు చెందిన కాపు రామచంద్రారెడ్డి అనుచర వర్గం దానిని అక్రమంగా తరలించి సొమ్ము చేసుకుంది. దాదాపు కోటి రూపాయల విలువైన ముడి సరుకును రాత్రికి రాత్రే తరలించారు. ఇంతవరకు దీనిపై కనీసం విచారణ జరగకుండా, విషయం బయటకు రాకుండా కాపు రామచంద్రారెడ్డి అడ్డుకుంటున్నారు. ఓబులాపురం మైనింగ్ కంపెనీ ప్రాంతంలో ఏ చిన్న దొంగతనం జరిగిన ప్రెస్ మీట్ లు పెట్టి ఊదరగొట్టే కాపు రామచంద్రారెడ్డి ఈ రోజున ఎందుకు మౌనంగా ఉన్నారు . ఆయన రాయదుర్గం నియోజకవర్గం శాసన సభ్యులుగా కాక కేవలం ఓబులాపురం మైనింగ్ కంపెనీ కాపలాదారుగా గతంలో వ్యవహరించారు. ఇప్పుడు భారతీయ జనతా పార్టీ ముసుగులో ఓఎంసీ కి సెక్యూరిటీ గార్డ్ గా పనిచేస్తున్నారు. ఆయన కళ్ళు కప్పి అక్కడి నుండి ముడి సరుకులు తరలించడం అసాధ్యం అలాంటి చోట ముడి సరుకు యతెచ్చాగా అక్రమంగా తరలి వెళ్తుంది అంటే అది కేవలం కాపు రామచంద్రారెడ్డి అండదండలతోనే. కావున దీనిపై మేమంతా త్వరలోనే సిబిఐ ఆఫీసుకు వెళ్లి కాపు రామచంద్రారెడ్డి పై తగిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేస్తామని, అలాగే భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పివి మాధవ్ గారికి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు కూడా ఫిర్యాదు చేస్తాము.

## రాష్ట్ర మెడికల్ హెల్త్, ఫ్యామిలీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ఉద్యోగుల సమస్యల పై మంత్రికి వినతి పత్రం అందజేసిన సిబ్బంది



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** గుండ్లపల్లి గ్రామానికి పాసు పుస్తకాలు పంపిణీకి వచ్చిన ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ ను రాష్ట్ర మెడికల్ హెల్త్ మరియు ఫ్యామిలీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ లో పని చేస్తున్న (300 ఓసియస్) ఉద్యోగస్తులు 100% గ్రాస్ శాలరీ గురించి మంత్రిని కలిసి వినతి పత్రం అందజేశారు. గత ప్రభుత్వం వారు మాకు 2023 సెప్టెంబర్ లోనే 100% గ్రాస్ శాలరీ ఇవ్వడానికి అన్ని విధాలా ఫైల్ రెడీ చేసి ఫైనాన్స్ కూడా అప్రూవల్ అయ్యాక ఎలక్షన్ కోడ్ అని ఏవేవో చెప్పి ఆపేసారు. మీరు ఆర్థిక మంత్రి అయ్యాక మాకు పూర్తి నమ్మకం ఏర్పడింది మాకు న్యాయం జరుగుతుందని ( 2002లో నోటిఫికెషన్ ఇచ్చింది టీడీపీ ప్రభుత్వం మే) తక్కువ జీతంతో కుటుంబం గడవడం కష్టంగా ఉంది. మాకు ఎలాంటి సంక్షేమ పథకాలు రావడం లేదు, మా సమస్యను తీరుస్తారని కోరుకుంటూన్నామని ఉద్యోగస్తులు మంత్రికి విన్నవించుకున్నారు. వినతి పత్రం అందజేసిన ఉద్యోగస్తులు రామాంజనేయులు, సంపత్, అయుబ్ ఖాన్, శివ శంకర్ రంగనాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ కార్యకర్తకు నివాళి అర్పించిన టీడీపీ నాయకుల



**కళ్యాణదుర్గం రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం మండలం దురదకుంట గ్రామానికి చెందిన సీనియర్ టీడీపీ కార్యకర్త గాజుల లక్ష్మక్క అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు గారి సూచనలతో గ్రామానికి వెళ్లి ఆమె భౌతికకాయానికి పూలమాల వేసి నివాళి అర్పించిన టీడీపీ నాయకుడు నాగభూషణ గారు, స్థానిక టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపిన తహశీల్దార్

**బొమ్మనహల్, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా కలెక్టర్ ఓ ఆనందును బొమ్మనహాల్ తహసిల్దార్ సి మునివేలు ఆంగ్ల నూతన సంవత్సరం సందరరేగా మర్యాదపూర్వకంగా కలిసి గిఫ్ట్ అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఆర్థిక మంత్రిని కలిసిన తెదేపా మండల కన్వీనర్ బీడీ మారయ్య



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** తెదేపా విడపనకల్లు మండల కన్వీనర్ బీడీ మారయ్య రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ను కలిశారు. మండలంలోని కౌకుంట్లలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ను కలిసిన విడపనకల్లు తెదేపా మండల కన్వీనర్ బీడీ మారయ్య ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అమలు చేసే అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు అందే విధంగా కృషి చేయాలని మంత్రి కేశవ్ ఆయనకు సూచించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలను సమాధానం చేసుకొని మండలంలో తెదేపా మరింత బలోపేతం చేయాలని తెలిపారు.

## సూర్య దినప్రతిక క్యాలెండర్ ఆవిష్కరించిన తహశీల్దార్ మారుతి



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** నేటి దినప్రతిక సూర్య నూతన సంవత్సరా క్యాలెండర్ ను స్థానిక తహసీల్దార్ మారుతీ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాలను ఎప్పటికి అప్పుడు వెల్లడిస్తూ ప్రజలను చైతన్య పరచడంలో నేటి దిన పత్రిక సూర్య అన్నారు. సూర్య ప్రతిక పాటకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విఆర్వోలు అశోక్, పవన్, అనిల్ తోపాటు రంగనాథ్, తెదేపా నాయకులు లక్ష్మీ, వెంకటేష్, రవి లు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**తాడిపత్రి, మేజర్ న్యూస్:**తాడిపత్రి మండలం తేరన్నపల్లి వద్ద ఉన్న 220కేవీ విద్యుత్ సబ్ స్టేషన్లో మరమ్మతుల కారణంగా నేడు శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగనున్నట్లు ట్రాన్స్కో అధికారులు పేర్కొన్నారు. ఉదయం 9 నుంచి 11 గంటల వరకు తాడిపత్రి టౌన్, రూరల్, యాడికి మండలానికి సరఫరా ఉండదన్నారు. విద్యుత్ సరఫరా అంతరాయం పట్ల ప్రజలు వినియోగదారులు సహకరించాలని కోరారు





## ఏపీటీఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరించిన ఎంఈఓ

**కంబదూరు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ఎంఆర్సి నందు నేడు నిర్వహించిన డైరీ మరియు క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో మండల వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కంబదూరు ఎంపీడీవో సూర్యనారాయణ మరియు మండల విద్యాధికారులు ఉమాపతి మరియు మదన్మోహన్ హాజరై వారు మాట్లాడుతూ మండలంలో ఏపీటీఎఫ్ యూనియన్ ఉపాధ్యాయుల సేవలో చక్కగా పనిచేస్తుందని కొనియాడారు. మండల శాఖ అధ్యక్షులు సుధాకర్ ప్రధాన కార్యదర్శి అక్కులన్న మాట్లాడుతూ మండలంలో ఉపాధ్యాయుల సమస్యల పట్ల ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ అనేక సమస్యల పరిష్కరించుటలో యూనియన్ కష్టపడుతోందని తెలియజేశారు. అలాగే ప్రభుత్వం వెంటనే వీఆర్సీ ఐఆర్ను డీఏలను ప్రకటించి ప్రభుత్వ ఉద్యోగుల పట్ల తమ సానుకూలత వ్యక్తం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జోనల్ బాధ్యులు గురుమూర్తి భునేంద్ర, రియాజు, ఎర్రిస్వామి, వీరాంజనేయులు, మండల ఉపాధ్యక్షులు నాగలింగారెడ్డి, సీనియర్ ఉపాధ్యాయులు, సుధాకర, జడ్పీహెచ్ హై స్కూల్ హెడ్మాస్టర్ అమర్నాథ్, కస్తూరిబాయ్ కస్తూరి బాయ్ పాఠశాల ప్రిన్సిపల్ రూప, పరమేశ్వరప్ప, సిద్దేశ్వరప్ప, నబీరసులు, వెంకటేశు, గురుమూర్తి, చంద్ర తిరుపాలు, నాగరాజు, సలీం భాషా, దివాకరు, అబ్దుల్ సలాం, లోకేష్, పవన్, మహిళా ఉపాధ్యాయులు షబానా కన్నం పర్వీను, లక్ష్మీ, సుమలత, దివ్య జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



### మడకశిరకు రెవిన్యూ డివిజనల్

## ఏర్పాటు ఒక వరం

### హేమావతిలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

**అమరాపురం మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని హేమావతి గ్రామపంచాయతీ కార్యాలయం రంగడం నందు తెలుగుదేశం పార్టీ నాయకులు మడకశిరకు రెవిన్యూ డివిజనల్ ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా కృతజ్ఞత కార్యక్రమం తెదేప నాయకులు ఏర్పాటు చేశారు. వారు మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజల రెవెన్యూ సమస్యల పరిష్కారం కొరకు గతంలో సార్వత్రిక ఎన్నికల్లో ఇచ్చిన హామీలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అలానే ఇవ్వగలం పాదయాత్రలో మడకశిరకు రెవెన్యూ డివిజనల్ ఏర్పాటు చేసి తీరుతామని మంత్రి నారా లోకేష్ బాబు ఇచ్చిన హామీ లో భాగంగా మడకశిరకు రెవిన్యూ డివిజనల్ ఏర్పాటు కావడంపై స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు నారా లోకేష్ బాబుకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు మంత్రి అనగానే సత్యప్రసాద్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అలానే స్థానిక జిల్లా అధ్యక్షులు శాసనసభ్యులు ఎమ్మెస్ రాజుకు మరియు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు పంచాయితీ తెలుగుదేశం పార్టీ నాయకులు తెలిపారు. టియస్టీయుసి తాలూకా ఉపాధ్యక్షుడు గొల్లమనపల్లి రామచంద్రప్ప, మాజీ సర్పంచ్ కుమారస్వామి, మాజీ ఎంపిటిసి శివకుమార్, టెంపుల్ చైర్మన్ కరే గౌడు, ప్రభాకర్, క్లస్టర్ కో కన్వీనర్ కృష్ణమూర్తి, పంచాయతీ అధ్యక్షులు తిప్పజ్జ, ఫీల్డ్ అసిస్టెంట్ లు చంద్రప్ప, గౌడ రంగప్ప తదితరులు పాల్గొన్నారు.



## మడకశిరకు రెవిన్యూ డివిజనల్ ఏర్పాటు ఒక వరం

### ఆలదపల్లిలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

**అమరాపురం మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఆలద పల్లి గ్రామపంచాయతీ కార్యాలయం రంగడం నందు తెలుగుదేశం పార్టీ నాయకులు మడకశిరకు రెవిన్యూ డివిజనల్ ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా కృతజ్ఞత కార్యక్రమం తెదేపా నాయకులు క్లస్టర్ కో కన్వీనర్ మంజు తారక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. వారు మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజల రెవెన్యూ సమస్యల పరిష్కారం కొరకు గతంలో సార్వత్రిక ఎన్నికల్లో ఇచ్చిన హామీలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అలానే ఇవ్వగలం పాదయాత్రలో మడకశిరకు రెవెన్యూ డివిజనల్ ఏర్పాటు చేసి తీరుతామని మంత్రి నారా లోకేష్ బాబు ఇచ్చిన హామీ లో భాగంగా మడకశిరకు రెవిన్యూ డివిజనల్ ఏర్పాటు కావడంపై స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు నారా లోకేష్ బాబుకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు మంత్రి అనగానే సత్యప్రసాద్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అలానే స్థానిక జిల్లా అధ్యక్షులు శాసనసభ్యులు ఎమ్మెస్ రాజుకు మరియు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు పంచాయితీ తెలుగుదేశం పార్టీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలదపల్లి తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కురుబ ఉద్యోగుల సంక్షేమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ..

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** ఎస్. కె.యూనివర్సిటీ, పాలిమర్ సైన్స్ సెమినార్ హాల్ లో కురుబ ఉద్యోగుల సంక్షేమ సంఘం 2026 నూతన సంవత్సరం క్యాలెండర్ ను యస్. కె.యూనివర్సిటీ కురుబ ఉద్యోగులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీడీసీ డీన్ ప్రొఫెసర్ కె.రామగోపాల్, అసిస్టెంట్ ప్రొఫెసర్ కె.మద్దిలేటి, నాన్ టీచింగ్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ నాగమునీంద్ర, ఈశ్వరయ్య,శంకర, సి.సూర్యనారాయణ, గంజి రామ్మోహన్, కిష్టప్ప, సి.నాగభూషణ, మల్లిరెడ్డి, శివప్రసాద్, అన్నగిరి మల్లికార్జున, డా.శివనంద, డా.పరంధామ, డా.ప్రదీప్, డా.జ్యోష్ణ, డా.పల్లవి, చిరుతల రామమోహన్, కె.నరేష్, ఆకులేటి శ్రీనివాసులు, ఆర్వేటి నారాయణ స్వామి, ఆర్వేటి నాగరాజు, గవ్వల మల్లికార్జున, అన్నగిరి నారాయణ స్వామి, మోహన్ కృష్ణ, సి.శీన, జె.ఇటికనాలు, నాగప్ప, లింగన్న, చిరుతల లింగమయ్య,



తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా ఇంటింటికి యూనిఫైడ్ సర్వే



**రాప్తాడు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రాప్తాడు పంచాయతీలో ఉన్న గ్రామాల్లో సచివాలయ సిబ్బంది ఇంటింటికి వెళ్లి పారదర్శకంగా యూనిఫైడ్ సర్వే నిర్వహిస్తున్నారని పిడిఓ శమంతకమని అన్నారు. శుక్రవారం గంగలకుంటలో నిర్వహిస్తున్న సర్వేను ఆమె పరిశీలించారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రక్కదారి పట్టకుండా నమోదు చేసే అవకాశం ఉందన్నారు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ సందీప్ పాల్గొన్నారు.

## వైకాపా ఇంచార్జ్ ఎస్ ఎల్ ఈరలక్కప్పతో నూతన సంవత్సర వేడుకలు



**అమరాపురం మేజర్ న్యూస్ జనవరి 02:** ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలను మడకశిర నియోజకవర్గం వైకాపా సమన్వయకర్త ఎస్ఎల్ ఈరాల కప్పతో అమరాపురం మండలానికి చెందిన దళిత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ విభాగం ఉపాధ్యక్షులు ఏ నారాయణప్ప, జిల్లా ఎస్సీ సెల్ విభాగం కార్యవర్గ సభ్యులు బీడీ నరసింహమూర్తి, నాయకులు మాజీ సర్పంచ్ పేలుబండ ప్రసాద్, ఆటో తిప్పయ్య, జెకె నరసింహమూర్తి, రాజేష్, సురేష్ తదితరులు పాల్గొని ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసినట్లు వారు తెలిపారు. అనంతరం ఆయనకు పూలమాలలు వేసి శాలువాతో సత్కరించి ఇటీవల కొంతమేరకు ఆరోగ్య సమస్యలు రావడం పై పరామర్శించి దేవుడు మంచి చేసి చల్లగా చూడాలని ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు నాయకులు కోరామన్నారు. 54

## గొందిరెడ్డిపల్లిలో నాలుగవ విడత రి సర్వే ను ప్రారంభించిన అధికారులు



**రాప్తాడు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గొందిరెడ్డిపల్లి గ్రామంలో రీసర్వ్ డిప్యూటీ తహసిల్దార్ కష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం అసిస్టెంట్ డైరెక్టర్ రుక్లా నాయక్ , టిఎఫ్డిఓ గుప్తా రీ సర్వే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులందరూ ఈ రీ సర్వేలో పాల్గొనాలని రీ సర్వే ద్వారా ఎన్నో ఏళ్లుగా ఉన్న భూ సమస్యలను పరిష్కరించుకోవచ్చు అని తెలిపారు భూములపై ఏవైనా సమస్యలు ఉంటే అధికారులు దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని రైతులకు వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ జాఫర్ సర్వేయర్ రామాంజనేయులు , సచివాలయ సర్వేయర్ సాయి రైతులు తదితరులు పాల్గొన్నారు .

## రైతులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ



శింగనమల,మేజర్ న్యూస్ : **శింగనమల మండల వ్యాప్తంగా రెవెన్యూ** సంబంధిత సమస్యలను వీలైనంత వరకూ తగ్గించే లక్ష్యంతో ప్రభుత్వం రీసర్వే పూర్తయిన గ్రామాల్లో ఈనెల 2 నుండి 9 వరకూ రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తున్నట్లు తహశీల్దార్ శేషారెడ్డి తెలియజేశారు. మండలంలోని ఈస్ట్ నరసాపురం,నాయనవారిపల్లి పంచాయితీలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీ సర్వే పూర్తయిన గ్రామాలలో కొత్త పట్టా పాసుపుస్తకాలు పంపిణీ చేసినట్లు రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ నారాయణస్వామి తెలియజేశారు. ఈ పంపిణి కార్యక్రమంనకు మార్కెట్ యార్డు ఛైర్మేన్ దండు శ్రీనివాసులు,సర్పంచ్ గుజ్జల వెంకట్రాముడు,రాష్ట్ర నాయి బ్రాహ్మణ కార్పోరేషన్ డైరెక్టర్ యం. ఆదినారాయణ,సీనియర్ నాయకులు దాసరి గంగాధర,పట్నం నాగేష్ ,బోయ సుధాకర్ ,బండి పరుశురామ్ ,వీఆర్వోలు,సచివాలయ సిబ్బంది హాజరయ్యారు. ఈసందర్భంగా తహశీల్దార్ శేషారెడ్డి మాట్లాడుతూ పాత పట్టాదార్ పాస్ పుస్తకాల స్థానే రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీని చేపట్టడం జరిగిందని ఏడాది పాటు ప్రతినెలా ఈపాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించి భూమి ఉన్న ప్రతి రైతుకూ ఈకొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను అందించడం జరుగుతుందని తెలిపారు.

## తెదేపా ప్రభుత్వంలోనే
# రైతాంగం అభివృద్ధి

**–మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గంగలకుంట కిష్ట**
**– రాజముద్రతో నూతన పాసుపుస్తకాల పంపిణీ**



**రాప్తాడు మేజర్ న్యూస్ :** తెదేపా కూటమి ప్రభుత్వ హయాంలోనే రైతాంగం అభివృద్ధి చెందుతోందని మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గంగలకుంట కిష్ట అన్నారు . మండల పరిధిలోని గంగలకుంట గ్రామంలో తాసిల్దార విజయ కుమారి ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది గ్రామసభ నిర్వహించి రైతులందరికీ రీ సర్వే పూర్తి అయిన సందర్భంగా కొత్త పాసు పుస్తకాలను అందించే కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కిష్ట మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ప్రజల ఆస్తి పట్టాదారు పాసుపుస్తకాలపై జగన్ ఫోటో ముద్రించారని ఇలాంటి ఎన్నో విషయాల్లో ప్రజల్లో వైకాపా పార్టీపై వ్యతిరేకతతో తెదేపా ప్రభుత్వాన్ని అధికారంలోకి తెచ్చారని అన్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతులకు 90 శాతం సబ్సిడీతో వ్యవసాయ పరికరాలు అందిస్తున్నారని రైతులు ఈ అవకాశాలను సద్వినోదం చేసుకొని అభివృద్ధి చెందాలన్నారు. ఎమ్మెల్యే పరిటాల సునీత గంగలకుంట చెరువుకు నీరు అందించాలని పిల్ల కాలువలు తవ్విస్తున్నారని త్వరలోనే చెరువుకు నీరు వస్తాయని అన్నారు. అనంతరం తహసిల్దార్ విజయ కుమారి మాట్లాడుతూ రీ సర్వే జరిగిన ప్రాంతాల్లో కొద్దిగా సాంకేతికత సమస్యలు ఉన్నాయని వాటన్నింటినీ త్వరలోనే పరిష్కరిస్తామని రైతులు సహకరించాలని అన్నారు. అనంతరం రైతులందరికీ పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ కృష్ణ , తెదేపా ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి శ్రీనివాసులు , క్లస్టర్ నారాయణస్వామి, సాకే నారాయణస్వామి , డీలర్ గంగాధర, సర్వే రామాంజనేయులు , వీఆర్వోలు సాయి , సమర శేఖర రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వాసవి పెనుగొండ గా పేరు
# మార్పు శుభపరిణామం..

**ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ కు కృతజ్ఞతలు..**

**తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చెక్క నాగేంద్ర**



అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి పుట్టినిల్లు అయిన పెనుగొండ గ్రామాన్ని వాసవి పెనుగొండ గ్రామంగా పేరు మార్పు చేయడం శుభ పరిణామం అని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చెక్క నాగేంద్ర అన్నారు. ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవమైన అమ్మవారి పట్ల అకుంటిత భక్తి భావంతో వైశ్యుల చిరకాల విజ్ఞప్తిని పరిగణలోకి తీసుకొని ఆర్యవైశ్యులకు కూటమి ప్రభుత్వం ఎంత ప్రాధాన్యత ఇస్తుందో ఈ చర్య అద్దం పడుతోందన్నారు. ఆర్యవైశ్యుల కోసం రాష్ట్ర ఆవిర్భావం కొరకు అసవులు బాసిన అమరజీవి పొట్టి శ్రీరాములు జ్ఞాపకార్థం అమరావతిలో ఆరెకరాల స్థలాన్ని కేటాయించి, శ్రీ పొట్టి శ్రీరాములు స్మృతి వనాన్ని ఏర్పాటు చేస్తూ.. అందులో 58 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్న సందర్భంగా ఆర్యవైశ్యుల తరఫున రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ కు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చెక్క నాగేంద్ర కృతజ్ఞతలు తెలిపారు. ఆర్యవైశ్యులు ఎల్లప్పుడు తెలుగుదేశం పార్టీకి అండగా నిలుస్తారన్నారు.



## మద్దనకుంట గ్రామంలో
# నూతన రేషన్ షాప్ ప్రారంభం

అమరాపురం మేజర్ న్యూస్ జనవరి 02: మండల పరిధిలో మద్దనకుంట గ్రామం నందు నిత్యవసర సరుకుల నూతన రేషన్ షాప్ ను టిడిపి మండల కన్వీనర్ కృష్ణమూర్తి, సింగల్ విండో అధ్యక్షుడు గణేష్, జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు కె నరసింహమూర్తి, ప్రధాన కార్యదర్శి నాగరాజ్ తదితరులు రిబ్బన్ కటింగ్ చేసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్డు లబ్ధిదారులకు నాయకులు రేషన్ అందించి రేషన్ షాప్ ను టిడిపి నాయకులు మద్దనకుంట రఘు యాదవ్, టిడిపి పంచాయతీ కన్వీనర్ రవి ప్రకాష్, తదితరులతో పాటు నూతన డీలర్ కాంతరాజు, సమక్షంలో ప్రారంభించారు. అదేవిధంగా గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణంలో సూపర్ సిక్స్ హామీలతో పాటు మడకశిరలో ఆర్డీవో కార్యాలయం ఏర్పాటు చేయడం ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, దివంగత మహా నాయకుడు ఎన్టీ రామారావు చిత్రపటానికి స్థానిక నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మండల డీలర్ల సంఘం అధ్యక్షుడు తిప్పేస్వామి, సింగల్ విండో డైరెక్టర్ దాదు, వీరపసముద్రం మంజునాథ్, మల్లేషప్ప, రంగప్ప, రామలింగప్ప తదితరులతో పాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## హాలుకూరులో తెదేపాను వీడి
# వైకాపాలో చేరిక

**అమరాపురం మేజర్ న్యూస్:** మండల పరిధిలోని హాలుకూరు గ్రామంలో స్థానిక వైకాపా నాయకులు రాష్ట్ర బీసీ సెల్ విభాగం ఉపాధ్యక్షులు హాలుకూరు కాంతరాజు సమక్షంలో తెలుగుదేశం పార్టీకి చెందిన 5 కుటుంబాల సభ్యులు పార్టీ విడిచి వైస్సార్సీపీ పార్టీలో చేరడం జరిగిందని తెలియజేశారు. పార్టీ మారి వైకాపాలో చేరిన బులడే నింగప్ప గారి హనుమంతరాయ, కాంతరాజు, అంజినప్ప గారి తిమ్మరాయ, గోవిందరాజు, బుక్ రైటర్ కరియప్ప గారి శ్రీకాంత్ చేరినట్లు సమాచారం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ త్రిలోక్నాథ్, సర్పంచులు, ఎంపీటీసీ మద్దనకుంట హనుమంతరాయ, రామ్మూర్తి, నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఉప్పర్లపల్లి శివన్న, స్సార్సీపీ నాయకులు ఉదుగురు నాగరాజు, దేవరాజు, రంగస్వామి, కార్యకర్తలు, హెచ్ కే ఆర్ అభిమానులు ఉన్నారు.



## యాదవుల ఆత్మీయ
# సమావేశానికి తరలిరండి

**అమరాపురం మేజర్ న్యూస్ జనవరి 02:** ఆదివారం 04/01/2026 ఉదయం10.30 గంటలకు ఉదుగురు దగ్గర కేఎన్ఎమ్ వారి తోటలో యాదవుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని వక్తలు తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయడానికి మండలంలోని యాదవ సంఘం సభ్యులు నాయకులు అందరూ అధిక సంఖ్యలో మండలంలోని యాదవులు హాజరై విజయవంతం చేయాలనీ వారు పిలుపునిచ్చారు. పిలుపునిచ్చిన వారిలో మండల యాదవ సంఘం అధ్యక్షులు జివిస్ మంజునాథ్ యాదవ్, అమరాపురం సిద్దేశ్వర, శివరం సర్పంచి చిత్తయ్య, కేఎన్ఎమ్ శివకుమార్ యాదవ్, కేఎన్ఎం సురేశ్ యాదవ్, గుమ్మన్న యాదవ్, శేషాసాయనయాదవ్, తమ్మరాయప్ప యాదవ్, నిద్రగట్ట శివలింగప్ప, మదనకుంట మల్లేష్, ఆర్ఎంసి మంజునాథ్, వెలుగు దేవరాజు యాదవ్, నిద్ర గట్ట సన్నరంగప్ప, గొంశెట్టి దేవరాజు యాదవ్, ఎంపీటీసీ జైరామ్, బిసి చిక్కన్న, గునేహల్లి మురళీ యాదవ్, విలేఖరి జగన్నాథ్ యాదవ్, మద్దనకుంట రఘు యాదవ్ మరియు అమరాపురం మండలం యాదవ కుల పెద్దలు మరియు అన్నదమ్ముల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటు అవుతుందని అందరూ కలిసి విజయవంతం చేయాలని వారు కోరారు.

## వడ్డే ఓబన్నవిగ్రహ ఏర్పాటుకు రూ.2 లక్షలు విరాళమిచ్చిన డాక్టర్ బత్తల హరిప్రసాద్

**కదిరి, మేజర్ న్యూస్:** అనంతపురం నగరంలో నడిమి వంకపక్కన వడ్డే ఓబన్న కాంస్య విగ్రహం ఏర్పాటుకై శుక్రవారం వైఎస్సార్సీపీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ డాక్టర్ బత్తల హరి ప్రసాద్ రూ. 2లక్షలు



కమిటీ సభ్యులకు విరాళమందచేశారు. సందరరేగా ఆయనకు క ృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వడ్డే ఓబన్న జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ జయరాం, కోకన్వీనర్ దేవర్ల మురళి, సభ్యులు దలవయ్య, వెంకట నారాయణ, వెంకటేశులు వడ్డే గోపాల్, రామక ృష?, గంగన్న, నారాయణ, జయచంద్ర, లక్ష్మన్న, వెంకటరాముడు, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఏపీటీఎఫ్ 1938 ఉపాధ్యాయ సంఘం కాలెండర్ ఆవిష్కరణ



**నల్లమాడ, మేజర్ న్యూస్ :** ఏపీటీఎఫ్1938 ఉపాధ్యాయ సంఘం సత్యసాయి జిల్లా అధ్యక్షులు బడా హరిప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో 2026 నూతన సంవత్సర కాలెండర్ ను శుక్రవారం జిల్లా విద్యాశాఖ అధికారి క్రిష్టప్ప చేతు ల మీదుగా ఆవిష్క రించారు. ఈ సంద రరేగా జిల్లా విద్యా శాఖ అధికారి క్రిష్టప్ప ఏడిలు శ్రీనివాస్ రావు, ప్రసాద్ బాబు, లాజర్ లుకు నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ 1938 ఉపాధ్యాయ సంఘం సత్యసాయి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, గోపాల్ రెడ్డి, అదనపు ప్రధాన కార్యదర్శి వెంకటేష్ బాబు, రాష్ట్ర కౌన్సిలర్ సాయిశంకర్, సీనియర్ ఉపాధ్యాయులు అలీముల్లా, జిల్లా కార్యదర్శులు జయరామిరెడ్డి, సుందర్ రాజు, చిలమత్తూరు మండల గౌరవాధ్యక్షుడు నరసింహాప్ప తదితరులు పాల్గొన్నారు.

## హిందూ సమ్మేళనం కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**తలుపుల, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని ఎగువ పేట సమీపాన వెలసిన శ్రీ ఏటి గంగమ్మ ప్రాంగణ మునందు ఈ నెల 4 న (ఆదివారం) హిందూ సమ్మేళనం



కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. గౌరవాధ్యక్షులు మేడా శంకర్ హాజరవుతున్నారు. హిందూ సమ్మేళన నిర్వహణ సమితి అధ్యక్షులు తోట విశ్వేశ్వర్ రెడ్డి అధ్యక్షతన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. శు క్రవారం కమిటీ సభ్యులు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందరరేగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ స్వధర్మం అంకిత భావం మానవతా విలువలో సాంప్రదాయము అంతరించి పోతున్న సంస్క ృతిని కాపాడమే ప్రధాన లక్ష్మన్నారు. హిందువులందరూ హిందూ సమ్మేళ కార్యక్రమానికి రావాలని పిలుపునిచ్చారు. ప్రత్యేక ఆకర్షణగా గరుడ గట్టు, పిరమిడ్స్ విద్యార్థుల చేత ప్రాచీన కలలు ప్రావీణ్యం వివిధ విభాగాల నుంచి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓబుళరెడ్డి, శ్రీరాములు, శేషాచలం రెడ్డి, జయవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టాదార్ పాస్ బుక్కుల పంపిణీ

**పెద్దవడుగూరు మేజర్ న్యూస్:** రీ సర్వే పూర్తిఅయిన గ్రామాలలో పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం ఆవులంపల్లి గ్రామంలో తాసిల్దార్ ఉషారాణి ప్రారంభించారు. ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ రైతులకు బయోమెట్రిక్ ద్వారానే పాస్ పుస్తకాలను పంపిణీ చేయడం జరుగుతుందని రైతులకు పట్టాదార్ పుస్తకము నందు గాని ఆన్లైన్ నందు గాని ఏవైనా తమ పొలానికి సమస్యలు ఉంటే తమ ద ృష్టికి తీసుకురావాల్సిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో విఆర్ఓ లక్ష్మీపతి మరియు గ్రామ పెద్దలు రైతులు పాల్గొన్నారు.



## రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె

**నల్లమాడ మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం రైతులకు గత ప్రభుత్వంలో పంపిణీ చేసిన పట్టాదారు పాసుపుస్తకాల స్థానంలో నేడు రాజముద్ర తో కలిగిన పాసు పుస్తకాలను అందించడం జరుగు తుందని, రైతులకు ఇది ఎంతో ఆనందదాయకమని పుట్టపర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలం చౌటకుంటపల్లి లో శుక్రవారం స్థానిక శాసన సభ్యురాలు పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై పట్టాదారు పాసు పుస్తకాలు రైతులకు పంపిణీ చేయడం జరిగింది. ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ ఆస్తి మన జీవిత భద్రతక భరోసా అని,మన ఆస్తి మన హక్కు. ఆనాడు జగన్ ఫోటోతో ఆస్తుల తాకట్టు పెట్టాలని వైసీపీ ల్యాండ్ టైటిల్ యాక్ట్ తెచ్చారన్నారు.చంద్రబాబు అధికారంలోకి రాగానే జగన్ తెచ్చిన యాక్ట్ రద్దు చేసినట్లు తెలిపారు.ప్రభుత్వ రాజముద్ర తో ప్రతి రైతుకు పట్టాదారు పాసుపుస్తకం పంపిణీ చేయడం జరుగుతోందన్నారు. ఎవరి ఆస్తులు వారి చేతుల్లో భద్రంగా ఉండాలన్నదే ముఖ్య మంత్రి చంద్రబాబు ఆశయం అన్నారు.ఆస్తి విషయంలో రక్త సంబంధీకుల మధ్యనే తగాదాలు, ప్రతి గ్రామంలో ప్రభుత్వ రీ సర్వే చేయించి ఎవరి భూమి వారికే హక్కు కల్పించాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో సుపరిపాలన అందిస్తున్నారు. జనవరి 2 నుంచి 9 వరకు ప్రతి పంచాయతీ పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వం ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారులు నిర్వహిస్తున్నారు. ఆస్తి విషయాల్లో ఎవరు కూడా తగాదాలు పడకుండా ఎంతో పారదర్శకంగా రెవిన్యూ అధికారుల ద ృష్టికి తీసుకొచ్చి మీ సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు.ఆస్తి ప్రతి మనిషి జీవితానికి పూర్తి భద్రత కల్పిస్తుందన్నారు. ఎక్కడ చూసినా ఆస్తి తగాదాలే ఎక్కువగా ఉన్నాయి. వైసిపి పాలనలో రెవెన్యూ సమస్యలు తగాదాలు తలెత్తడం వల్లే వీటికి కారణం. వైసీపీ ప్రభు త్వంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తీసుకొచ్చిన ల్యాండ్ టైటిల్ యాక్ట్ వల్ల మన ఆస్తులకు భద్రత లేకుండా



పోయింది. అందుకే గత ఎన్నికలకు ముందు చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే జగన్ తెచ్చిన ల్యాండ్ టైటిల్ యాక్ట్ మొదట రద్దు చేయడం జరిగింది. ఇది రైతులు సాధించిన విజయమన్నారు.మన ఆస్తి పాస్ పుస్తకాల లో జగన్ ఫోటో పెట్టి ఆస్తుల తాకట్టు పెట్టాలని గత ప్రభుత్వం ఆలోచన చేసింది. దీనివల్ల రాష్ట్ర వ్యాప్తంగా రైతులు వ్యతిరేకించినప్పటికీ వైసీపీ ప్రభుత్వం వెనకడుగు వేయకుండా ల్యాండ్ టైటిల్ యాక్ట్ తీసుకువచ్చింది.ల్యాండ్ టైటిల్ యాక్ట్ తీసుకురావడం వల్లనే జగన్ ను రైతులు ఇంటికి పంపించారు. ఎవరి భూములు వారికి హక్కు ఉండాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం రాజముద్ర కలిగిన పట్టాదారు పాస్ పుస్తకాలు రైతులకు అందిస్తోంది. ఇది రైతు రాజ్యమని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కొనియాడారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మనోజ్ కుమార్ రెడ్డి,రెవెన్యూ అధికారులు, హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు,నాగరాజు, శ్రీరాములు, సలాం ఖాన్, బి.ఆంజనేయులు, వలం ఈశ్వరయ్య, అరవింద్ బాబు, సుధాకర్ రెడ్డి,టిడిపి నాయకులు, రైతులు ప్రజలు పాల్గొన్నారు.

## గురుస్వామి పచార్ల ఆంజనేయులు నాయుడు సేవలు ఆదర్శం

**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్పస్వామివారి సన్నిధానంలో పూజలు నిర్వహించే ఆలయ నిర్మాణ సంకల్ప కులు గురుస్వామి సేవలు ఆదర్శంగా తీసుకుని ప్రతి భక్తుడు అదే బాటలో భవిష్యత్తు తరాలకు సేవలు అందించాలని మార్కెట్ యార్డ్ డైరెక్టర్ టైలర్ నిజాంవలి, అన్నారు. శుక్రవారం మండల కేంద్రానికి సమీపంలో ఎం.కొత్తపల్లి బండపై వెలసిన శ్రీధర్మశాస్త్ర అయ్యప్పస్వామివారి సన్నిధానంలో ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయులు నాయుడు గురుస్వామిని ఘనంగా సన్మానిం చారు. మామిళ్ళకుంట్లపల్లి అయ్యప్పస్వామి మాలధారణ భక్త మండలి సేవకులు జగదీశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ సేవకులు సంయు క్తంగా ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయులు నాయుడు గురు స్వామికి పసుపు, కుంకుమ,పుష్పాల జలాభిషేకం పూజలు నిర్వహించి అనంతరం పట్టు వస్త్రాలు సమర్పించి, శాలువా కప్పి ఘనంగా సన్మా నించారు. ఈ కార్యక్ర మంలో ముఖ్య అతి థులుగా మార్కెట్ యార్డ్ డైరెక్టర్ టైలర్ నిజాం వలి, ఎబివిపి వాసుదేవా పాల్గొ న్నారు. ఈసందరరేగా టైలర్ నిజాంవలి, భక్తమండలి సేవకులు జగదీశ్వర్ రెడ్డి, వినోద్ తదితరులు మాట్లా డుతూ 14 ఏళ్ల క్రితం ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయులు నాయుడు గురుస్వామి చిన్నగుడి కట్టించి,హుండీ లేకుండా విరాళాలు సేకరించకుండ ఆలయాన్ని దినదినాభివ ృద్ధి దిశగా తీసుకెళ్ళడం అభినం దనీయమని, స్వలాభకాంక్ష లేకుండా నిస్వార్థంగా స్వామి వారి సేవలో వుంటూ దాతల సహాయ సహకారాలతో ప్రతి యేటా నవంబర్ 16 నుండి జనవరి 16 వరకు వందలాది మంది అయ్యప్ప స్వామి భక్తులకు అన్నదానం ఏర్పాటు, రెండు పూటలా బిక్ష సౌకర్యాలు కల్పించి వివిధ ప్రాంతాల గురుస్వాముల మన్ననలు



పొంది తుండడం మనకు ఆనందంగా ఉందని పేర్కొన్నారు. అంతే కాకుండా ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా అయ్యప్ప స్వామి నవరాత్రులు,స్వామివారి బ్రహ్మోత్సవాలు, అతి భారీ రథోత్సవం తదితర సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ స్వామివారి విశిష్టత, ప్రవచనాలు బోధిస్తూ మండల వ్యాప్తంగా 600 మందికి పైగా అయ్యప్ప మాలధారణ దీక్షలు చేపట్టే దేవి విధంగా సందేశాలతొ ప్రభావితం చేయడం ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయులు నాయుడు గురు స్వామి సేవలకు నిదర్శనమని కొనియాడుతూ గురుస్వామి ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనే యులు నాయుడు గురుస్వామిని ఘనంగా సన్మానిం చారు.ఈకార్యక్రమంలో ఆలయ సేవకులు బ్యాంక్ శీను,సీసీ కెమెరా శంకర్,ఆటో రాజు స్వామి, శ్రీరాములు, ఆనంద్, విశ్వనాథ,మంజు,రఘు,పిఈటీ గంగాధర్, సునీల్,జగదీష్,మధు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద బాధితులను పరామర్శించిన వైఎస్ఆర్సిపి నాయకులు

**నల్లమాడ, మేజర్ న్యూస్ :** కుటుంబ పోషణ కోసం ప్రతినిత్యం కూలీ కి వెళ్లి వచ్చిన సంపాదనతో కుటుంబాన్ని నెట్టుకురావడం కోసం ఉదయాన్నే బుక్కపట్నం మండలం మండల పరిసర ప్రాంతాల్లో మామిడి తోటలలో పనిచేయడానికి బయలుదేరి రోడ్డు ప్రమాదానికి గురైన ఘటన నల్లమాడ మండలం వంకర కుంట, బసిరెడ్డిపల్లి, సానివారిపల్లె గ్రామాలకు చెందిన కూలీల రోడ్డు ప్రమాదానికి గురైన సంఘటన జరిగింది. బుక్కపట్నం మండల పరిధిలో శుక్రవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాద బాధితులను మండల వైఎస్సార్సీపీ నాయకులు కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. ఈ ప్రమాదంలో 17 మంది క్షతగాత్రులు కాగా ఇందులో ఒకరి పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తొలుత ప్రమాదం జరిగిన చోటు నుండి క్షతగాత్రులను నల్లమాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్య చికిత్సలు అందించి మెరుగైన



వైద్యం కోసం కదిరి ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు. విషయం తెలుసుకున్న నాయకులు, మండల వాసులు కావడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం నింపారు. వైఎస్సార్సీపీ పార్టీ నాయకులు గాయపడిన కుటుంబ కుటుంబ సభ్యులకు పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఆదినారాయణ రెడ్డి, నాగరాజు నాయుడు, కుళ్లాయప్ప, బొజ్జ నాయక్ , ఇతర నాయకులు ఉన్నారు.

# గుడిబండ మండలంలో మడకశిర రెవిన్యూ డివిజన్ ఏర్పాటుతో సీఎం, డిప్యూటీ సీఎం కు పాలాభిషేకం



**గుడిబండ మేజర్ న్యూస్:-** గుడిబండ పంచాయతీ కార్యాలయం నందు మడకశిర కు రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేయడం తో సీ ఎం నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీ ఎం పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలభిషేకం కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి రెవిన్యూ అధికారి శ్రీధర్ ఎంపీడీవో కేశవరెడ్డి డిప్యూటీ ఎంపీడీవో నాగరాజు నాయక్ ఈ కార్యక్రమంలో సింగల్ విండో అధ్యక్షులు మద్దనకుంటప్ప,జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంజునాథ్ మాట్లాడుతూ మడకశిర శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు ఆశయం తో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి అన్న ఆశ ఎప్పటికైనా మడకశిర రెవిన్యూ డివిజన్ చేయాలన్న తపన తో మనకి ఈరోజు ఫలించింది,అని ఎస్సీ సెల్ మంజునాథ్ కొనియాడారు, గ్రామీణ ప్రాంతం నుంచి పోయి వేరే ప్రాంతాల్లో చాలా ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉండేది ఇప్పుడు మన మడకశిర లోనే రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేయడం తో కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన రెవిన్యూ డివిజన్ కు ఎప్పుడు మడకశిర ప్రజలు రైతులు రుణపడి ఉంటాము అని రైతులు ఆనంద వ్యక్తం చేశారు, మరియు లాయర్ శివకుమార్ గుడిబండ ఎంపీటీసీ వనిజ శశిధర్ దుర్గేష్ చిత్ర శేఖర్ గుడిబండ మండలం తెలుగుదేశం స్థానిక ముఖ్య నాయకులు కార్యకర్తలు మహిళలు రైతులు పాలాభిషేకం కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

## నూతన పెన్షన్‌లు అందజేత



లేపాక్షి మేజర్ న్యూస్ : మండల పరిధిలోగల కోడిపల్లి గ్రామంలో నూతనంగా నూతనంగా ఇద్దరికీ పెన్షన్ మంజూరు అయిందని ఎంపీటీసీ గంగాధర్ పేర్కొన్నారు ఈ సందరరేగా శుక్రవారం నాడు డయాలసిస్ పేషెంట్ కు పదివేల రూపాయలు, భర్త చనిపోయిన మహిళకు 4000 రూపాయలు పెన్షన్లను అందించడం జరిగింది అన్నారు , కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పుడు నుండి ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలు పరిష్కరిస్తున్నామని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు నాగరాజు, డీలర్ రాజశేఖర్ రెడ్డి, మురళి శంకర్, లక్ష్మీనారాయణ, సతీష్, బాలు, శివశంకర్, క్రిష్టప్ప సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంపీడీవోకు శుభాకాంక్షలు తెలిపిన కోడిపల్లి ఎంపీటీసీ, గ్రామస్తులు



**లేపాక్షి మేజర్ న్యూస్:-** మండల ఇన్చార్జ్ ఎంపీడీవో గా గురువారం శ్రీనివాస్ ఈ విషయమై కోడిపల్లి ఎంపీటీసీ గంగాధర్, టిడిపి బీసీ సెల్ పార్లమెంట్ ఉపాధ్యక్షులు నాగరాజు, ఇతర నాయకులు ఎంపీడీవోకు పుష్పగుచ్ఛం ఇచ్చి ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. గ్రామాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో డీలర్ రాజశేఖర్ రెడ్డి, హరి జయరాం, మురళి శంకర్, అరవింద్, లక్ష్మీనారాయణ, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్ఐ గా చిన్న రాయుడు బాధ్యతలు చేపట్టిన ఎస్ఐని సన్మానించిన డివిజన్ కార్యదర్శి ఎస్ వి ఆంజనేయులు



**గుమ్మగట్ట ,మేజర్ న్యూస్ :** గుమ్మగట్ట మండల పోలీస్ స్టేషన్ లో ఇటీవలే ఎస్.ఐ గా భాధ్యతలు స్వీకరించిన చిన్న రాయుడు కుందుర్పి మండలం లో పనిచేస్తున్న చిన్నరాయుడు ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఎస్ ఐ గా బాధ్యతలు చేపట్టిన చిన్న రాయుడు కు పోలీసు స్టేషన్ లో రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ డివిజన్ కార్యదర్శి ఎస్.వి. ఆంజనేయులు, రామాంజనేయులు,శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసారు. నూతనంగా ఎస్ ఐ గా బాధితులు స్వీకరించి నందుకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎస్ఐ చిన్న రాయుడు కి శాలువ కప్పి సన్మానించారు .

# మడకశిరలో జనసేన నాయకుల సంబరాలు

**-సీఎం, డిప్యూటీ సీఎం చిత్రపటాలకు పాలాభిషేకం.**
**- మడకశిర కు రెవెన్యూ కార్యాలయం రావడం ఓ వరం..**
**- నియోజకవర్గ చిరు పవన్ అభిమానుల సంఘం అధ్యక్షుడు, జనసైనికులు వెంకటేష్ గుప్తా.**



**మడకశిర, మేజర్ న్యూస్:** తెదేపా జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు స్థానిక పట్టణంలో ఉన్న కోట వీధి 12, 13, 14 గ్రామ సచివాలయం శుక్రవారం నియోజకవర్గ చిరు పవన్ అభిమానుల సంఘం అధ్యక్షులు, జనసైనికులు వెంకటేష్ గుప్తా అదేవిధంగా మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకట లక్ష్మమ్మ, కౌన్సిలర్ లు మేఘన రమేష్, వెంకటేష్ బాషా ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక పట్టణంలోని12.13.14 వార్డులకు సంబంధించిన వార్డు సచివాలయం వద్ద ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు వారు పాలాభిషేకం చేశారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ, మడకశిరలో రెవెన్యూ కార్యాలయం ఏర్పాటు కావడం మడకశిర నియోజకవర్గ ప్రజలకు ఒక వరమని ఆయన తెలిపారు. రెవెన్యూ కార్యాలయం ఏర్పాటుకు సహకరించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు అదే విధంగా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండమల తిప్పేస్వామి లకు నియోజకవర్గ ప్రజలు, కూటమి నాయకుల తరఫున వారు ప్రత్యేక క ృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకట లక్ష్మమ్మ, కౌన్సిలర్లు మేఘన రమేష్, వెంకటేష్ భాష, సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ



**చిలమత్తూరు మేజర్ న్యూస్:-** ఎమ్మెల్యే పద్మభూషణ్ నందమూరి బాలక ృష? ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు పట్టాదారు పాసు పుస్తకం పంపిణీ కార్యక్రమాన్ని చిలమత్తూరు మండలం సుబ్బరావుపేట గ్రామంలో ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే నందమూరి బాలక ృష? పిఏ బాలాజీ ఆధ్వర్యంలో, రెవెన్యూ అధికారులు, కూటమి నాయకుల సమక్షంలో అర్హులైన రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమలో చిలమత్తూరు టీడీపీ, జనసేన, కూటమి కన్వీనర్ల శ్రీనివాసులు, చిన్న ప్రవీణ్, కో-ఆర్డినేటర్ రంగారెడ్డి, జిల్లా కార్యదర్శి రమణ, తెలుగు దేశం పార్టీ వివిధ విభాగాల డైరెక్టర్ లు బేకరీ గంగాధర్, శ్రీదేవి, రెవిన్యూ అధికారులు,జనసేన నాయకులు అంజనేయలు, వెంకటాద్రి, సోము, మనోహర్, శంకర, రమంజి, వెంకటేష్, కూటమి డీలర్లు, సాగునీటి సంఘాల కమిటీ డైరెక్టర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శివమ్మకు పెన్షన్ పంపిణీ చేసిన మున్సిపల్ కమిషనర్ పగడాల జగన్నాథ్



**మడకశిర, మేజర్ న్యూస్ :** స్థానిక నగర పంచాయతీ పరిధిలోని చౌటుపల్లి గ్రామానికి చెందిన దివ్యాంగురాలు శివమ్మ శస్త్ర చికిత్స నిమిత్తం అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటు ఈనెల పెన్షన్ తీసుకొని పరిస్థితిలో ఉందనే విషయం తెలుసుకున్న మున్సిపల్ కమిషనర్ పగడాల జగన్నాథ్, పెనుకొండ రోడ్డు సచివాలయం సంబంధిత క్లస్టర్ సెక్రటరీ నవీన్ కుమార్ (ఎనర్జీ సెక్రెటరీ) ను స్వయంగా శుక్రవారం అనంతపురంకు తీసుకుని వెల్లి శివమ్మ ఆరోగ్య బాగోగులు తెలుసుకున్నారు. అనంతరం ఆమెకు సంబంధించిన పెన్షన్ నగదును ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఆమెకు వారు పంపిణీ చేశారు. సకాలంలో పెన్షన్ అందించినందుకు మున్సిపల్ కమిషనర్ కు శివమ్మ ప్రత్యేక క ృతజ్ఞతలు తెలిపారు.

## తాళికేర పంచాయతీలో పాలాభిషేకం కార్యక్రమం



**గుడిబండ మేజర్ న్యూస్:-** గుడిబండ మండలం పరిధిలో తాళికేర పంచాయతీలో మడకశిర రెవెన్యూ డివిజన్ ఏర్పాటుతో సీఎం నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ విద్యాశాఖ మంత్రి లోకేష్ పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు,మరియు మడకశిర శాసనసభ్యులు జిల్లా అధ్యక్షుడు ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి,రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి క ృతజ్ఞతలు తెలుపుతూ ఈ కార్యక్రమంలో తాళికేర పంచాయతీ లో గుడిబండ మండల కన్వీనర్ లక్ష్మీ నరసప్ప క్రిష్టప్ప,భీమ్ రాజు, స్థానిక ముఖ్య నాయకులు కార్యకర్తలు రైతులు ప్రజలు పాలాభిషేకం కార్యక్రమం పాల్గొన్నారు.



## మండలంలో రాళ్లపల్లి పంచాయితీ మడకశిర రెవిన్యూ డివిజన్ ఏర్పాటు తో పాలాభిషేక కార్యక్రమం

**గుడిబండ మేజర్ న్యూస్:-** గుడిబండ మండలం పరిధి లో రాళ్లపల్లి పంచాయతీ మడకశిర రెవెన్యూ డివిజన్ ఏర్పాటు తో సీఎం నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు, మడకశిర శాసనసభ్యులు టిటిడి బోర్డు మెంబర్ జిల్లా అధ్యక్షుడు ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి క ృతజ్ఞతలు తెలుపుతూ ఈ కార్యక్రమం మాజీ ఎంపిటిసి మడకశిర నియోజక వర్గం మైనార్టీ అనుబంధ కమిటీ అధ్యక్షుడు నజీర్ మరియు కుంట్ ఎమ్మెల్యే వీరి ఆధ్వర్యం లో ఫీల్డ్ అసిస్టెంట్లు అంగనవాడి వర్కర్లు స్థానిక ముఖ్య నాయకులు కార్యకర్తలు రైతులు ప్రజలు పాలాభిషేకం కార్యక్రమంలో ఘనంగా నిర్వహించారు.





## నానా దర్గా ఉరుసు మహోత్సవం

కదిరి అర్బన్, మేజర్ న్యూస్ :పట్టణంలోని మదనపల్లె రోడ్డులో ఉన్ననానా దర్గా ఉరుసు మహోత్సవం రెండో రోజు కొనసాగింది. మొదటి రోజు గంధం కార్యక్రమం కాగా, రెండవ రోజు ఉరుసు మహోత్సవం నిర్వహించినట్లు అధ్యక్షులు కేయం భాష, కార్యదర్శి ఖాదర్ భాష, నానా వంశీయులు పరికి సయ్యద్ నయీముల్లా నిజామి, సజ్జదేనాసిన్, పిఎస్ కలీముల్లా, పిఎస్ సమీవుల్లా, పిఎస్ నాసిర్ అహ్మద్, పిఎస్ నియాజ్ అహ్మద్, అల్లాబకాష్ ను తెలిపారు. వారు మాట్లాడుతూ హజరత్ నానా ఉరుసు మహోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతోందని వివరించారు. పట్టణవాసులు పాటు పరిసర మండలాల వాసులు కుల మతాలకతీతంగా ఉరుసు మహోత్సవంలో పాల్గొన్నారు. నానా దర్గా సమీపంలో సునీల్ కుమార్ పర్యవేక్షణలో ఏర్పాటుచేసిన ఎగ్జిబిషన్ పిల్లలు పెద్దలను సైతం ఆకట్టుకొంటోంది. పిల్లలు ఎగ్జిబిషన్ లో పాల్గొంటూ ఆనందోత్సవాలతో గడపడం జరిగింది.

## రీ సర్వేకు రైతులు సహకరించాలి...



లేపాక్షి మేజర్ న్యూస్ :- మండల పరిధిలో గల పులమతి గ్రామంలో శుక్రవారం నుంచి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ రీ సర్వే కార్యక్రమం ప్రారంభమైందని తహసిల్దార్ సౌజన్య లక్ష్మి తెలియ చేశారు . గ్రామంలో ర్యాలీ నిర్వహించి రైతులకు అవగాహన కల్పించారు. గ్రామ సచివాలయం వద్ద తహసిల్దార్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా రైతులు తమ భూమిని రీ సర్వే చేయించుకోవాలని అలాంటప్పుడు సమస్య ఏదైనా ఉంటే మా దృష్టికి తీసుకురావాలని ఆమె సూచించారు .ఈ కార్యక్రమంలో తెలుగుదేశం సీనియర్ నాయకులు (క్లస్టర్ ఇంచార్జ్), మారుతి ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి విజయ్ , సర్పంచ్ అశ్వర్థ నారాయణ, జెకె స్వామి, మాజీ సర్పంచులు కోటిపన్న, నారాయణప్ప, మాజీ వైస్ ఎంపీపీ నరసింహప్ప, చెరువు సర్పంచ్ ఇబ్రహీం, డీలర్ రవీంద్ర, శివానంద, బిజెపి ఆనంద్, డీలర్ అశ్వర్థ, రైతులు ,గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో దౌర్జన్యాలు పతాక స్థాయికి

**- యల్లనూరు జెడ్పీటీసీ భోగాతి ప్రతాప్ రెడ్డి పై దాడి రెడ్ బుక్ లో భాగమే**

**- వైఎస్ఆర్సిపి పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర అధ్యక్షులు వెన్నపూస రవీంద్రారెడ్డి విమర్శ**



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : కూటమి ప్రభుత్వంలో దౌర్జన్యాలు, దాడులు పతాక స్థాయికి చేరాయని వైఎస్ఆర్సిపి పంచాయతీ రాజ్ విభాగం రాష్ట్ర అధ్యక్షులు వెన్నపూస రవీంద్రారెడ్డి శనివారం ఒక ప్రకటనలో విమర్శించారు. శింగనమల నియోజకవర్గంలో శాంతి భద్రతలు కాపాడాల్సిన పోలీసులు కొందరు టీడీపీ వాళ్లకి వత్తాసు పలుకుతూ దాడులని ప్రోత్సహించటం బాధాకరమని, భోగాతి ప్రతాపరెడ్డి పై టీడీపీ గూండాల దాడి ముమ్మాటికీ రెడ్ బుక్ లో భాగమేనని , త్వరలోనే తగిన మూల్యం తప్పదని కూటమి నాయకులని హెచ్చరించారు. జగన్మోహన్ రెడ్డి మాకు నేర్పించిన క్రమశిక్షణ వారిని కాపాడుతుందని రవీంద్ర రెడ్డి వ్యాఖ్యానించారు.

## చిందనూరు నాగరాజుకు బీఎస్పీ నాయకుల శుభాకాంక్షలు



రాయదుర్గం, మేజర్ న్యూస్: బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిందనూరు నాగరాజుకు రాయదుర్గం బీఎస్పీ నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పట్టణంలోని పార్టీ కార్యాలయానికి శుక్రవారం వచ్చిన ఆయనను పార్టీ నాయకులు కలిసి శాలువాలు కప్పి, పూలమాలలు వేసి, పళ్లు, బొకేలు ఇచ్చి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ నాయకులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. రానున్న స్థానిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా కార్యకర్తలు సైనికుల్లా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో పార్టీ నాయకులు తమ్మేపల్లి గొల్ల నాగరాజు, క్రిష్ణ, జయచంద్ర, రాజు, మల్లికార్జున, దాసరి గంగాధర, ఉడేగోళం రాజు, బసవరాజు, వెంకటేశులు, తదితరులు పాల్గొన్నారు.

## నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్ ఆవిష్కరించిన తహశీల్దార్ సౌజన్య లక్ష్మి



లేపాక్షి మేజర్ న్యూస్:- మండల పరిధిని పులమతి గ్రామ సచివాలయంలో శుక్రవారం తహసిల్దార్ సౌజన్య లక్ష్మి చేతుల మీదుగా నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్ ను ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ నిజాలను నిర్భయంగా రాసి ప్రజల పక్షాన సూర్య దినపత్రిక నిలిచిందని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సూర్య దినపత్రిక హిందూపురం ఆర్సి ఇంచార్జ్ నాగేంద్ర, సర్పంచ్ అశ్వత్ నారాయణ, పంచాయతీ కార్యదర్శులు విజయ్, టిడిపి సీనియర్ నాయకుడు మారుతి ప్రసాద్ ,మాజీ సర్పంచ్ కోటిపన్న , డీలర్ రవీంద్ర, శివానంద, బిజెపి ఆనంద్, డీలర్ అశ్వర్థ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అధ్యక్షులు పూల నాగరాజుకు
# ఘన స్వాగతం

### దశభుజ గణపతి దేవాలయంలో ప్రత్యేక పూజలు టిడిపి నాయకులు



అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి అనంతపురం జిల్లా టిడిపి అధ్యక్షుడు పూల నాగరాజు కి రాయదుర్గం పట్టణంలో ఘన స్వాగతం పలికారు. అనంతపురం జిల్లా టిడిపి అధ్యక్షుడిగా అయిన తర్వాత మొదటిసారిగా పూల నాగరాజు మొదటిసారి రాయదుర్గంకి వెళ్లారు. రాయదుర్గం పట్టణంలో టీడీపీ నాయకులు పూల నాగరాజు కి ఘన స్వాగతం పలికారు. ముందుగా రాయదుర్గం పట్టణంలోని దశ భుజ గణపతి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రాయదుర్గంలోని పూల నాగరాజు నివాసంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. రాయదుర్గం నియోజకవర్గంలోని నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ప్రజలందరికీ పూల నాగరాజు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న అందరికీ భోజన సదుపాయం ఏర్పాటు చేశారు. తనపై ఇంతటి అభిమానం చూపిన ప్రతి ఒక్కరికి పూల నాగరాజు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి పసుపులేటి నాగరాజు, జిల్లా కార్యదర్శి కురుబ ప్రశాంతి, జిల్లా టిడిపి కోశాధికారి మహబూబ్ భాష, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఉప్పరపల్లిలో చురుగ్గా
# పారిశుధ్య, చెత్త సేకరణ పనులు

### పర్యవేక్షించిన పంచాయతీ అభివృద్ధి అధికారి వర్ల శంకర్

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : జిల్లా పంచాయతీ అభివృద్ధి అధికారి, ఎంపీడీవో, డిప్యూటీ ఎంపీడీవో ఆదేశాల మేరకు స్పెషల్ డ్రైవ్ లో భాగంగా అనంతపురం రూరల్ మండలం ఉప్పరపల్లి గ్రామపంచాయతీలో పారిశుధ్య, చెత్త సేకరణ పనులు చురుగ్గా కొనసాగుతున్నాయి. శుక్రవారం ఉదయం ఉప్పరపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని టీవీ టవర్ దగ్గర నుంచి పంగల్ రోడ్డు వరకు రోడ్డుకు ఇరువైపులా పంచాయతీ కార్మికులు చేపట్టిన పారిశుధ్య పనులను గ్రామ పంచాయతీ అభివృద్ధి అధికారి వర్ల శంకర్ పరిశీలించారు. రోడ్డుపై ఉన్న చెత్త చెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలు సేకరించి వాహనాల్లో తరలించి శుభ్రం చేశారు. పంచాయతీని క్లీన్ అండ్ గ్రీన్ గా తీర్చిదిద్దేలా కృషి చేస్తానని వర్ల శంకర్ తెలిపారు.

## సందేశాత్మక చిత్రం వనవీరతొలి పరిచయం హీరో అవినాష్ నటన అద్భుతం..

### మీడియాతో నిర్మాత తండ్రి చవ్వా రాజశేఖరరెడ్డి



అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి సామాజిక న్యాయం కోసం, సమాజంలో జరుగుతున్న అన్యాయాలను ప్రశ్నించడం కోసం, ఒక సామాజిక బాధ్యత, స్పృహతో తీసిన వనవీర చిత్రం సందేశాత్మకంగా ఉందని చిత్ర నిర్మాత చవ్వా అంకిత్‌రెడ్డి తండ్రి చవ్వా రాజశేఖరరెడ్డి పేర్కొన్నారు. ఈ చిత్రంలో తొలి పరిచయంగా హీరో అవినాష్ నటన అద్భుతంగా ఉందని, ఒక మంచి సినిమా తీశారని, తనకు బాగా నచ్చిందన్నారు. అలాగే తన కుమారుడు చవ్వా అంకిత్‌రెడ్డి కూడా తొలిసారిగా నిర్మాతగా వ్యవహరించారన్నారు. హీరో అవినాష్, తన కుమారుడు, మిగిలిన వారు చిన్ననాటి మిత్రులని, వీరంతా కలిసి వనవీర చిత్రీకరించడం సంతోషకరమన్నారు. ఉన్నత పోలీసు అధికారి కొడుకు, బెంగళూరు ఐ ఏ ఎం పూర్తి చేసిన హీరో అవినాష్ తొలి ప్రయత్నంలో బాగా నటించారని, ఈ చిత్రం జనవరి 1వ తేదీన నూతన సంవత్సర కానుకగా విడుదల చేశారని, చిత్రసీమలోని పెద్దల ఆశీస్సులతో చిత్రీకరించిన ఈ సినిమా అన్ని వర్గాల వారు ఆదరిస్తారన్నారు. సందేశాత్మకంగా చిత్రీకరించిన ఈ వనవీర చిత్రం ప్రజలకు నచ్చుతుందని, కావున ప్రజలందరూ ఆదరించి విజయవంతం చేయాలని చవ్వా రాజశేఖరరెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

## మడకశిరకు రెవిన్యూ డివిజన్ ఏర్పాటుపై
## సీఎం చిత్రపటాలకు పాలాభిషేకం



అమరాపురం మేజర్ న్యూస్: మడకశిర నియోజకవర్గానికి రెవెన్యూ డివిజనల్ మంజూరు మరియు ఏర్పాటు కావడంపై స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు ఆనందంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు, మంత్రి అనగానే సత్యప్రసాద్ కు, మంత్రి నారా లోకేష్ బాబుకు, డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ కు, జిల్లా అధ్యక్షులు శాసనసభ్యులు ఎమ్మెస్ రాజుకు, స్థానిక మాజీ శాసనమండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామి చిత్రపటాలకు మండల కేంద్రంలోని స్థానిక ఎన్టీఆర్ కూడలి నందు పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. మాట్లాడుతూ గత 2024 సార్వత్రిక ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు స్థానిక శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు ఇచ్చినటువంటి హామీ మేరకు అదేవిధంగా బాబు సూరిటి భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమానికి ఈ నియోజకవర్గానికి విచ్చేసినటువంటి నారా లోకేష్ మడకశిరను రెవిన్యూ డివిజన్ గా చేస్తామని హామీ ఇచ్చారు. అందులో భాగంగానే మడకశిర ను రెవిన్యూ డివిజన్ గా చేయడం జరిగిందన్నారు. చేయడమే కాకుండా గత సంవత్సరం డిసెంబర్ 31వ తేదీన స్థానిక ఎమ్మెల్యే టిటిడి పాలకమండలి సభ్యులు జిల్లా టిడిపి అధ్యక్షుడు ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండు మల తిప్పేస్వామి అంగరంగ వైభవంగా రెవిన్యూ సబ్ డివిజన్ కార్యాలయాన్ని ప్రారంభించారు. అందుకు మండలంలో ఉన్నటువంటి తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తూ పాలాభిషేకం చేశారు. జై సి బి ఎన్, జై జిటిఎస్, జై ఎమ్మెస్సార్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కృష్ణమూర్తి, మాజీ జెడ్పిటిసి జిల్లా ఉపాధ్యక్షులు కె నరసింహమూర్తి, సింగల్ విండ అధ్యక్షుడు గణేష్, జడ్పిటిసి స్వారక్క నరసింహమూర్తి మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల కల నెరవేరిందని ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఏ భూ సమస్య ఉన్న సరే మడకశిర రెవెన్యూ సబ్ డివిజన్ కార్యాలయంలోని పరిష్కారం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మీనాక్షి రామిరెడ్డి, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి నాగరాజు, సింగల్ విండో డైరెక్టర్ దాదు, టీ ఎన్ టి యు సి ఉపాధ్యక్షుడు మాలింగప్ప, మంజన్న, నియోజకవర్గ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు చెన్నప్ప, ఎంపీటీసీ లింగరాజు, క్లస్టర్ కో కన్వీనర్ ముంజు తారక్ నాయకులు మద్దనకుంట రఘు, కరి దాసన హట్టి కాంతరాజు, చంద్రశేఖర్, గురు సిద్ధప్ప నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

## మడకశిర డివిజనల్ ఏర్పాటుపై
## బూత్ కన్వీనర్ రఘు హర్షం



అమరాపురం మేజర్ న్యూస్ జనవరి 02: నియోజకవర్గానికి రెవిన్యూ డివిజన్ ఏర్పాటుతో ఎన్నో ఏళ్ల కల నెరవేరిందని మండల పరిధిలోని హలుకూరు గ్రామం తెలుగుదేశం పార్టీ బూత్ కన్వీనర్ రఘువీర్ అన్నారు. వారు మాట్లాడుతూ ఇటీవల రెండు రోజుల క్రితం స్థానిక శాసనసభ్యులు జిల్లా అధ్యక్షులు ఎమ్మెస్ రాజు మరియు మాజీ శాసన మండల సభ్యులు గుండుమల తిప్పేస్వామి, స్థానిక మండల కన్వీనర్ కృష్ణమూర్తి చేతుల మీదుగా ఉత్తమ కార్యకర్త ప్రశంస పత్రాన్ని అందుకున్న నేను ఈ నియోజకవర్గాన్ని రెవెన్యూ డివిజన్ ఏర్పాటుపై వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అంటూ ఓ ప్రకటనలో తెలిపారు. ఇందుకు సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు, మంత్రి అనగానే సత్య ప్రసాద్కు, మంత్రి నారా లోకేష్ బాబుకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన తెలిపారు.

## గొటుకూరు,కమ్మూరు, మరుట్ల గ్రామాలలో రైతుల భూములు రీ సర్వే ప్రారంభం..



**కూడేరు మేజర్ న్యూస్:-** కూడేరు మండల పరిధిలోని. గోటుకూరు, కమ్మూరు, మరుట్ల గ్రామాలలో భూములు రీ సర్వే కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించినట్లు రిజర్వేడిటి ప్రసాద్, మండల సర్వే అయిషా బేగం విలేకరులకు తెలియజేశారు.రిసర్వే లో భాగముగాపూజ చేసి రిసర్వే కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ. మీ పొలం యందు ఉన్న బ్రిటీష్ కాలం నాటి పాత సరిహద్దు రాళ్ళను బయటకు కనపడేలా ఉంచాలి అనిమట్టి ,రాళ్ళు , కంపలు పడి లోపల ఉంటాయి.మీకు తెలిసినవి మీకు కనపడేవి మాత్రం బయటకు కనపడేలా ఉంచితే సర్వే చేయుటకు రిసర్వే సిబ్బందికి చాలా సులభ తరంగా ఉంటుందని. రైతులు మీ భూములు హద్దులను రీసర్వే సిబ్బందికి సూచించి. వారికి సహకరించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల వీఆర్వోలు, గ్రామ సచివాలయ సర్వేలు సర్పంచులు కమ్మూరు చిన్న రంగారెడ్డి, తెలుగుదేశం పార్టీ రెవెన్యూ సిబ్బంది ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## వివాహిత కనబడుట లేదు

**పరిగి మేజర్ న్యూస్:** మండలంలోని ఊటుకూరు గ్రామనికి చెందిన తిప్పక్క (40) మూడు రోజులనుంచి కనబడుటలేదు అని శుక్రవారం పరిగి పోలీస్ స్టేషన్లో భర్త గంగాధర్ ఫిర్యాదు చేసారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై రంగడు యాదవ్ తెలిపారు

## పదవ తరగతి విద్యార్థుల 100 డేస్ యాక్షన్ ప్లాన్‌ను పర్యవేక్షించిన మండల అభివృద్ధి అధికారి కుల్లాయ్ స్వామి



**కూడేరు మేజర్ న్యూస్ :-** కూడేరు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించిన 100 డేస్ ప్రణాళిక కార్యక్రమాన్ని శుక్రవారం కూడేరు మండల అభివృద్ధి అధికారి కుల్లాయ్ స్వామి పరివేక్షించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదవ తరగతి ఉత్తీర్ణత శాతం మన జిల్లాలో కూడేరు మండలం మొదటి స్థానంలో రావాలని ఆకాంక్షించాడు. పదవ తరగతి విద్యార్థుల స్టడీ అవర్స్ ను ప్రధానోపాధ్యాయుల్ని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి కుల్లాయి స్వామి, ప్రధానోపాధ్యాయులు శ్రీదేవి, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎస్ఐ మునీర్ అహ్మద్



**చిలమత్తూరు మేజర్ న్యూస్ :-** చిలమత్తూరు మండల పోలీస్ స్టేషన్ లో నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్ ఆవిష్కరణ ఘనంగా జరిగింది. ఎస్సై మునీర్ అహ్మద్ చేతుల మీదుగా నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజాలు నిర్భయంగా రాసి ప్రజల మన్నాన లు పొందిన సూర్య దినపత్రిక యజమాన్యానికి, రిపోర్టర్లకు ,పాఠకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, పాఠకులు, నేటి దినపత్రిక చిలమత్తూరు సూర్య రిపోర్టర్ రుద్రేశ్ , సీనియర్ రిపోర్టర్ రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## రాయదుర్గంలో యాక్సిడెంట్.. వ్యక్తి దుర్మరణం



**రాయదుర్గం రూరల్ మేజర్ న్యూస్** రాయదుర్గం పట్టణ శివారులోని హైవే సర్వీసు రోడ్డులో బ్రిడ్జి మలుపు దగ్గర డివైడర్ను ఢీకొన్న ఘటనలో యువకుడు దుర్మరణం చెందాడు.శుక్రవారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. బొమ్మక్కపల్లికి చెందిన మారుతి(28) రాయదుర్గం నుంచి స్వగ్రామానికి బైక్పై వెళ్తూ ప్రమాదానికి గురైనట్లు స్థానికులు తెలిపారు. సమాచారం తెలుసుకున్న గ్రామస్థులు, బంధువులు పెద్దఎత్తున తరలివచ్చి కన్నీరు మున్నీరయ్యారు. ఈ విషయంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## వైద్య శాఖలో ల్యాబ్ టెక్నీషియన్ల పాత్ర కీలకం



**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్** సత్య సాయి జిల్లా ల్యాబ్ టెక్నీషియన్ల సంఘం యొక్క కాలమానిని పట్టిక ఆవిష్కరణ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో నిర్వహించారు .ఈ కార్యక్రమం కు జనార్ధన్ జిల్లా ఏపీ ఎంఐటి అసోసియేషన్, శ్రీ సత్య సాయి జిల్లా ఆధ్వర్యం లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ ఫైరోజ బేగం ముఖ్య అతిథిగా నూతన కాలమాన పట్టిక ఆవిష్కరణ కార్యక్రమంలో మాట్లాడుతూ హెల్త్ డిపార్ట్మెంట్ లో ల్యాబ్ టెక్నీషియన్ యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ ఆరోగ్యకేంద్రాలలో 60 రకాల రక్త పరీక్షలు పైగా అందుబాటు లో ఉన్నాయి వాటిని మీరు చాలా చక్కగా నిర్వహిస్తున్నారని, ఈ విషయం లో జిల్లా మొదటి స్థానం లో ఉన్నదని కొనియాడారు. పని చేసే వారికి మేము ఎప్పుడు తోడ్పాటును అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి డి ఐ ఓ డాక్టర్ సురేష్ ఇంచార్జి డిప్యూటీ డిప్యూటీ డిఎంహెచ్ఓ లు డాక్టర్ సునీల్ కుమార్ , డాక్టర్ నాగేంద్రనాయక్ , ఏపీ ఎన్జీవో జిల్లా అధ్యక్షులు రామ్మోహన్ అన్న మాట్లాడుతూ ఆరోగ్య రంగంలో ల్యాబ్ టెక్నీషియన్లు ఆరోగ్య కేంద్రాలకు పిల్లర్ లాంటివారని వారు లేనిది రోగులకు సరైనటువంటి చికిత్సను అందజేయలేరని కొనియాడారు. కార్యక్రమంలో,నగర ఎన్జీవో జీవో అధ్యక్షులు దేవేంద్ర కదిరి తాలుక అధ్యక్షులు వేణుగోపాల్ , అనంతపురం జిల్లా అధ్యక్షులు ఏపీ ఎమ్ ఎల్ టి అధ్యక్షుడుఅసోసియేషన్ అంత'పూర్ జిల్లా సెక్రటరీ వేణుగోపాల్ ఏపీ ఎన్జీ జిఓ కంబదూరు తాలూకా ట్రెజరర్ మధుబాబు ఏపీ ఎమ్ ఎల్ టి, అసోసియేషన్ శ్రీసత్య సాయి అధ్యక్షులు భాస్కర్ రెడ్డి జిల్లా సెక్రటరీ మస్తాన్ తాసిల్దార్ అనీల్ ,అసోసియేట్ ప్రెసిడెంట్ నాగభూషణం , వర్కింగ్ ప్రెసిడెంట్ సునీత ఆర్గనైజింగ్ సెక్రటరీ తనుజ కార్యవర్గ సభ్యులు , ఈ కార్యక్రమంలో డాక్టర్ అబిద్ భాష తదితరులు పాల్గొన్నారు.

## కరెంట్ షాక్‌తో మృతి చెందిన యువకుడి కుటుంబాన్ని ఆదుకోవాలి

### – ఇన్సాఫ్ రాష్ట్ర కార్యదర్శి సి. జాఫర్



**అనంతపురం రూరల్ మేజర్ :** డిసెంబర్ 31వ తేదీన నగర శివారులో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకల ఈవెంట్లో.. కరెంటు తీగలు తగిలి షాక్ కు గురై మృతి చెందిన యువకుడు సౌకత్ కుటుంబాన్ని ఆదుకోవాలని ఇన్సాఫ్ రాష్ట్ర కార్యదర్శి సి జాఫర్ డిమాండ్ చేశారు. శుక్రవారం సౌకత్ కుటుంబాన్ని ఆయన ఏఐవైఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి సంతోష్ కుమార్ తో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా జాఫర్ మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకలలో ప్రభుత్వం, పోలీస్ శాఖలు ముందస్తు భద్రతా చర్యలు తీసుకోవడంలో పూర్తిగా విఫలమయ్యాయరని విమర్శించారు.ఈవెంట్ మేనేజర్ ప్రసాద్, ఎల్ఈడి లైటింగ్ పనులను వేణుగోపాల్‌నగర్‌కు చెందిన షేక్షావలికి అప్పగించాడు. ఆయనతో కలిసి పనిచేస్తున్న తన భార్య అన్న కుమారుడు సౌకత్ (19), ఈవెంట్‌కు సంబంధించిన పనులు చేస్తూ భూమిపై ఓపెన్‌గా వదిలివేయబడిన కరెంటు తీగలకు తగిలి కరెంట్ షాక్‌తో దుర్మరణం పాలయ్యాడన్నారు.మృతదేహం పక్కనే ఉన్నప్పటికీ అక్కడున్న వారు స్పందించకపోవడం మానవత్వానికి మచ్చగా మారింది. ఒక ప్రాణం పోయినా కూడా కొత్త సంవత్సరం సంబరాల్లో నిమగ్నమై ఉండటం బాధాకరం అన్నారు.మీడియా ప్రతినిధులు, పోలీసుల జోక్యంతో ఈవెంట్ మేనేజర్ ప్రసాద్ నుంచి 15 లక్షల రూపాయలు రాతపూర్వకంగా తీసుకుని బాధిత కుటుంబానికి అందించారు.సౌకత్ తండ్రి షుగర్ రోగి కాగా, ఇటీవల కాలును తొలగించడం జరిగింది. ఈ పరిస్థితుల్లో కుటుంబం తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటోంది. నలుగురు సభ్యులున్న ఈ కుటుంబాన్ని బాధిత కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి,గృహ స్థలం కేటాయించాలి,ఇల్లు నిర్మాణానికి రూ. 5 లక్షలు మంజూరు చేసి ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై సోమవారం కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించనున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇన్సాఫ్, ఏఐవైఎఫ్ నాయకులు అల్లీపీరా, చాంద్ బాషా, శ్రీనివాసులు, కన్నా, తేజ, రాము, పాల్గొన్నారు.

## కార్యకర్తలకు అండగా ఉంటాం

### – బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటి వద్దనే విశ్రాంతి తీసుకుంటున్న గార్లదిన్నె మండలం పాపినేపాళ్యం గ్రామానికి చెందిన బిజెపి కార్యకర్త బోయ వెంకటేష్ ను బీజేపీ జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ శుక్రవారం అతని నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా కార్యకర్త ఆరోగ్య పరిస్థితిని జిల్లా అధ్యక్షుడు అడిగి తెలుసుకుని, ధైర్యం చెప్పారు. అవసరమైన సహాయాన్ని పార్టీ తరఫున అందిస్తామని కార్యకర్తకు భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా కొనకొండ్ల రాజేష్ మాట్లాడుతూ బీజేపీ ఎల్లప్పుడూ కార్యకర్తల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందనీ,కష్టసమయంలో కార్యకర్తల వెంట నిలబడటం బాధ్యత అని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మిట్ట రాజా, శింగనమల గనమల నియోజకవర్గం మాజీ కన్వీనర్ డి. రవిరాజు, చాణిక్య, గోవిందు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మేడా వీధిలో వాహనదారుల అవస్థలు

**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ :** పట్టణం లోని మేడా వీధిలో ఉదయం, సాయంత్రం భారీగా ట్రాఫిక్ సమస్యలు ప్రజలు ఎదుర్కొంటారు. ఇక్కడ స్టేట్ బ్యాంక్ వెళ్లే ఖాతాదారులు, గుడికి వెళ్లే భక్తులు, ఎక్కువగా ఉంటారు. ఈ రహదారి లో ట్రాఫిక్ స్తంబిస్తే 10 -15 నిముషాలు వేచిఉండాల్సిందే, ఈ సమస్య పరిష్కరించడానికి సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## శాస్త్రీయ ఆలోచన లక్ష్యంగా పనిచేయాలి

### –మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ ఎం.గేయానంద్

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** జన విజ్ఞాన వేదిక కార్యకర్తలు నాయకులు శాస్త్రీ ఆలోచన లక్ష్యంగా పని చేయాలని మాజీ ఎమ్మెల్సీ,జెవివి రాష్ట్ర గౌరవ సలహాదారు డాక్టర్ ఎం.గేయానంద్ తెలియజేశారు.జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం సంగమేష్ నగర్ లోని జెవివి ఆఫీస్ లో క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ శాస్త్రీయ దృక్పథం కలిగిన సమాజం నిర్మాణంలో భాగస్వాములు కావాలంటే దాని పట్ల అవగాహన చాలా అవసరమని ఆ లక్ష్యంతో పనిచేసినప్పుడే అది సాధ్యమవుతుందని అన్నారు.ప్రస్తుతం అధికారంలో కొనసాగుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలలో శాస్త్రీయ దృక్పథం పెంపొందించేందుకు కృషి చేయాలని కోరారు.మార్పు విద్యార్థుల నుండే మొదలవ్వాలని అందుకు జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యా సంస్థలలో జెవివి క్యాలెండర్ తప్పక ఉండేలా చూడాలనీ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అడిట్ కమిటీ కన్వీనర్ సాకే భాస్కర్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వీరరాజు నగర అధ్యక్ష కార్యదర్శులు కె.ఎన్.ఎస్.ప్రసాద్ రెడ్డి ఎస్.తిరుపాలు నాయకులు ఎం.రామిరెడ్డి,ఎ.ప్రసాద్ ఎస్.లక్ష్మీనారాయణ,కె.రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

**తాడిపత్రి, మేజర్ న్యూస్:** విద్యుత్ షాక్ తో వ్యక్తి శుక్రవారం మృతి చెందాడు. రూరల్ సీఐ శివగంగాధర్ రెడ్డి వివరాల మేరకు పోలీసుల వివరాల మేరకుసీఐ శివగంగాధర్ రెడ్డి తాడిపత్రి మండల పరిధిలోని కడప రోడ్డు నందు టిప్పర్ వాహనానికి కర్నూలు జిల్లా అవుకు మండలానికి చెందిన డ్రైవర్ శివ రాముడు (40) అనే వ్యక్తి గాలి, గ్రీస్ చేయించుకోవడానికి దుకాణం వద్దకు చేరుకున్నాడు. గ్రీసింగ్ చేయించడానికి ట్రాలీ పైకి ఎత్తాడు అక్కడ పైన ఉన్న 11 కె.వి తగిలి డ్రైవర్ శివ రాముడు కిందికి పడిపోయాడు. స్థానికులు వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది. చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందినట్లు సీఐ తెలిపారు.మృతుడికి భార్య మల్లేశ్వరి, ఇద్దరూ కూతుర్లు ఉన్నారు.

## మడకశిరకు ఆర్డీవో కార్యాలయం రావడం ఓ వరం

### – మున్సిపల్ చైర్మన్ నరసింహ రాజు



**మడకశిర, మేజర్ న్యూస్:** తెదేపా సత్యసాయి జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు ఆదేశాల మేరకు స్థానిక పట్టణంలోని సాయి నగర్ సచివాలయం పరిధిలోని 15,16,17 వార్డులకు చెందిన సాయి నగర్ సచివాలయం వద్ద శుక్రవారం మున్సిపల్ చైర్మన్ నరసింహారాజు ఆధ్వర్యంలో సీఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,విద్యా శాఖ మంత్రి నారా లోకేష్,తెదేపా జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిల చిత్రపటాలకు కూటమి నాయకులు సచివాలయ సిబ్బంది,మహిళలు పాలాభిషేకం చేశారు. అనంతరం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మడకశిర మండలం కె.గుండుమల గ్రామానికి వచ్చినప్పుడు జిల్లా తెదేపా అధ్యక్షులు, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామిలు సీఎం చంద్రబాబు కు మడకశిర కు ఆర్డిఓ కార్యాలయం ఏర్పాటు చేయాలని వినతిపత్రం ద్వారా విన్నవించారన్నారు. అందులో భాగంగా సీఎం చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయిన వెంటనే ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గుండుమలలో నాడు ఇచ్చిన హామీని నేడు మడకశిరకు ఆర్డీవో కార్యాలయంలో ఇవ్వడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిల కృషితో మడకశిరకు ఆర్డీవో కార్యాలయాన్ని తీసుకువచ్చారన్నారు. ఆర్డీవో కార్యాలయం మడకశిరలో ప్రారంభించడంతో అమరాపురం, ఆగలి రొల్ల, గుడిబండ,మడకశిర మండలాల కు చెందిన రైతులకు ఎంతో అనుకూలంగా ఉందని గతంలో పెనుగొండకు వెళ్లాలంటే రైతులు ఎంతో ఇబ్బందులు ఎదుర్కొన్న సందర్భాలు కూడా ఉన్నాయన్నారు. ఆర్డీవో కార్యాలయాన్ని నియోజకవర్గంలో భూమి సమస్యలు ఉన్న రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా మడకశిరకు ఆర్డీవో కార్యాలయాన్ని తీసుకురావడం కోసం కృషి చేసిన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి లకు నియోజకవర్గ రైతులు, ప్రజల తరపున వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో17 వార్డ్ కౌన్సిలర్ సుభద్రా నాగేంద్ర, తెదేపా పార్లమెంట్ కమిటీ సభ్యుడు నాగేంద్ర, పట్టణ అధ్యక్షుడు నాగరాజు, తాలూకా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మారుతి, మడకశిర ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంజు, క్లస్టర్ కన్వీనర్ రవి, మాజీ కౌన్సిలర్ నారాయణప్ప, సచివాలయ సిబ్బంది, మెప్మా సంఘం ఆర్పీలు, కూటమి నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.